Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద సిద్ధాంతాలు

7760

డా॥ ఎస్. అక్కిరెడ్డి

పి. నిర్మలాదేవి M.A., M. Phil.,

జి. నళిని M.A., M. Phil.,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation

Gurukul Kan

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద సిద్ధాంతాలు

Forwarded free of cost
with the compliments of
the Department of Education
Govt of India Delhi

गुरुकुल कांगड़ी विश्वविद्यालय

డా॥ ఎస్. అక్కిరెడ్డి

పి. నిర్మలాదేవి M. A., M. Phil.,

జి. నళిని M. A., M. Phil.,

DONATION

7759

మద్రాసు

1989

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

First Edition 1989
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Price : Rs. 35/-

Samatha Publications
81/3 Mayuri Apartments
T. S. Krishna Nagar,
Padi, Madras - 600 050.

Sri Krishna Chitra Printers,
T. Nagar, Madras - 600 017.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

మా మాట

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదం త్రిముఖి. భాష ద్విముఖి. భాష ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యవహరింపబడుతుంది. ఈ వ్యవహారం ఒకే భాషలో జరుగుతుంది. ఎదుటి వ్యక్తి వ్యక్తపరచే విషయం అవతలి వ్యక్తికి తెలుస్తుంది. అనువాదం ఇద్దరి మధ్యగాక ముగ్గురు వ్యక్తుల మధ్య జరుగుతుంది. భిన్న భాషా భాషీయులైన ఇరువురు వ్యక్తులు కలిసినప్పుడు ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలియడానికి వీలుకాదు. ఇరువురి భాషలు తెలిసిన వ్యక్తి మరొకరుండాలి. అందువల్లనే అనువాదం త్రిముఖి అయింది.

నేడు ఆంగ్లంలోని నవల, నాటకం. కథ, కథానిక. వ్యాసంలాంటి సాహిత్య ప్రక్రియలేగాక వార్తలు, చివరకు పత్రికల్లో వెలువడే వ్యాపార ప్రకటనలు సైతం తెలుగునకు అనువదింపబడుతున్నాయంటే అనువాదం తెలుగువారి నిత్యజీవితంతో ఎంతగా పెనవేసుకుపోయిందో తెలుస్తుంది.

ఆధునిక యుగంలో విజ్ఞానం ఎంతగా పెరిగిపోయిందో అందరికీ తెలిసిన విషయమే. ఈ విజ్ఞానం అందరి అందుబాటులోకి రావడానికి దోహదకారి అనువాదమే కదా!

ఆధునిక యుగంలో అనువాదాల ఆవశ్యకత అధికమయింది. అందువల్లనే ఇది ఆధునిక యుగమా? అనువాద యుగమా? అనే సందేహం కలుగుతుంది. తెలుగువారికి అనువాదాల ఆవశ్యకత ఇంతగా వున్నా అనువాద శాస్త్రం తెలుగులో వెలువడకపోవడం లోపం. రాచమల్లు రామచంద్రా రెడ్డిగారి "అనువాద సమస్యలు" అనే గ్రంథం ఈ లోపాన్ని కొంతవరకు తీర్చింది.

అనువాద మనేది గృహిణిలాంటిది. అది విధేయంగా వుంటే అందంగా వుండదు, అందంగా వుంటే విధేయంగా ఉండదు అనేది ఫ్రెంచ్ సామెత. ఈ సామెతను బట్టి అనువాదం ఎంత క్లిష్టమైందో తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూల విధేయమైన అనువాదం అవలంబనీయమా? స్వేచ్ఛాను వాదం ఆచరణీయమా? అని సతమతమయ్యే పండితులకు "ఈ అనువాద సిద్ధాంతాల"నే గ్రంథం సందేహ నివృత్తికి కొంతవరకైనా తోడ్పడుతుందని రచయితలు భావిస్తున్నారు.

అనువాద పద్ధతుల్ని శాస్త్రీయంగా చెప్పడంతోపాటు అనువర్తితం చేసి చూపిస్తే అనువాద శాస్త్రాన్ని పాఠ్యాంశంగా చదువుతున్న విద్యార్థులకే గాక, ఇతర పండితులకు కూడా ప్రయోజనకారిగా వుంటుందన్న భావనతో ఈ గ్రంథ ప్రచురణ చేపట్టడం జరిగింది. ఈ గ్రంథం సమగ్రమని రచయితలు భావించడం లేదు. ఇది తొలి ప్రయత్నం మాత్రమే. తెలుగులో ఇలాంటి గ్రంథాలు, ముఖ్యంగా అనువాద సమస్యల పైన అనేకం రావాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఈ గ్రంథ రచనకు ఉపకరించిన రచయితలకు ముఖ్యంగా Catford కు ఈ గ్రంథ రచయితల కృతజ్ఞతలు.

గ్రంథ రచన ఒక ఎత్తు, ముద్రణ మరో ఎత్తు. ఈ గ్రంథ ముద్రణా భారాన్ని వహించిన వారు ఆచార్య డా॥ వై. వి. ఎస్ ఎస్. ఎన్. మూర్తిగారు. వారికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఈ గ్రంథాన్ని ముద్రించిన శ్రీ కృష్ణచిత్ర ప్రింటర్స్‌మద్రాసు. వారికి మాధన్యవాదాలు.

ఈ గ్రంథ ముద్రణలో ఎంత జాగ్రత్త వహించినా దోషాలు కొన్ని దొర్లాయి. పాఠకులు దోషాల్ని మన్నించి గ్రంథాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

రచయితలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

BIBLIOGRAPHY (English)

S. No.	Author	Title	Publication	Year
1	AkkiReddy S.	English loan words in Telugu	Unpublished Ph.D Thesis, S.V.University Tirupati	1970
2.	Aruna S.	Social Differentiation Reflected in the Degree of Assimilation of loans in Tamil	Unpublished M.A. dissertation Annamalai University	1976
3.	Aruna Bharathi N.	Glossary of Linguistics, English and Tamil	Tamil Nulagam Madras	1976
4.	Bloomfield Leonard	Language	Great Britain	1935
5.	Booth A. D.	Aspects of Translation	City College Press, London	1958
6.	Booth A D.	History and Recent Progress of Machine Translation	Communication Press, London	1958
7.	Bower, Reben, Arther	On Translation	Hardrad City Press Cambridge	1959

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. Catford J.C.,	A Linguistic Theory of Translation	Oxford University Press, London	1969
9. Chakrabarthi Ashit Chaya Chakrabarthy	Translation Linguistic of Ancient India	Calcutta	1976
10. Chellamuthu K. C.	A Practical Approach to Machine Translation System	I JDL Vol XV No. 1 January	1986
11. Dillon Myles	Linguistics, Borrowings and Historical Evidence	Language Vol : 21	1945
12. Ferguson C.A.,	Language Structure and Language Use	Stainford	1972
13. Finlay I.A.W.	Translating English	Edinburgh University Press Ltd.	1971
14. Firth J. R.	Linguistics and Translation	Brikbeck College Press, London	1951
15. Forester Leonard	Translation and Introduction	University Press London	1932
16. Furley D. J.	Translation from Greek Philosophy	Seeker and Warburg Press London	1958

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17.	Ganesh Sundaram P.C.	Machine Translation with Pre-editing English to Hindi to Kannada, a Brief Report	I J DL Vol : XIII No.2 June	1984
18.	Gleason H.A..	An Introduction to Descriptive Linguistics	New York	1960
19.	Glemet R.	Conference Interpreting Communication	Geneva	1958
20.	Gray H. Louis	Foundation of Language	NewYork	1958
21.	Hall Jr. Robertt A.	English Loan Words in Mironesian Language	Language Vol 12	1945
22.	Haugen Einar	The Analysis of Linguistic Borrowing	Language Vol : 26	1950
23.	Haugen Einar	The Ecology of Language	A.S. Oil Sup. Stanford	1973
24.	Hockett Charles	A course in Modern Linguistics	NewYork	1959
25.	Holland Haglem	Problems of Bilingualism	Language Vol : II - 1	1949

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

26. John Percival G. Bell	Translation and Translations, Theory and Practice,	Postgate London	1922
27. Joseph Needhan, F. R. S.	The Translation of Old Chinese Scientific and Technical Texts	University Press Cambridge,	1958
28. Lehman. p. Winfred	Historical Lingulstics, an Introduction,	Oxford & I.B.H. pub.Co	1966
29. Lila Roy	Problems of Translation. The Translator; His Triple Role	Indian Linguistics Vol XV No. 3	1972
30. Lillahay Allen Wendt.	Problems of Translation	Seminar paper Communication 2 London	1950
31. Narayanaswmi V. R.	Loan Translation from English to Tamil	Journal of the Madras University Vol. XLIV 1.2. Jan July	1972
32. Nida Eugen Albert	Language Structure and Translations,	California University Press	1975
33. Nida Eugen Albert	Theory and Practice of Transltions	E. S. Brill	1974

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

34.	Palmer F. R.	Selected Papers of J. R. Firth 1952-59	North wales Longman's Linguistic Library Press	1965
35.	Probhakar Machwe	The problems of Translation from and into Hindi	Indian Linguistics Vol : X No.1	1967
36.	Rabim C	The Linguistics of Translation	Hebrew University Press Jerusalem	1958
37.	Rajagopala sarma K. R.	Principles of Translation from Tamil into English	Coimbatore	1988
38.	Reddy G. N.	Influence of English on Telugu Literature	Un published M. Litt Dissertation University of Madras	1957
39.	Ronald Wardlaugh	Introduction to Linguistics	University of Toronto, New York	
40.	Roy C. J.	Malayalam Dialects (Unpublished Seminar Paper)	Bharathi Centenary December	1981
41.	Sapir Edward	Language	New york	1949

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

42. Tan Cock, L. W.	Some problems of Style in Translation from French	London	
43. Telugu Akademi	Provisional List of Technical Terms-Linguistics	Hyderabad	1973
44. Thirumalai M. S.	Language in Science	Madurai	1965
45. Udaya Sankar P. N.	Mordernization of Tamil in Administration	Unpublished M. A. Dissertation Annamalai University	1979
46. Varma S. K.	Rank Shift in Hindi	Indian Linguistics Vol : 27	1966
47. Venkataswamy N. (Chief Editor)	Glossary of Administration and Legal (English-Telugu)	Telugu Akademy Hyderabad	1980
48. Weinreich Uriel	Languages in Contact	The House Moulton.	1963
49. Reg. No. 4606.	Modernization of Telugu in News Media	Unpublished M.A. Dissertation Annamalai University	

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథాలు

తెలుగు

1. ఇనాక్ కొలకలూరి	సాహిత్య వ్యాసాలు	తెలుగు పబ్లికేషన్ హైద్రరాబాదు-1	1974
2. కృష్ణమూర్తి చిట్టిప్రోలు	విదేశపదములు	కిన్నెర, సెప్టెంబరు	1953
3. కృష్ణమూర్తి భద్రిరాజు	తెలుగుభాషా చరిత్ర	తెలుగు అకాడమి హైదరాబాదు.	
4. గోపాలకృష్ణయ్య వావిలాల	అభ్యుదయ	వాడుకభాషా సదస్సు విశేష సంచిక విశాఖపట్నం పోర్టు ట్రస్టు.	1980
5. నళిని జి.	భాషాశాస్త్ర పారిభాషిక పదజాలం, తెలుగు తమిళ అనువాదాలు	M.Phil. సిద్ధాంత వ్యాసం(అముద్రితం) మద్రాసు విశ్వవిద్యాలయం	1987
6. నాగభూషణ రావు కె.	సామాన్య భాషాశాస్త్రం పాఠ్యక్రమం	తెలుగు అకాడమీ	1978

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7.	నిర్మలాదేవి పి.	తెలుగు తమిళములలోని అగతాంగ్లానువాదాలు	M.Phil. సిద్ధాంత వ్యాసం(అముద్రితం) మద్రాసు విశ్వవిద్యాలయం	1981
8.	భక్తవత్సలం నేలటూరి	అనువాదములు-స్వతంత్ర కృతులు	భారతి మే నెల	1949
9.	మల్లికార్జునరావు పందిరి	అనువాద సాహిత్యము	కిన్నెర సం. IV సంచిక 2 ఫిబ్రవరి	1952
10.	రామచంద్రారెడ్డి రాచమల్లు	అనువాద సమస్యలు	విశాలాంధ్ర ప్రబ్లిషింగ్ హౌస్	1987
11.	వీరభద్రరావు కొత్తపల్లి	ఆధునిక కవిత్వం మీద ఆంగ్లసాహిత్య ప్రభావము	భారతి, నవంబరు	1953
12.	వెంకట లక్ష్మణ రావు, కొమర్రాజు	ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము (ద్వితీయ సంపుటము)	చెన్నపురి, ఆంధ్ర' పత్రికా ముద్రణాలయం	—
13.	వేంకటావధాని దివాకర్ల	అనువాద రీతులు (ఆంధ్రము నందలి)	సాహితి, నవంబరు	1861
14.	వేంకటేశ్వరరావు గుమ్మళ్ళ	కవితా కింకిణి, ఆంగ్ల కవుల అనువాదము	భారతి, జూన్	1962
15.	సుబ్బయ్య శాస్త్రి కాశీభట్ల	అనువాదామోదము	ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక	1939

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమిళం

1. అప్పుస్వామి ప. న.	తమిళ్ వళియప్పుయర్ కల్వికాగ వళర్చి త్తిట్టంగళ్	అముద్రిత సెమినార్ వ్యాసం మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం	1979
2. కరుణాకరన్ కె.	ఆయ్వుక్కోవై	ఇండియ పల్గలై కళగ తమిళాసిరియర్ మన్రమ్, మూన్రామ్ కరుత్త రంగు, అన్నామలై విశ్వ విద్యాలయ పబ్లికేషన్	1975
3. కరుణాకరన్ కె.	సముదాయ మొళియియల్	పారి పబ్లికేషన్స్ మద్రాసు	1975
4. పాండియన్ టి. జె.	నాన్గావదు తమిళ్ వలర	అముద్రిత సెమినార్ వ్యాసం మదురై విశ్వవిద్యాలయం	
5. రామలింగ మొదలియార్ కె.	ఆట్చిత్తురై తమిళ్	శైవ సిద్ధాంత నూల్ పదిప్పగమ్, మద్రాసు	1974
6. వళర్మది	తమిళిల్ మొళిపెయర్పు వరలార్	Institute of International Tamil Studies Madras.	1987

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. షణ్ముగ వేలాయుదం ఎస్.	మొళిపెయర్పియల్	,,	1985
8. శివగామి ఎస్. (Ed)	తమిళ్ మొళిపెయర్పు (Bibliography on Translation)	,,	1983

———

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

1. అనువాద చరిత్ర — 1
2. అనువాద సిద్ధాంతాలు — 16
3. అనువాద నిర్వచన, అందలి రకాలు — 63
4. అనువాద సమానార్థకాలు — 78
5. పరివర్తన — 84
6. ఆధునిక అనువాదాలు, అందలి రకాలు — 95
7. ఆదానాలు — 104
8. అనువాదకుని లక్షణాలు — 117
9. ఆధునిక అనువాదకులు — 125
10. తెలుగులో అనువాదాల పుట్టుపూర్వోత్తరాలు, అభివృద్ధి — 129
11. తెలుగు అనువాదాలు — 132
12. కవిత్రయానువాదం — 147
13. ప్రాచీన అర్వాచీన అనువాదాల పరామర్శ — 150
14. తమిళ అనువాద చరిత్ర — 153
15. కన్నడ అనువాద చరిత్ర — 163
16. మలయాళ అనువాద చరిత్ర — 166
17. అనువర్తిత అనువాదశాస్త్రం — 168
18. అనువాద సమస్యలు — 182
19. అనువాద ప్రాముఖ్యం — 191
20. భాషా శాస్త్రానికి - అనువాద శాస్త్రానికిగల సంబంధం — 194
21. అనువాద ప్రయోజనాలు — 199

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. అనువాదచరిత్ర

భారతదేశంలో అనువాదం :

సాహిత్యం సార్వజనీనమైంది. దానికి దేశ భేదాలు, భాషా భేదాలు ఉండవు. ఏ దేశంలో వెలువడ్డా, ఏ భాషలో రచింపబడ్డా మానవాళికి ఒక సందేశాన్ని, మానవ పురోగమనానికి ఒక మార్గాన్ని చూపించే గ్రంథాలు సర్వత్రా ఆదరింపబడతాయి. మహాకవులు ఒక దేశానికి, ఒక భాషకి, ఒక కాలానికి పరిమితం కారు. వారు సర్వమానవ ప్రపంచానికి చెందిన వారు కావడం వలన వారిని ప్రజలు గౌరవించి వారి ఉపదేశాలను ఆచరించడానికి ప్రయత్నిస్తారు. వారి రచనలకు సార్వకాలీనత, సార్వజనీనత ఏర్పడతాయి. మహాకవులు తమ గ్రంథాల్లో జీవించడం వల్ల పాఠకుని మనస్సామ్రాజ్యంలో అఖండ చైతన్య జ్యోతిని వెలయించగలుగుతారు. షేక్స్పియర్ కేవలం ఆంగ్లేయులకు మాత్రమే సంబంధించినవాడనుకోవడం పొరపాటు. అలాగే కాళిదాసు భారతీయులకు మాత్రమే చెందడు. అట్టి మహాకవుల కవితా మాధుర్యాన్ని ఆస్వాదించే హక్కు ప్రపంచంలోని ప్రతి వ్యక్తికి ఉంది.

మహాకవుల సందేశాల్ని ప్రపంచంలోని ప్రతిదేశానికి తీసుకెళ్ళి, ప్రతి వ్యక్తి మహాకవుల రచనల్ని ఆస్వాదించడానికి తోడ్పడి, ఆ మహాకవుల్ని ప్రపంచపరం చేసేవే అనువాదాలు.

అనువాదం చేయడమంటే మాటకు మాట, వాక్యానికి వాక్యం నిర్మించడం కాదు. నిజానికి అనువాదం చేయడమనేది అందరూ అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈనేంత సులభమైన పని కాదు. ఒక గ్రంథాన్ని అనువదించడం కంటె స్వతంత్ర రచన చేయడమే సులభం. అనువాదకుడు మూలగ్రంథకర్త యంతటివాడై ఉన్నపుడే అతడి అనువాదం నిర్దిష్టమైందిగా తయారవుతుంది. అనువాదకుడు సాహసించి మూలగ్రంథాన్ని అతిక్రమించి స్వతంత్ర ప్రతిభావ్యుత్పత్తుల్తో నవ్య సుందర కాంతుల్తో సుమధురంగా రచిస్తే అవొక మహాప్రబంధంగా వెలువడి అనువాదకుడే స్వతంత్ర గ్రంథకర్తగా పరిగణింపబడ్తాడు.

అనువాద ప్రక్రియ ఆధునికయుగంలోనే బయల్దేరిందని పలువురు భావిస్తున్నారు. నిజానికి అనువాదం ప్రాచీన కాలంలోనే బయల్దేరింది. నైయాయికులు వేదవాక్యాల్లో అనువాదాన్ని ఒక విభాగంగా పేర్కొన్నారు అందువల్ల అనువాద సాహిత్యం వేదకాలం నుండే ఉందని స్పష్టమవుతుంది. వేదకాలంలో అనువాద వాక్యాన్ని నైయాయికులు-

(1) విధి వాక్యం

(2) అర్ధ వాక్యం

(3) అనువాద వాక్యం - అని మూడు విధాలుగా విభజించారు.

విధి వాక్యం :- గౌతమాచార్యుడు న్యాయ సూత్రాల్లో

"విధ్యర్థగాదనువాద వచన వినియోగాత్" అని చెప్పాడు. "విధి" అనగా "విధాయకం". "విధిర్విధాయకం" అంటే "ఇట్లు చేయవలసినది" అని ఆజ్ఞాపించడం.

ఉదా :- "స్వారాజ్యకామో వాజపేయేన యజేత" అంటే. "స్వర్గాన్ని కోరేవాడు వాజపేయయాగం చేత అర్చించాలి" అని ఆజ్ఞాపించడం జరిగింది. కాబట్టి ఇది విధివాక్యమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థ వాక్యం :- ఒకానొక కార్యాన్ని స్తుతించడం వల్ల లేక నిందించడం వల్ల భయాన్ని కలిగించి పూర్వచరిత్రను వర్ణించి బోధించే వాక్యాన్ని అర్థవాక్యమంటారు.

ఉదా :- "పాపకారీ పాపో భవతి" అంటే "పాపం చేసేవాడు పాపుడై పోతాడు" అని ఈ వాక్యార్థం. ఇక్కడ ఆజ్ఞ ప్రత్యక్షంగా కన్పించదు. ఇలాంటి వాక్యాల్ని అర్థవాక్యాలని అంటారు.

అనువాద వాక్యం :- విధివాక్యం చేత చెప్పబడిన విషయాన్ని మరలా చెప్పడం అనువాద వాక్యమవుతుంది. (1) అర్థానువాదం (2) శబ్దానువాదం అని అనువాద వాక్యాన్ని రెండు విధాలుగా విభజించ వచ్చు. అర్థానువాదాన్ని

(1) భూతార్థానువాదం

(2) స్తుత్యర్థానువాదం

(3) గుణానువాదం - అని మూడు విధాలుగా విభజించవచ్చు.

అర్థానువాదం :- "ఇది వరకు తెలిసిన విషయాన్నే మరలా వేరే పదాల్తో చెప్పడం అర్థానువాదమవుతుంది.

శబ్దానువాదం :- వేరు ప్రమాణాలచే సిద్ధించిన అర్థాన్ని శబ్దాల చేత చెప్పడం మాత్రమే అనువాదమనబడుతుంది" అని కారికాకారుడు పేర్కొన్నాడు. "అనువాదే చరణానామ్" అనే ప్రాణినీయ సూత్రానికి టీక రాస్తూ కారికాకారుడు, "ప్రమాణాంతరావగత స్యార్థస్య శబ్దేన సంకీర్తన మాత్రమనువాదః" అని రాశాడు. "వేరు ప్రమాణంచేత సిద్ధించిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థాన్ని శబ్దం చేత చెప్పటం మాత్రమే అనువాదమనబడుతుంది" అని అర్థం.

ఉదా :- "అగ్నిర్హిమస్య భేషజమ్" అంటే "అగ్ని చలికి మందు" అని అర్థం. అగ్ని చలికి మందు అనే విషయాన్ని వ్యక్తి ప్రత్యక్ష ప్రమాణం చేత తెలుసుకొంటున్నాడు. ఆ జ్ఞానం చేత ఈ వాక్యం అనువదింపబడుతుంది గనుక ఇది శబ్దానువాదమైంది.

భూతర్థానువాదం :- భూతార్థాన్ని తెలియజేసే అనువాదం.

ఉదా :- సదేవ సౌమ్యేదమగ్రి ఆసీత్" అంటే ఓ సౌమ్య! తొలుత సత్ దేవియే వుండెను అని అర్థం.

స్తుత్యర్థానువాదం :- పొగడ్త ప్రధానంగా వుండే అనువాదం.

ఉదా :- "వాయుర్వై క్షేపిష్ఠా దేవతా" అంటే "వాయువు క్షేపిష్ఠమైన దేవత సుమా" అని అర్థం.

గుణానువాదం :- గుణాన్ని తెలియజేసే అనువాదం గుణానువాదమవుతుంది.

ఉదా :- "దధ్నా జుహోతి" అంటే "పెరుగుతో హోమం చేస్తున్నాడు" అని అర్థం, హోమాన్ని పెరుగుతో చేస్తున్నాడు అనే గుణాన్ని ఈ వాక్యం తెలియజేస్తుంది.

ప్రారంభంలో ప్రతి మార్పుకు అనుకూల ప్రతికూలాలు ఉండనే ఉంటాయి. అదే విధంగా వేదకాలంలో బౌద్ధాదులు వేదాల్లో ఉండే అనువాద వాక్యాల్ని పిష్టపేషణ న్యాయాన్ననుసరించి పునరుక్తాలవడం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వల్ల వేదానికి గౌరవహాని కలుగుతుందని ఆక్షేపించారు. గౌతముడు మాత్రం అనువాదాలు పునరుక్తాలు కావనే వాదాన్ని సమర్థించాడు.

ఉదా : వ్యవహారంలో మొదట "గచ్ఛ" అంటే "పో" అని, మరలా దాన్నే "గచ్ఛ గచ్ఛ" అని అంటే "త్వరగా పొమ్మ"నే అర్థాన్ని స్ఫురింపజేస్తుందని, అలాగే వైదికాలగు అనువాదాలకి కూడా విధి వాక్యాల కంటే భిన్నార్థాలుంటాయని, అందువల్ల అవి పునరుక్తాలు కావని వివరించాడు.

గౌతమ మహాముని తర్వాత వాత్స్యాయనుడు భాష్యంలో అనువాదాన్ని గూర్చి ఇలా రాశాడు. "విహితమైన అర్థమును మరలా ఏల చెప్పవలెనన్న అధికారార్థము". అంటే "చెప్పబోయే విషయమిదని తెలియ జేయటానికి, అంతేకాదు విహితమైన దాన్ని నిందించటానికి, స్తుతించటానికి విధి విశేషంగా కాని చెప్పబడటాన్ని అధికారార్థ"మని అంటారు.

విహితార్థానికి అనంతరం వచ్చింది కూడ అనువాదమవుతుందని వాత్స్యాయనుడు వివరించాడు.

వేదకాలంలో అనువాద సాహిత్యం రెండు విధాలుగా ఉండేది. శబ్దార్థాలు పునరుచ్చారణాదులవల్ల భిన్నార్థాలు కలిగి ఉండేవి. కాని, నేడు ఆంధ్ర సాహిత్యంలో "అనువాదమంటే ఒక భాష నుండి గ్రహింపబడ్డ శబ్దార్థాలకి మరొక భాషలో సమానార్థకాలైన పదాల్ని చెప్పటమే" అనే భావమేర్పడింది.

ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో ప్రాఙ్నన్నయ యుగాన్ని తప్ప తక్కిన యుగాలనన్నింటిని అనువాద యుగంలో ప్రథమాధ్యాయంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రహించవచ్చు. వేదవ్యాస విరచితమైన మహాభారతాన్ని ఆదికవి నన్నయ ఆంధ్రులకు తెలుగులో అందించాడు. రామాయణ భాగవతాది పురాణాలు సంస్కృతం నుండి ఆంధ్రానికి అనువదింపబడ్డాయి. సాహిత్యారంభ కాలం నుండి శ్రీనాధుని కాలంవరకు ఆంధ్ర సరస్వతి అలంకరించిన గ్రంథాలన్నీ ఇంచుమించు అనువాద గ్రంథాలే.

శ్రీనాధుని కాలం నుండి నేటి వరకు సంస్కృత గ్రంథాలు ఆంధ్రీకరింపబడుతూనే ఉన్నాయి. సంస్కృత గ్రంథాలేకాక బెంగాలీ తదితర భారతీయ భాషల్లోని ఉత్కృష్ట గ్రంథాలు కొన్ని తెలుగులోనికి అనువదింపబడుతున్నాయి.

ఆంగ్లభాషా పరిచయంవల్ల ఆంధ్ర వాఙ్మయంలో అనేక అలజడులు చెలరేగాయి. ప్రాక్పాశ్చాత్య వాఙ్మయ సంబంధం అభివృద్ధి చెందింది. తత్ఫలితంగా అనేక గ్రంథాలు ఆంధ్రీకరింపబడ్డాయి. ఆంగ్ల గ్రంథాలేకాక ఆంగ్లభాషలోని కనువదింపబడ్డ తదితర భాషాగ్రంథాలు కూడా తెలుగులోకి అనువదింపబడ్డాయి.

ఉత్తమ రచయితలందరూ ఉత్తమ అనువాదకులే.ఆదికవి. నన్నయ అనువాదకుడు. ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయిత బెర్నార్డ్‌షా అనువాదకుడు. క్రీ. శే. వీరేశలింగం పంతులు గోల్డ్ స్మిత్ రచించిన కొన్ని పద్యకావ్యాల్ని ఆంధ్రీకరించాడు. శ్రీ బైరాగి టి. ఎస్. ఇలియెట్ మొదలగు కవుల కవితల్ని ఆంధ్రీకరించాడు. ఆంధ్ర వాఙ్మయ ప్రపంచాన్ని తన రచనలతో ఉఱ్ఱూతలూగించిన ఆధునికాంధ్ర రచయిత శ్రీశ్రీ ఎఫ్. ఎలన్, మయకోవస్కీ మున్నగు ప్రఖ్యాత కవుల కవితల్ని ఆంధ్రీ రించి ఆంధ్ర పాఠకలోకాన్ని అలరించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స్వరాజ్యం కావాలంటున్నాము. ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసం చిక్కులు పడుతున్నాము. ప్రజాస్వామ్య పరిపాలన కోరుతున్నాము. ఇటువంటి పరిస్థితుల్లో మన ప్రజలకు సామాన్య జనులకు ఏ భాషలో గ్రంథ రచన సాగించవలసి ఉంటుందో ఆలోచించండి" అని తన తుది సందేశంలో కళాప్రపూర్ణ వేంకట రామమూర్తి పంతులుగారు నలభయి సంవత్సరాలకు పూర్వమే ఆంధ్ర ప్రజల్ని హెచ్చరించాడు. ఆ హెచ్చరిక ఆంధ్రులకు అవసరమనే చెప్పాలి.

1947 లో స్వరాజ్యాన్ని సాధించాం. 1953 లో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకొన్నాం. 1956 లో విశాలాంధ్రాన్ని ఏర్పాటు చేసుకొన్నాం. 1955 లో తెలుగును అధికార భాషగా అమలు చేయాలని నాటి ఆంధ్ర శాసన సభ ఆదేశించింది. 1966 లో శాసనం ద్వారా తెలుగును అధికార భాషగా నిర్ణయించడం జరిగింది. తాలూకా స్థాయిలో 1967_74 లోను, జిల్లా స్థాయిలో 1975 లోను, సచివాలయంలోని అధికార భాష కావాలని విద్యాశాఖా విభాగంలో 1976 లోను రాష్ట్రంలోని అన్ని శాఖల నిర్దేశాలయాల్లో (Directorates) 1979 లో ఆంధ్ర భాషను అధికార భాషగా అమలు చేయాలని, ఆంగ్లభాషని ఉపయోగించరాదని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువుల్ని జారీ చేసింది.

1926 లో ఏర్పడ్డ ఆంధ్ర విశ్వకళా పరిషత్తు బోధన, పరీక్షలు ఆంధ్ర భాషలోనే జరగాలని శాసించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ బోధన భాషగా పరీక్ష భాషగా అమలు జరిపారు. కాని, ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఈ విషయంలో వెనుకంజ వేసింది.

దేశభాషలకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలి అనే ఆందోళన ఫలితంగా వివిధ రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రానికి చెందిన భాషను అధికార భాషగా అమలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరచటంవల్లను కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఉద్యోగుల కొరకు జరిపే పరీక్షలు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు రాజ్యాంగంలో నిర్దేశించిన వివిధ భాషల్లో బోధన చేయడానికి ప్రశ్నా పత్రాలు జవాబులు తెలుగులో రాయటానికి అంగీకరించినందువల్ల విశ్వవిద్యాలయ ధన సహాయక సంఘం (U.G.C.) వారు శ్రీ సతీష్ చంద్ర అధ్యక్షతన ఏర్పాటుచేయబడ్డ సంఘ సిఫారసు మేరకు 1980 వ సంవత్సరం మార్చి నెల 22–25 తారీఖుల్లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు బోధనా విధానాలపై ప్రత్యేక సదస్సు నిర్వహింపబడింది. ఆంధ్రులు తెలుగును బోధనా భాషగా పరిపాలనా భాషగా అమలు జరపాలనే అభిలాష గలవారు, ఆ కోరికను నెరవేర్చుకోవాలనే తలంపుతో తొలి ప్రయత్నంగా 1930 వ సంవత్సరంలో శ్రీ దిగవల్లి వేంకట శివరావుగారు పారిభాషిక పదకోశాన్ని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి వారు వృత్తి పదకోశాన్ని కూడు సంపుటాలుగా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం వారు 1974 వ సంవత్సరం నుండి వివిధ శాఖలకు సంబంధించిన పారిభాషిక పదాల్ని ప్రచురించటానికి పత్రికలను నడిపారు.

తెలుగును అధికారభాషగా చేసే విషయమై సముచితమైన నిర్ణయాలు జరగాలని నాటి ఆంధ్రరాష్ట్ర శాసన సభ 29-9-1955 న చేసిన తీర్మానం ప్రప్రథమంగా స్మరింపదగింది. విశాలాంధ్ర ఏర్పడ్డ తరువాత నాటి శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు రెండు పారిభాషిక పదకోశ సంఘాల నేర్పాటు చేసిన కృషి ఫలితంగా 1963 లో పారిభాషిక పదకోశం వెలువడింది. ఆ పారిభాషిక పదకోశమాధారంగా తెలుగు అకాడెమీ (హైదరాబాదు) వారు 1980 వ సంవత్సరంలో పరిపాలన న్యాయ పదకోశము (Eng - Tel) (Glossary of Administrative and Legal Terms) ను ప్రకటించారు. ఈ పదకోశం 1974 లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన "Comprehensive Glossary of Technical Terms" ను 1979 లో ప్రచురింపబడ్డ "Legal Glossary" ని అనుసరించి పరిపాలన, న్యాయ, పత్రికా రచన రంగాల్లో నిపుణులైన ఇరువది ఐదుగురి పర్యవేక్షణలో తయారుచేయబడింది.

ప్రాథమిక ఉన్నత విద్యాబోధన ప్రాంతీయ భాషల్లోనే జరగాలని ప్రభుత్వం వారు నిర్ణయించిన తరువాత వివిధ అంశాలకు (Subjects) సంబంధించిన పాఠ్యగ్రంథాల్ని తెలుగులో రాసే బాధ్యతను తెలుగు అకాడెమీ స్వీకరించి ఒకటో తరగతి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు వివిధ అంశాలకు సంబంధించిన పాఠ్యగ్రంథాల్ని తయారు చేయించింది. తెలుగు అకాడెమీ కృషి ఫలితంగా అనేక అనువాద గ్రంథాలు తెలుగులో వెలువడ్డాయి, వెలువడుతూనే ఉన్నాయి. తెలుగులో సాహిత్యంతో ప్రారంభమైన అనువాదం శాస్త్రాల వరకు వ్యాపించింది.

పాశ్చాత్య దేశాల్లో అనువాదం :

అనువాద కళ అతి పురాతనమైంది. ఈ కళ దుబాసీలతో ప్రారంభమైందని చెప్పాలి. అంటే పుట్టుకతో భాషకు లిపిలేదని, భాషకు లిపి ఏర్పడిన నాటి నుండి పరిణామక్రమంలో దుబాసీలవల్ల తర్జుమా రంగం అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. వ్యవహారంలో ఉన్న కొన్ని భాషలకు నేటికీ లిపిలేదు. అనేక శతాబ్దాల వరకు జపాను భాషకు లిపిలేదు. క్రీ. శ. మొదటి శతాబ్దంలో జపాను వారు వారి భాషకు చైనా లిపిని వాడుకున్నారు. ప్రపంచంలో నేటికీ అనేక తెగల వారు మాట్లాడే భాషలకు లిపులు లేవు అందువల్ల లిపిలేని కొన్ని భాషలకు తర్జుమా చేయడమనే ప్రశ్న ఉదయించలేదు. దీనివల్ల తెలిసేదేమంటే దుబాసీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనే వాడు లిపిలేని భాషతోనే పుట్టాడని, అతి ప్రాచీనుడని, అంటే దుదాసీ అనువాదకుని కంటే ముందు వాడని తేలింది.

అనువాద ప్రక్రియ పూర్వచరిత్రను విశాల దృక్పథంతో పరిశీలిస్తే మానవజాతికి, ప్రగతికి, అభ్యుదయానికి బాగా తోడ్పడుతుందని తెలుస్తుంది తర్జుమారంగం స్పష్టంగా ముద్రణాభివృద్ధికి, వ్రాత ప్రతులు రాసే అలవాటుకు ఒక రకంగా మార్గదర్శకమని చెప్పవచ్చు. ఈ కళకు పునాదులు గ్రీకు దేశంలో వేయబడ్డాయి. అందువల్ల ప్రాచీన గ్రీకు దేశంలోని తర్జుమా కళకు సంబంధించిన చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం వుంది. గ్రీకు చరిత్ర పరిశీలన వలన పాశ్చాత్య దేశాల నాగరికతకు నాడు గ్రీకు దేశం నడిబొడ్డుగా పరిగణింపబడిందని తెలుస్తుంది. గ్రీకు అనువాద ప్రక్రియాభివృద్ధికి రెండు ఉద్యమాలు ప్రారంభింపబడ్డాయి. అందులో ఒకటి గ్రీకు భాషలో నుండి లాటిన్ భాషలోకి చేయడం అంటే "హోమర్ ఒడిస్సీని, లాటిన్ భాషల్లోకి తివిన్ ఆంద్రొనియస్ 25 బి. సి. లో అనువాదం చేయబడింది. లాటిన్ పండితులు కోటులస్, కేరో, గ్రీకు భాషలో వున్న గ్రంథాల్ని తరచుగా లాటిన్ భాషలోకి తర్జుమా చేస్తూ వచ్చారు. ఎనిమిది, తొమ్మిదోవ శతాబ్దాల్లో అరేబియన్ విద్యాధ్యయన కేంద్రాల్లో చెప్పుకో దగ్గ అభివృద్ధి కనబడింది. ఆ కేంద్రాల్లో గ్రీకు భాష నుండి తమ భాషల్లోకి అనువాదం చేసుకోడానికి తీవ్ర కృషిని చేశారు అలా కృషి చేసినందువలన చక్కని సంప్రదాయాలననుసరించి గణనీయమైన విజయాన్ని సాధించారు. అరేబియన్ పండితుల్లో అనువాదం అలా అభివృద్ధి చెందటానికి ముఖ్య కారణం గ్రీకు భాషలో మంచి సాధనమే.

సిరియన్ పండితులు బాగ్దాద్ నగరానికి వచ్చి గ్రీకు పండితుల్లో శ్రేష్ఠులైనవారి రచనల్ని అరబ్ భాషలోనికి అనువాదం చేశారు. అనువ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దింపబడ్డ గ్రీకు శ్రేష్ఠుల్లో అరిస్టాటిల్, ప్లాటో; గేయన్ మొదలగువారు వున్నారు. ఆ కారణంగా ఆ కాలంలో మరో ఉన్నత అనువాద అధ్యయన కేంద్రంగా బాగ్దాద్ గుర్తింపబడింది.

ఎనిమిదవ శతాబ్దంలో మూర్ దేశం స్పెయిన్ దేశం మీద దండ యాత్ర జరిపింది. తత్ఫలితంగా స్పెయిన్‌లో కూడా అనువాద ఉద్యమానికి ఊపు వచ్చింది. అందుకు కావలసిన ఒక అధ్యయన కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రంలో ఎక్కువగా అరబ్ గ్రంథాల్ని లాటిన్ భాషలోకి అనువాదం చేయటానికి ప్రయత్నం జరిగింది ఇలాంటి పరిస్థితుల్లో చాలా అనర్థకాలు యేర్పడ్డాయట అంటే లాటిన్ భాషలో వున్న గ్రంథాల్ని గ్రీకులోనికి అరబ్ భాషలోనికి తర్జుమా చేయటం. ఇలా అనువదింపబడ్డ గ్రంథాల్ని కొన్ని సంవత్సరాల తరువాత మరలా మాతృకైన లాటిన్ భాషలోకి తర్జుమా చేయటం జరుగుతూ వచ్చింది. ఈ అనువాద ప్రక్రియ అనేక అవస్థలు పడుతూ వలయాకారంలో భూమి తన చుట్టు తాను తిరుగుతున్నట్లు తిరగటం మొదలైంది. ఈ పరిభ్రమణంలో ఏది మూలమో ఏది అనూదితమో గుర్తుపట్టలేని దీనస్థితిలో పడిపోయింది. అంటే మూల భాషలో నుండి తిప్పించి, మళ్ళించి రెండు మూడు సార్లు ఒకే భాషలో అనువదింపబడి మూలంలో వున్న యదార్థభావాన్ని కుంటుపరచటం జరిగింది. ఇలా జరుగుతూ వుండటం వలన తరచుగా అనేక అనర్థాలకు అనువాద ప్రక్రియ దారి తీసిందని భావింపబడి మూల మాతృకకు అన్యాయం జరిగి వ్యతిరేకమైన భాషాంతరీకరణం జరిగిందని పాఠకుల్లో ఒక విధమైన భావమేర్పడింది. ఈ భావన పాఠకుని తికమక పెడుతున్నప్పటికిని ఇప్పటికి అలవాటు పడ్డ సంప్రదాయాన్ని వదులుకోలేక తిరగతోడే తర్జుమా కార్యక్రమం సాగిపోతూనే వుంది. గ్రీమన్స్ గెరాండ్ ప్రఖ్యాత అనువాదకుడు. పన్నెండవ శతాబ్దంలో పనిచేసినట్లు ప్రతీతి. అతన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదకులు గురుతుల్యులుగాను, విశిష్టమైన వ్యక్తిగాను ఆరాధించారు. ఆయన ఆధ్వర్యంలో విశాలమైన ప్రాతిపదికపై గ్రీకు భాషలోని శాస్త్రీయ గ్రంథాల్ని అరబిక్ శాస్త్ర గ్రంథాలను లాటిన్ భాషలోకి తర్జుమా చేశారు.

ఒక శతాబ్దానికి పైగా అనేక దేశాలకు చెందిన అనేక మంది పండితులకు "టోరిడో" నిలయమైంది. ఆ పండితుల్లో చెప్పుకోదగిన వారు భారతీయుడైన అడిల్లో. ఈయన ఇంగ్లీషు వేదాంత తాత్వికుల్లో పండితుడు. ఫ్రెంచ్ భాషను కూడా అధ్యసించాడు. అంతేగాక, స్పెయిన్, ఇటలీ ఉత్తరాఫ్రికా ఆసియా మున్నగు దేశాలను పర్యటించాడు. ఈయన అనువదించిన గ్రంథాల్లో ప్రఖ్యాతి చెందినవి లాటిన్ భాషలోకి అనువాదం చేయ "యుక్లిట్స్ ఎలియట్స్" - ఇది అరబ్ భాష నుండి లాటిన్ భాషలోనికి అనువదింపబడింది.

పన్నెండవ శతాబ్దపు చివరి దశలో అనువాద రంగం తనతో ఏ రంగం కూడా పోటీ చేయలేదన్నంత అత్యున్నత స్థాయికి ఎదిగింది. ఈ కాలంలో జరిగిన తర్జుమాలు ఎక్కువ మత సంబంధమైనవి. ఆయా భాషల్లోకి "బైబిల్" అనువదింపబడి. అనువాద చరిత్రలు అగ్రస్థానాన్ని ఆక్రమించాయి, బైబిల్ అనువాదం అన్ని భాషల్లోను దిగ్విజయ రథంగా తయారై అన్ని దేశాలను పయనించి మత సంప్రదాయాన్ని నెలకొల్పింది.

ఇంగ్లాండులో అనువాదం ఎలిజబెత్ కాలంలో ప్రారంభమైందని చెప్పాలి. దీన్ని ఇంగ్లాండుకు ప్రారంభదశయని చెప్పవచ్చు. ఈ దశలోనే ఎనలేని తర్జుమాలు వెలువడ్డాయి. ఇతర భాషల నుండి ఆంగ్ల భాషలోనికి అనువదించటమేకాక, ఆంగ్ల భాష నుండి ఇతర భాషల్లోకి తర్జుమా చేసి సఫలీకృతులయ్యారు. అందు వలన ప్రారంభావస్థలోనే మంచి అనువాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయోగాలు చేశారని చెప్పాలి. "హోమరు ఒడిస్సిస్నితోయద్"ను తర్జుమా చేయడంలో గట్టి కృషి చేశారు. ఈ ప్రయత్నం వలన అనువాదం క్లిష్ట మయిన ప్రక్రియగా పరిణమించి నిర్విరామంగా జరుగుతుంది.

అలెగ్జాండర్, పోప్, విలియం కూపర్ల అనువాద గ్రంథాలు 18వ శతాబ్దానికి చెందినవి. తర్జుమా గ్రంథాల జాబితాలు ఇదివరకే తర్జుమా చేసిన గ్రంథాల్లో ఉన్నాయి. మరల వాటి మరో ప్రతిని తయారు చేశారు. వాటిలో ముఖ్యమైంది. "ఒడిస్సీయులిస్సిస్" జె. సి. బోస్ తర్జుమా చేసిన గ్రంథాలు ఈ దేశంలో కనబడ్డాయి. షేక్స్పియర్ నాటకాల్ని జర్మన్ భాషలోకి ఆగస్టు విలియం తర్జుమా చేశాడు. గెరటీస్ డాన్ క్విక్సాట్ను ఎలిజబెత్ కాలంలో నాటక రచయితల రచనల్ని జొమ్నషన్ అనువాదం చేశాడు. ఈ అనువాదాలన్నీ 18వ శతాబ్దపు చివరి భాగంలోను, 19వ శతాబ్ద ప్రారంభంలోను జరిగాయి. అనువాదం చేయడానికి కావలసిన మూల సూత్రాల్ని, సిద్ధాంతానికి పరిజ్ఞానానికి సంబంధించిన వ్యాసాల్ని అలగ్జాండర్ ఫ్రెజర్ 1790లో అనువదించారు.

అనువాదకులు పురాతన లిఖిత పత్రాల్లో నుండి, ఇతర శాసనాల్లో నుండి అనువాదానికి సంబంధించిన విషయాల్ని తెలుసుకోటానికి ప్రయత్నించారు. అలాంటి పత్రాల్లో నుండి తెలుసుకోటానికి కీలకమైన ఆధారంగా రొసెట్ స్టోన్ చేత పొందుపరచబడ్డవి. ఈజిప్టు పురాతన జ్ఞాపక చిహ్నాలు.

19వ శతాబ్దంలో ఆంగ్ల భాషలోనికి అనువదింపబడ్డ భాషల సముదాయాల్ని 18వ శతాబ్దంతో పోల్చి చూస్తే అనువాద ప్రక్రియ ఎంతో అభివృద్ధి చెందిందని ఈ ప్రక్రియ చాలా విస్తరించిందని చెప్పవచ్చు. ఈ శతాబ్దానికి సంబంధించి గుర్తుంచుకోవలసినముఖ్య విషయం ఒకటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అది ఈ శతాబ్దంలోనే మిషనరీలు అన్ని దిశలకు పంపబడ్డారు. ఈ మిషన రీల కార్యక్రమాలు బైబిల్ గ్రంథంలోని అన్నిభాగాల్ని అనేక భాషల్లోకి తర్జుమా చేయటానికి వీలు కల్పించాయి.

థామస్ కార్‌లైల్ 19వ శతాబ్దంలో అనువాద సాహిత్య రంగంలో ప్రముఖుడుగా గుర్తింపబడ్డాడు. ఈయన "గోధే విలియమ్ మైస్టర్" ను 1824లో ఆంగ్లంలోకి అనువదించాడు. ఈ శతాబ్దములోని కవులంతా సాహిత్య అనువాదం వైపు ఆకర్షింపబడ్డారు. వారి కృషి ఫలితంగా అనేక అనువాద కావ్యాలు వెలువడ్డాయి. షెర్ట్, బైరన్, లాల్లో షెల్లీను ప్రముఖ అనువాదకులుగా గుర్తింపవచ్చు ఫిట్జిలార్డ్సు అనువాదం చేసిన రుబాయత్ ఉమర్ ఖయామ్‌ను ప్రత్యేకించి చెప్పాల్సి వుంది. 1861లో హోమర్ తర్జుమాపై మాథ్యూ ఆర్నాల్డ్ రాసిన వ్యాసం ప్రత్యేకించి చెప్పదగింది.

19 వ శతాబ్దపు చివర వివిధ భాషలలోని ఉత్తమ గ్రంథాలు ఆంగ్ల భాషలోనికి అనువదింపబడ్డాయి. ఇవి ఆంగ్ల సాహిత్య ప్రియులకు అందుబాటులో లేనివి. వాటిలో అతి ముఖ్యమైనవి హంగేరియన్ ప్రముఖ నవలా రచయిత ఎమ్‌గోస్కి నవల. ఫ్రెంచ్ భాషలోనికి అనువదింపబడ్డ రష్యన్ సాహిత్యం కూడా చెప్పదగింది. అనువాద ప్రక్రియని ఏ విధంగా పరిశీలించినప్పటికి ఇటీవలి కాలంతో అనువాదాలపై మోజు, ఆకర్షణ బాగా పెరిగాయి. యుద్ధానంతర కాలంలో మిక్కిలి భ్రమ కల్పించే వివిధ నిధి నిక్షేపాలు, సముద్రగర్భం నుండి బయట పడిన శిలాశాసనాలు, పురాతన వస్తుసామగ్రిని కనుగొనడమే నూతన పరిశోధనకు దోహదం కలుగజేసింది. ఈ పరిశోధన కారణంగా అనువాదకులు నిగూఢమైన విషయాల నెన్నింటినో తెలుసుకోటానికి ఎక్కువ కృషి చేయాల్సి వచ్చింది. ఆ శిలా శాసనాలలోని లిపులు ఏ కాలానికి చెందినవో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుసుకోటం పురాతన పరిశోధకులకు, భాషా కోవిదులకు తీరని సమస్య అయింది. వీరి కృషి ఫలితంగా క్రొత్త విషయాలెన్నో తెలిశాయి. అందువల్లనే వీరిని మహనీయులుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా వుంది. వీరి పరిశోధనల ఫలితంగా పూర్వపు గ్రీక్‌వేత్తల చరిత్ర అంతా తారుమారు అయింది. ఈ పురాతన వస్తుశాస్త్ర పరిశోధకులు గ్రీక్ దేశస్థుల కంటె ముందుగానే ఉండిన లిపి భాషలను కనుగొన్నారు.

రెండో ప్రపంచ యుద్ధానంతరం అనువాదప్రక్రియ అన్ని భాషల్లోకి విస్తరించింది. అందులో ముఖ్యంగా గుర్తించాల్సింది శాస్త్రీయ సాంకేతిక గ్రంథాల్ని అనువదించటం. అంతేకాక అనేక ప్రబంధాలు చిన్న కావ్యాలుగా అనువదింపబడి ముద్రణా రూపంలో అందరికి అందుబాటులోకి రావటం. వీటిపై ప్రజలకు ఏర్పడ్డ ఆసక్తిని తక్కువ అంచనా వేయటానికి లేదు. ఆసక్తిని బట్టి అనువాద గ్రంథాలు ఎక్కువగా ప్రచురింపబడటమేకాక అవి తక్కువ ధరకు లభ్యం కావటంవల్ల అనువాద గ్రంథాలకు ఆదరణ ఏర్పడింది. ఇలాంటి ఉత్తమ ఫలితాలకు కారకులు అనువాదకులు. అందువల్ల ఆధునిక యుగంలో అనువాదకుల పాత్ర అభినందనీయం.

★

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. అనువాద సిద్ధాంతాలు

భాషా శాస్త్రం :

అనువాదం భాషకు సంబంధించింది. మూలభాషలో ఉన్న విషయాన్ని లక్ష్యభాషలోనికి మార్చి చెప్పడం అనువాదమవుతుంది. అందువల్ల అనువాద సిద్ధాంత మేదైనా భాషా సిద్ధాంతం పైనే ఆధారపడి ఉంటుంది. వివిధ భాషల నిర్మాణాన్ని ఆయా భాషలు ఏ విధంగా అమరి వున్నాయో అన్న విషయాన్ని తెలుసుకొని ఆయా భాషా సంబంధిత విషయాన్ని అనువదించేటపుడు గమనించవలసిన సూత్రాల్ని అనువాద సిద్ధాంతాల్ని భాషా శాస్త్రంలో చెప్పారు

మానవుని నిత్యవ్యవహారంలో భాష ప్రయోజనాన్ని గూర్చి తెలుసుకోవటం ఈ సిద్ధాంతపు తొలి మెట్టు. ఈ సిద్ధాంతం ఆయా భాషలలో గల విభజనలకు హద్దుల్ని నిర్ణయిస్తుంది. భాషా శాస్త్రంలోని ప్రాథమిక అంశాలు ఆయా భాషలతో జరిగే చర్చలవల్ల నిర్ణయింపబడతాయి. అంతేకాక, భాషలలోని వర్ణ, వ్యాకరణాది విషయ నిర్ణయాలకు ఉపయోగపడ్తుంది.

మానవుని బాహ్య ప్రవర్తనకు భాష మార్గదర్శి, మానవుడు తన మనస్సులోని భావాన్ని భాషా మూలంగా వ్యక్తీకరిస్తాడు. భాష ఇతరుల నుద్దేశించియే ఉంటుంది. భావ వ్యక్తీకరణం వాగ్రూపమునగాని, సంకేత రూపమునగాని, సంజ్ఞా రూపమునగాని జరుగుతుంది. వాగ్రూపంలో భావం వ్యక్తీకరింపబడినపుడును, అవయవ చాలన మొనర్చుటచేత అ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చలనాన్ని బట్టి భావాన్ని గుర్తించవచ్చు. దీనికి అభినయం కూడా తోడ్పడుతుంది. ఈ రెండు పద్ధతులేకాక, సంకేత రూపంలోగాని లిఖిత రూపంలోగాని భావవ్యక్తీకరణ చేయవచ్చు. రెండవ వ్యక్తి చూచో లేక చదివో తెలుసుకుంటాడు.

జంతువుల నుండి మానవుని వేరుపరచేది భాష. మానవుని అవసరాన్ని అనుసరించి ఒకే విషయాన్ని భిన్న వ్యక్తులు విభిన్న వ్యక్తులతో, విభిన్న సందర్భాలలో విభిన్నంగా చెప్తారు. ఒక రకమైన శబ్దానికి ఒక క్రమమైన వాగవయవ చలనం అన్ని సందర్భాలలోను ఒకే విధంగా ఉంటుందని భాషా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

భాషా స్వభావానికి,పరిసరాలకి అనుగుణంగా వ్యవహర్త వాగవయవ చలనం మారుతుంటుంది. ఉచ్చరింపబడే శబ్దాల యాస కూడ మారుతుంటుంది. భాషా శాస్త్రవేత్త దృష్టిలో ఆయా పదాల ఉచ్చారణ అన్ని సందర్భాలలోను ఒకే పద్ధతిలో ఉంటుంది.

ప్రపంచ దేశాలనన్నింటిని ఏకం చేయగల సాధనం భాష. ఒక ప్రక్క మానవుని మానసిక స్వభావాల్ని, మరొక వైపు బాహ్య ప్రపంచానికి సంబంధించిన వస్తు సంఘటనాదుల్ని భాష ఒకటిగా కలుపుతుంది. వాగ్యంత్రంలోని అవయవ చలనాలు, బాహ్య సంఘటనలు భాషకు-సంబంధించినవి కావు. అందువల్ల వీటని బాహ్య భాషాశాస్త్రరూప సంఘటనలు (Extralinguistic events) అని అంటారు. శబ్దతరంగాలు ఏర్పడటానికి సహాయపడే అవయవాలే బాహ్య భాషాశాస్త్ర స్వరూప సంఘటనలు ఏర్పడటానికి సహాయపడే అవయవాలు. భాషకు ఒక క్రమ పద్ధతిలో ప్రవర్తిల్లె స్వభావముంది కాని రూపం లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక వరుసలో గల అనేక ముఖ్యాంశాల్ని భాషా మూలంగా తెలియ జేస్తారు. భాషలో గల అంతస్తుల్ని గుర్తించడం అవసరం వ్యావహారిక భాషలోని శబ్దాల్ని, లిఖిత భాషలోని అక్షరాల్ని పరిశీలించి ఈ రెండింటికి సంబంధించిన సందర్భాల్ని తెలుసుకోవలసి ఉంటుంది. ఇది బాహ్యభాషా శాస్త్ర స్వరూపం.

భాషలో గల అంతస్తులు (Levels) మాధ్యమం (Medium) స్వరూపా (Forms) లకు సంబంధించినవి. అంటే అంతస్తులనేవి వర్ణ నిర్మాణ శాస్త్రం (Phonology) సంకేత శాస్త్రం (Graphology) లకు సంబంధించినవి. శబ్దాల్ని సంకేత ప్రతి ద్వారా సంగ్రహీకరింపబడ్డ ప్రక్రమా (Process) న్ని హాలిడే (Holiday) అను భాషా శాస్త్రవేత్త రూపాత్మక (Formal) అంతస్తు (Levels) లని పేర్కొన్నాడు. వీటిని పదవ్యాకరణాదులుగా వివరించాడు. పదవ్యాకరణాదులకు ఆయా ప్రత్యేక సందర్భాల్లో సంబంధం, సన్నిహితత్వం ఏర్పడుతుంటాయి.

భాష (Language)
మాధ్యమం (Medium)

ధ్వన్యాత్మక పదార్థం (Phonemic Substance)	వర్ణ నిర్మాణశాస్త్రం (Phonology)	వ్యాకరణం (Grammer)	సందర్భం (Situation)
లేఖ్య పదార్థం (Graphic Substance)	రేఖాత్మక సంకేతాంశ శాస్త్రం (Graphology)	పదం	సందర్భం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్మాణాత్మక, ధ్వన్యాత్మక శాస్త్రాల్ని సాధారణంగా తెలియజేయ టానికి ప్రత్యేకమైన పేరు లేదు. కాని వీటిని ధ్వని విధేయార్థం (Phonetic Meaning) గా గ్రహించవచ్చు. అలాగే సంకేతాంశ లేఖ్యపదార్థ శాస్త్రాన్ని సంకేత విధేయార్థం (Graphic Meaning) గా పేర్కొన వచ్చు. ఈ రెంటికి సందర్భాలు (Situation) చాల ముఖ్యం. ఇవి లేఖ్య పదార్థానికి ధ్వనికి గల సంబంధాన్ని వివిధ అంతస్తు (Levels) ల్లో మనకు తెలియజేస్తుంటాయి. భాషలోని వివిధ అంతస్తు (Levels) ల్లో సంగ్ర హింపబడే సంఘటనలు వ్యాకరణ పదాదుల స్వరూపాలు.

వ్యాకరణం (Grammar) : భాషా స్వరూప అంతస్తుల్లో వ్యాకర ణం సంవృత పద్ధతిలో పనిచేస్తుంది. ఈ సంవృత పద్ధతిలో పదాలు పరిమి తాలై. అస్మదర్థకాలై ఉంటూ కొద్ది మార్పు వల్లనే ఇతర పదాల విలువలు మారుతూంటాయి.

ఉదా :- సర్వనామాలు, నిర్దిష్టత (Deictic) వచనం (Number) విభక్తి ప్రత్యయం (Case Marker) కాలం (Tense).

పదాలు (Words) : ఇవి వివృత పద్ధతిలో పని చేస్తాయి. ఈ పదాల్లో ద్యోతకాలైన నామవాచకాలు గాని. క్రియాపదాలు గాని ఉంటాయి

మాధ్యమ రూపం (Medium Form) : పద్ధనిర్మాణశాస్త్రం (Phonology) ధ్వన్యాత్మక (Phonetic) రూపాత్మక అంశం (Unit) గా లేక ప్రమాణంగా ఏర్పడి సామాన్యంగా మరొక దానితో కూడి వ్యాకరణ ద్యోతకంగాను పదరూపంగాను వెలువడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రేఖా నిర్మాణ శాస్త్రం (Graphology) : దీనిలో సంకేతాక్షరాలు రేఖాత్మక రూపాత్మక అంశాలుగా ఏర్పడి సామాన్యంగా మరో దానిలో కూడి వ్యాకరణ ద్యోతకంగాను. పదరూపంగాను వెలువడుతుంది.

ఉదా :- INDIAN AIRLINES - English

ఇండియన్ ఎర్‌లైన్స్ - Telugu

పై ఉదాహరణ రెండు భాషల్లోను వ్యాకరణ ద్యోతకంగాను, పద రూపంగాను, రేఖా నిర్మాణ పరంగా వెలువడింది.

మాధ్యమిక పదార్థం (Medium Substance) : 1) వాస్తవిక ధ్వని (Phonic Substance) వీనిలో వర్ణనిర్మాణాత్మకశాస్త్రంలో చెప్పబడి వాస్తవికంగా ముఖయంత్రం ద్వారా వెలువడే శబ్దాలు లేక ధ్వనులుంటాయి.

ఉదా :- ప, బ.

ప : స్పర్శం ఉభయోష్ఠ్యం అల్పప్రాణం శ్వాసం.

బ : స్పర్శం ఉభయోష్ఠ్యం అల్పప్రాణం నాదం.

ఈ రెండు భిన్న ధ్వనులు తెలుగులో వర్ణాలుగా వ్యవహరింపబడుతున్నాయి.

2) లేఖ్య పదార్థం (Graphic Substance) : దీనిలో రేఖా నిర్మాణాత్మక శాస్త్రం (Graphology) లో చెప్పబడిన కంటికి కనిపించే గుర్తులుంటాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :- P ప ; b బ.

పైన పేర్కొన్న రెండు విధాలైన మాధ్యమిక పదార్థానికి ఒక క్రమ పద్ధతి మాధ్యమ స్వరూపం ద్వారా ఏర్పడుతుంది.

సందర్భం (Situation) : స్థితిలేక ఉద్దీపనం లేక స్థితి పదార్థం (Situation Substance) స్థితులకు వర్తించు మాధ్యమ పదార్థానికి (Medium Substance) సంబంధించినది కాదు. భాషలోని ఇతర లక్షణాలకు భాషా ప్రవర్తనకు సంబంధించింది స్థితి. స్థితికి వ్యాకరణ పద రూపాల వలన ఒక క్రమపద్ధతి ఏర్పడుతుంది. ఇంతేకాక, స్థితి మధ్య అంతస్తుల్ని గుర్తించాలి. ప్రవచనా (Statement) ల మధ్య అంతస్తులు వ్యాకరణ పదాదులకు సంబంధించినవై ఉంటాయి. ఈ సందర్భాల్లో మాధ్యమ అంతస్తులు స్థితిగా లేక ఉద్దీపనంగా ఉపయోగపడుతుంటాయి. ఇక్కడ మాధ్యమ రూపానికి సంబంధించిన మాధ్యమ అంతస్తుల్లోని మాధ్యమ పదార్థపు ప్రత్యేకతను గమనించాలి.

7760

ఈ సిద్ధాంతంలో స్థితి లేక ఉద్దీపనాన్ని అనుసరించి స్థితి రూపాలు మారుతాయని తెలుస్తుంది. ఇది స్థితి వాక్యాల్లోని అర్థంలో ఒక భాగం మాత్రమే. సాధారణమైన స్థితుల్లో సామాన్యార్థాన్నిస్తుంది.

వాక్యంలో స్థితిని బట్టి వచ్చే అర్థాల్ని అయిదు విధాలుగా విభజింపవచ్చు. అవి

(1) ప్రమాణం (Unit)

(2) వ్యాకరణం (Grammar)

(3) వర్ణ నిర్మాణ శాస్త్రం (Phonology)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(3) రేఖా నిర్మాణ శాస్త్రం (లేక) సంకేతాంశ శాస్త్రం (Grapho logy)

(5) నిర్మాణం (Structure).

ప్రమాణం లేక అంశం (Unit) : ఒక వ్యక్తి తన భాషలో ఒక సారి ఊపిరి పీల్చుకోకుండా మాట్లాడే భాషా భాగమే ప్రమాణం.

(Yes) అనేది ఒక ప్రమాణం. Yesterday అనేది మరో ప్రమాణం. John Came Yesterday అనేది కూడ ఒక భాషా ప్రమాణమే అవుతుంది.

తెలుగులో అర్థవంతమైన కొన్ని ధ్వనుల సముదాయాన్ని ఒక అంశంగా చెప్పవచ్చు. ఒక్కొక్కప్పుడు ఒకే ఒక ధ్వని అర్థవంతంగా వుండవచ్చు అప్పుడాధ్వనిని ఒక అంశంగా గ్రహించాలి,

ఆంగ్లంలో స్థాయీ నిర్మాణ క్రమము (Pitch Pattern) మారినపుడు దాని అర్థంకూడా మారుతుంది. అందువలన స్థాయీ నిర్మాణక్రమం కూడ ఒక అంశంగా భాషా శాస్త్రంలో గ్రహింపబడింది. ఇవి కాక వాక్యం (Sentence) ఉపవాక్యం (Clause) పద బంధం (Phrase) మున్నగునవి అర్థవంతాలైన అంశాలుగా గ్రహింపబడ్డాయి. వాక్యానికి

ఉదా :- // If you do that / You will regret it //
// When John arrived / We have already started//

పై రెండు వాక్యాల్లోను రెండు ఉపవాక్యాలున్నాయి. If you do that అనే దొక ఉపవాక్యం. You will regret it అనేది మరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపవాక్యమవుతుంది. When John arrived అనే దొక ఉపవాక్యం We have already started అనేది మరో ఉపవాక్యమవుతుంది.

వ్యాకరణంలోని వర్ణనిర్మాణశాస్త్రం (Phonology) లోని అంశాలన్నీ అనుక్రమంలో అమరి ఉంటాయి. ఇవి వివిధ తరగతుల్లో (Classes) ఒక వరుసలో ఏర్పడతాయి. పైన ఉదహరించిన వాక్యంలో రెండు ఉపవాక్యాలున్నాయి. ఉపవాక్యాల కన్నా వాక్యం గరిష్ఠాంశం. ఉపవాక్యంతో పద సమూహాలుంటాయి. అందువలన అంశమనేది భాషలోని వివిధ భాగాల్ని అనుక్రమణ పద్ధతిలో కలిపే ఒక కార్యం, లేక పద్ధతి. ఇవి అర్థవంతంగా ఉంటుంది. ఈ అంశంలో అర్థం పదాని కంటెను. పద బంధానికి, పదబంధాని కంటెను ఉపవాక్యానికి, ఉపవాక్యాని కంటెను వాక్యానికి విస్తరిస్తుంది. ఈ విధముగా అర్థవిస్తృతినొందిన పదాలు, వాక్యాలు వాని అర్థంలో ప్రత్యేకతను నిలుపుకొంటాయి. ఇలా ప్రత్యేకతను నిలుపుకొనే పదాల వాక్యాల పద్ధతిని నిర్మాణ క్రమ (Structure) మని అంటారు. కనుక ఈ నిర్మాణక్రమం మూలకాల (Elements) అమరిక వలన యేర్పడింది. ఆంగ్ల ఉపవాక్యంలో కర్త, క్రియ, విశేషణ పూర్వకాలుగా ఉంటాయి.

తరగతి (Class): అంశాల సమూహాన్ని "తరగతి" అని అంటారు. ఇది అంశం (ప్రమాణం Unit) కంటె పై స్థాయిలో ఉంటుంది. అంశ నిర్మాణక్రమం సాధారణంగా రేఖా నిర్మాణ క్రమం (Linear structure) లో ఉంటుంది. ఈ నిర్మాణక్రమం అన్ని సందర్భాలలోను ఇలాగే ఉండాలనే నియమం లేదు. ఆంగ్లంలోని ఉప వాక్యానికి (Clause) S. P. C. A నిర్మాణక్రమం (Structure) అంశాలు (Units) ఒక్కొక్కటి దాని మూలకాల సమూహం (Groups

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

of elements). అందువల్ల ఉపవాక్యాన్ని మూలకాల సమూహమని చెప్పవచ్చు.

ఆంగ్ల భాషలోని క్రియా సమూహాన్ని (Varbal Group) ఈ విధంగా చెప్పవచ్చు. క్రియా సమూహాన్ని ఉపవాక్య విధేయం (Predicate) గా చెప్పవచ్చు. నామ సమూహాన్ని (Nominal Groups) ఉపవాక్యాలు, S (S=Subject) లేక C (C=Complement) అంటే పరిపూరకంగా పేర్కొనవచ్చు. ఆంగ్ల వర్ణనిర్మాణశాస్త్రం (Phonology) లో వర్ణాంశాన్ని అక్షరాంశానికి పైఅంశంగా పేర్కొనవచ్చు. ఈ వర్ణసమూహంలో 'Kr' ని పదంలో మొదట వచ్చే హల్లుగా గుర్తికచాలి.

తరగతి మార్పిడి లేక వర్గమార్పిడి (Class Shift) :

(1) నిర్మాణ సంబంధ మార్పిడి (Structural Shift)

(2) వర్గమార్పిడి లేక తరగతి మార్పిడి (Clsss Shift)

(3) ప్రమాణ సంబంధ మార్పిడి (Unit Shift)

(4) అంతర్గత సంబంధ మార్పిడి (Intra system Shift)

అని అనువాద సంబంధ మార్పిడి (Translation Shift) ని నాలుగు విధాలుగా విభజించవచ్చు.

పదాల సమూహం వర్గం. ప్రమాణంలోని అంశాల కలయిక తరగతి అంటే నామవాచకాలు, క్రియలు, విశేషణాల కలయిక. నిర్మాణ సంబంధ మార్పిడి కంటె ఇది ఉన్నతమైన శ్రేణికి చెందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వర్గ సంబంధ నిర్మాణ సంబంధ మార్పిడి, ప్రమాణ సంబంధ మార్పిడిలో ఒక భాగమవుతుంది. మూల భాషలోని వర్గం లక్ష్యభాషలో అదే విధంగా అంటే వర్గప్రమాణంగానే అనువదించాలనే నియమం లేదు. మూలభాషలోని వర్గాన్ని అనువదించేటపుడు మార్పు చెందవచ్చు. అంటే ప్రమాణం (Unit) లో మార్పు జరుగవచ్చు. కాబట్టి, యథాతథంగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

ఉదా : ఆంగ్లంలో

a white / House
M H

ఈ పై వాక్యాన్ని ఫ్రెంచ్ భాషలోని కనువదించేటపుడు H, Q గా

తెలుగులో

తెల్ల ఇల్లు - యథాతథానువాదంగా తీసుకొంటే ఇక్కడ "ఒక" అనేది విడువబడింది.

"తెల్లని ఇల్లు" — అంటే నిర్మాణ సంబంధ మార్పిడి అవుతుంది. "ఒక తెల్ల ఇల్లు" — అంటే యథాతథానువాదం కాని, ఇది తరగతి లేక వర్గ సంబంధి కాదు.

2. నిర్మాణ సంబంధ మార్పిడి :

మూలభాషలోని వాక్యం లక్ష్యభాషలో వాక్యంగానే అనువదింపబడుతుందా? దీనికి సమాధానం కొన్ని సందర్భాల్లో యథాతథంగా అదే ప్రమాణంలో చేయటానికి వీలవుతుంది. వీలుకాకపోతుంది అని చెప్పాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

John | loves | Mary
S P C

జాన్ | మేరిని | ప్రేమించు | చున్నాడు.
S C P P

మూలభాషలోని వాక్యం యథాతథంగా అనువదింపబడలేదు. కాబట్టి యథాతథానువాదం కాదు మూలభాషలోని వాక్యం S P C నిర్మాణ క్రమాన్ని కలిగింది. లక్ష్యభాషలోని వాక్యం S C P P నిర్మాణ క్రమాన్ని కలిగింది. కాబట్టి S P అనేవి ముఖ్యం. కర్మ ఉన్నా లేకున్నా పట్టింపు లేదు.

మూల భాషలోని వాక్యాన్ని యథాతధంగా లక్ష్యభాషలో అను వదిస్తే అర్థంలో మార్పు జరుగుతుంది. ఇది రేఖ నిర్మాణాన్ని కలిగి వుంటుంది.

John | ioves | Mary.
జాన్ | ప్రేమించు | చున్న | మేరి.
S P P C

మూలభాషలోని వ్యాకరణ సంబంధిత పదాలు కూడా యథా తథంగా అనువదింపబడతాయని అనుకోవటం పొరపాటు.

ఉదా : ఆంగ్లంలో —

That | is | a Cow.
S P C

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగులో —

అది | ఆవు
S

పై ఉదాహరణలోని ఆంగ్ల వాక్యం S P C నిర్మాణక్రమాన్ని కలిగింది. క్రియ ఉన్నా లేకున్నా ఫర్వాలేదు. క్రియలేని వాక్యాలు తెలుగులో అంగీకార యోగ్యాలే.

ఉదా : The man | is | in the boat.
S P A

ఈ వాక్యాన్ని గాలిక్ (Gealic) భాషలో అనువదించినపుడు P S A నిర్మాణక్రమాన్ని కలిగింది. దీనికి కారణం ఆయా భాషా నిర్మాణాలు భిన్నంగా వుండడం. ఒక భాషలో ఒక ప్రమాణం మరొక భాషలో అదే ప్రమాణంలోకాక, భిన్నాలై వ్యవహరింపబడుతున్నాయి.

వ్యవస్థ (System) : నియమితమైన పర్యాయ రూపాల మధ్య జరిగే వ్యవస్థ. ఈ పర్యాయ రూపాలు సామాన్యంగా ఒక వ్యవస్థలో ఒక తరగతికి చెందిన విభాగాలుగా ఉంటాయి. ఉదా : పదాదిన వచ్చే హల్లులు (Initial Consonants) P b td Kg మొదలైనవి. ఇవన్నీ వర్ణాల వ్యవస్థకి చెందుతాయి. ఒక దానికొకటి పర్యాయ రూపాలుగా ఆయా తరగతికి సంబంధించిన వర్ణ సమూహాల్లో ఉపయోగింపబడవచ్చు. వ్యాకరణంలో వ్యవస్థకు ఉదాహరణగా వచనాన్ని పేర్కొనవచ్చు

భాషని వ్యవస్థ (System), ఉపవాక్యం (Clause), అంశం (Unit) అనే స్థాయిల్లో వివరింపవచ్చు. శ్రేణి పరిమతి (Rank Scale)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటే అంశాల్ని (Units) వ్యాకరణ రూపంగా గాని. అనుక్రమాన్ననుస రించిన వర్ణ నిర్మాణరూపప్రమాణంగా గాని ఏర్పరచుట. ఆంగ్లభాషలో అనుక్రమం లేక అధిక్రమం ఐదు అంశాలుగా ఉంటుంది వాక్యం ఈ వీటిల్లో గరిష్ఠాంశం, పదాంశం కనిష్ఠాంశమవుతుంది. అవరోహణ క్రమంలో ఉపవాక్యం (Clause) పద సమూహం (Word Group) పదం (Word) ఉంటాయి. ఈ విధంగా వీటిని ఒక వరుస క్రమంలో ఉంచటంవల్ల వాక్యం ఒకటి లేక అంతకన్నా ఎక్కువ పదసమూహం తోను, ఒక సమూహం ఒకటి లేక అంతకన్నా ఎక్కువ పదాంశాలతోను కూడి ఉంటుందని చెప్పవచ్చు.

శ్రేణి పరివృత్తి (Rank Shift) :

సూత్రాలకి లొంగని వాక్యాలు కొన్ని ప్రతి భాషలోను ఉంటాయి. వీటిని శ్రేణి మార్పిడి, శ్రేణి పరివృత్తి (Radk Shift) అనే వివరణ మూలంగా తెలుసుకోవచ్చు. ఉదాహరణకి ఆంగ్లవాక్యంలో ఉపవాక్యాలు ఒక నిర్మాణక్రమాన్ని అనుసరించి ఉండాలి. కాని, కొన్ని సందర్భాలలో ఉపవాక్యం పదసమూహంలో ఇమిడి ఉంటుంది. ఉదాహరణకు Since ll we could not meet earlier ll We met after the concert ll ఈ వాక్యంలో We met after the concert అనేది ఉపవాక్యం. ఈ ఉపవాక్యం వాక్య నిర్మాణక్రమంలోనే అమరి ఉంది. కాని ll The man we met after the concert is my brother ll ఇచట ఉపవాక్యం వాక్య నిర్మాణక్రమంలో అమరటం లేదు. ఇందులో ఉపవాక్యంలోని 'S' నామ సమూహం (Nomind Group) గా ఉంది. దీన్ని శ్రేణి పరివృత్తి (Rank Shift) అని అంటారు. ఇలాగే 'He met Susan at the party' అనే వాక్యంలో at the party' అనే భాషా భాగం. అవ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యీ భావ (adverbial Group) సమూహంగా పనిచేస్తుంది. అయితే "The girl at the party was Susan" అనే వాక్యంలో 'at the party' అనే పదసమూహం శ్రేణి పరివృత్తిని పొందించి. అందువల్ల ఇది ఉపవాక్యంలోని నిర్మాణక్రమం నుండి కర్తృ సమూహం (Nominal Group) గా పనిచేస్తుంది.

ఈ విధంగా శ్రేణి (Rank) లేక శ్రేణి పరిమితి (Rank Scale) అనే విభాగం సైద్ధాంతిక భాషా శాస్త్ర (Theorctical Lingiustics) నికి, అనువర్తిత భాషాశాస్త్రం (Applied Linguistics) కి అనువాద సిద్ధాంతాని (Translation Theory) కి చాలా ముఖ్యమైంది.

ద్యోతక పరిమితి (Scale of exponence) కి ఉదాహరణాల పరిమితి (Exemplification of Scale) కి అమూర్తీకరణం (Abstraction) లోని నిర్దిష్ట (Concrete) ఉదాహరణంగా ఉంటుంది. ఆంగ్లభాషలోని వర్ణ నిర్మాణశాస్త్రం (Phonology) లో హల్లు వర్ణ శ్రేణిలో పై అంతస్తుకి చెందిన అమూర్తీకరణగా ఉంటుంది.

ఉదా :- 'Tea'

పై ఆంగ్లపదంలో మొదట హల్లు C' (C = Consonant) సమూహానికి చెందింది. ఈ పదంలో మొదటి హల్లు 't' వర్ణం. ఈ సందర్భంలో 't' వర్ణమవుతుంది. (1+1) ఈ తరగతికి చెందిన ఇతర ఉదాహరణల్ని చెప్పేటపుడు [th] గా చెప్పబడింది

శ్రేణి (Rank) : శ్రేణికి, ఉదాహరణక్కి గల సంబంధమేమనేం. ఒక శ్రేణిలోని ఉదాహరణలు దాని కంటె తక్కువ శ్రేణిలోని విభాగాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్పుతుంటవి. ఉదాహరణలు శ్రేణి కంటె భిన్నమైనవి కొన్ని శ్రేణుల్లో ఉదాహరణ తన ప్రత్యేకతను నిలుపుకొని మిక్కిలి స్పష్టమైందిగా తెలుస్తుంది. భాషాశాస్త్ర అనువాద సిద్ధాంతాల్లో పైన పేర్కొన్న ఉదాహరణల్ని అమూర్తీకరణ (abstraction), వ్యాకరణ (Grammar), పద (Word) భాగాలకి వాని రూపాలకి ఉపయోగిస్తుంటారు. ఈ విధంగా ఆంగ్లభాషలో (1) 'I' అనేది రేఖా నిర్మాణశాస్త్ర (Graphology) సంబంధమైందిగా ద్యోతకమయ్యే వ్యాకృతపదం ఇది ప్రథమ పురుష ఏకవచన సర్వనామ కర్త.

(2) 'Bank' అనేది రేఖా నిర్మాణ శాస్త్రంలో ద్యోతకమయ్యే రెండు భిన్న పదాలు. వీటిని X,Y అని అనుకొంటె X అనే Bank కి డబ్బు దాచుకొనే స్థలమని అర్థం. Y అనే Bank కి నది ఒడ్డు అని అర్థం.

మృదుత్వం (Delicacy): మూడవ రకమైన కొలమానం. ఇది వివరణలోని లోతును తెలుపుతుంది. ప్రథమస్థాయిలో ఈ మృదుత్వాన్ని చెప్పేటప్పుడు తక్కువ ప్రమాణాల్ని, లేక భాగాల్ని లేక తరగతుల్ని ఉపయోగిస్తారు. ఈ విధంగా ఆంగ్లంలోని నామసమూహానికి ఒక నిర్మాణక్రమాన్ని ఏర్పరచాలంచే దానికి మూడు మూలకాలు (elements) ఉంటాయి. ఈ నిర్మాణాల్ని NGP Structure అని అంటారు. N = Nominal; G = Gronp; P = Phrase NGP = Nominal Group Phrase = నామ సమూహ పదబంధం. నామపద బంధంలోని మూడు మూలకాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) నిర్మాణోద్దేశం (Head of Construction) = H

(2) విశేషకం (Modifier) = M

(3) గుణవాచకం (Qualifier) = Q

N. G. P.
(Nominal Group Phrase)

Modifies (M)	Head (H)	Qualifier (Q)

ఆంగ్ల నామ సమూహంలో అల్ప మృదుత్వాన్ని చూపేది నిర్మాణోద్దేశం మాత్రమే. దీనికి పూర్వం విశేషకం, పదంలో గుణవాచకం, లావచ్చు. మొదటి స్థాయిలో మృదుత్వాన్ని తెలపటానికి

ఉదా :-

Old / men = ముసలి / మనుష్యులు
M H M H

దీని నిర్మాణక్రమం = M H

These / Three / old / men
M M M H

ఈ / ముగ్గురు / ముసలి / మనుష్యులు
M M M H

దీని నిర్మాణక్రమం = M M M H

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీన్ని ఇంకా సూక్ష్మంగా వివరించాలంటే మొదటి M "విశేషకం" నిర్దిష్టమైంది 'd' (deictic) రెండవ M—'O' ద్విగు (numerative) మూడవ M — 'e' విశేషణం (epithet) లేక గుణవాచకం. కాబట్టి, ఈ రెండో వాక్యంలోని నిర్మాణక్రమాన్ని 'doe H' గా చెప్పవచ్చు. ఈ 'doe' 'M' కంటె సూక్ష్మ వివరాల్ని తెలుపుతుంది. ఇందు మృదుత్వం (delicacy) 'doe H'.

పదాలు (Words) : వ్యాకరణానికి పదానికి మధ్య గల సంబంధం నిర్దిష్టమైంది. ఇవి రెండు ఒకదానినొకటి పెనవేసుకొని విడదీయటానికి వీలుకాని సంబంధాన్ని కలిగి ఉండాలి. వీటికి ప్రత్యేకమైన నిరపేక్ష ఉంటుంది. పదాల క్రమనిర్మాణాన్ని తెలిపేది వ్యాకరణం. వ్యాకరణ వివరణను తోడ్పడేవి పదాలు. ఒక్కొక్కప్పుడు ఇవి అతివ్యాప్తి (Overlap) ని పొందుతాయి. ఆంగ్లంలో క్రియా పదాలన్నీ వివృత సమితి (Open set) లో ఉంటాయి Can, May అనే వాటిని వీటికి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. ఇవి సంపూర్ణ క్రియా పదాలు. మరికొన్ని పదాలుగాను, క్రియా పదాలుగాను ఆయా సందర్భాలన్ననుసరించి ఉపయోగింపబడతాయి. 'Be' ఇది పదం. క్రియా పదంగా ఉపయోగింపబడింది. 'He is a teacher' 'He has been a teacher, అనే వాక్యాల్లో Be క్రియా పదంగా ప్రయోగింపబడింది. 'He is talking అనే వాక్యంలో 'talking' క్రియా పదం. ఈ క్రియా పదం వ్యాకరణాంశం (Grammatical item). అలాగే తెలుగులో "వచ్చుచున్నాడు" — వచ్చుచు + ఉన్నాడు. వచ్చుచు అనేది క్రియ, ఉన్నాడు అనేది క్రియ. మొదటి క్రియ వ్యాకరణాంశం. రెండవ క్రియ పదం (Lexical item).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదాల సహ సంబంధం (Collocation) : పదాల సహ సంబంధాన్ని పద సమితి (Lexical set) అని కూడ అంటారు. సహ సంబంధం అంటే ఏవో కొన్ని పదాలు కొన్ని పదాల్తో మాత్రమే కలసి వ్యవహరింప బడటం. అలా కలిసి వ్యవహరింపబడే పదాల సమూహాన్ని సహ సంబంధాలని అంటారు. ఏ పదాలు తరచుగా పలు పదాల్తో సంబంధాన్ని ఏర్పరచుకుంటాయో ఆ పదాల్ని గ్రంథులు (nodes) అని, ఆ పదాల సమూహాన్ని సహ సంబంధు (Collocates) లని అంటారు.

ఉదా :

Sheep, mutton, ఈ పదాల్ని గ్రంథులుగా పరిగణిస్తే ఒక్కొక్క పదం యేవో కొన్ని పదాల్తోనే కలుస్తుంది. Sheep అనే పదం field, flock మున్నగు పదాలతో కలుస్తుంది. ఇటువంటి దాన్నే పద సమితి అని అంటారు. అలాగే Mutton అనే పదం Roast, menu, fat మున్నగు పదాలతోనే సామాన్యంగా కలుస్తుంది. తెలుగులో గొఱ్ఱె, మాంసం అనే పదాలలో గొఱ్ఱె అనే పదం పొలం, గుంపు (మంద) మున్నగు పదాల్తో కలుస్తుంది. అలాగే మాంసం అనే పదం వేపుడు, భోజన సూచి, కొవ్వు మున్నగు పదాల్తో కలుస్తుంది. కొన్ని సమయాల్లో ఆంగ్ల భాషలోని Sheep, Mutton తెలుగులోని గొఱ్ఱె, మాంసం తారుమారై ఇతర పదాలతోను కలుస్తాయి.

ఉదా :

Roast Sheep, వేపుడు గొఱ్ఱె fat sheep కొవ్వు గొఱ్ఱె, Mutton fat మాంసపు కొవ్వు అని కూడ అతి వ్యాప్తి (over lap)ని పొందుతుంటాయి. మొత్తం మీద ఒక్కొక్క పదానికి ఒక్కొక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేకమైన పద సహ సమితి (group range) ఉంటుంది. దీనివల్ల ఆయా పదాలు వేరువేరు పదసమితి (Lexical set) లకు చెందినవీ, వేరు వేరు పదభాగాలని తెలుస్తుంది. పద పరిమితి అంటే పదభాగాల. సమూహం. దీనికి కూడ సహ సంబంధాల పరిధి (Collocation range) ఉంటుంది. పదాల సమితి అంటే సమానమైన సహ సంబంధం గల పదాల్ని పదాల సమితి అని అంటారు. ఇందులో క్రియలు, నామ వాచకాలు రెండూ ఉండవచ్చు. వ్యాకరణానికి పదానికి గల సంబంధం స్వతంత్రమైంది కాదు. పద సమితిలో కూడ వ్యాకరణాంశం ఇమిడి ఉంది. కొన్ని క్రియావాచకాలు కేవలం పదాలుగా కాక వ్యాకరణాంశాలుగా కూడ పనిచేస్తుంటాయి. పదాలని, వ్యాకరణాంశాల్ని రెండింటిని చూపటం కష్టం. Bank అనేది రెండర్థాలకి ద్యోతకంగా పనిచేస్తుంది. దీన్నే పదాల సమితి అని అంటారు.

Bank

↓

↓ ↓

నది ఒడ్డు నిధి

ఇది రేఖా సంబంధమైన పద సమితి.

వర్ణ సంబంధమైన పదసమితి = /Bank/

తెలుగులో హరి = కప్ప, కోతి, పాము అనే అర్థాల్ని కలిగి ఉంది. కాబట్టి హరి అనే పదం రేఖా సంబంధమైన, వర్ణ సంబంధమైన పదసమితి అవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాధ్యమం **Medium** : వర్ణనిర్మాణ శాస్త్రం ధ్వన్యాత్మక (Phonic), రూపాత్మక (Formal) అంశంగా లేక ప్రమాణంగా ఎప్పుడి సామాన్యంగా పరొక దానితో కూడి వ్యాకరణ ద్యోతకం (Grammatical Exponent) గానో పదరూపం (Lexical form) గానో వెలువడుతుంది.

మాధ్యమం స్వతంత్రమైన ఉనికి కలది. ఇది వ్యాకరణం నుండి పదజాలం నుండి వేరుపరచటానికి వీలైంది.

భాష మూడు రూపాల్లో ఉంటుంది. అవి లిఖితరూపం, వాగ్రూపం, సంజ్ఞా రూపం. వీటిల్లో వాగ్రూపమైన భాష ప్రామాణికం. ఏ భాష లోనైనా స్థాయి (Level), మాధ్యమం (Medium) అనేవి ఉంటాయి. దేని మూలంగా భావాన్ని వ్యక్తీకరిస్తామో, అది మాధ్యమ మవుతుంది. వాగ్రూపమైన భాషలో "ధ్వని" మాధ్యమ మవుతుంది. లిఖిత రూపంగా ఉండే భాషలో "లిపి" అనేది మాధ్యమ మవుతుంది. సంజ్ఞా రూప భాషలో "సంజ్ఞ" మాధ్యమ మవుతుంది.

ఈ మాధ్యమంలో వర్ణసంబంధ (Phonological), రేఖా సంబంధ (Graphological), లేక సంకేత సంబంధ, వర్ణవిజ్ఞానం (Phonic Substance), సంకేత విజ్ఞానం లేక లేఖ్య పదార్థం (Graphic Substance) అనేవి ఉన్నాయి.

(1) వర్ణవిజ్ఞానంలో వర్ణ నిర్మాణ శాస్త్రంలో చెప్పబడ్డవి, అంటే వాస్తవికంగా ముఖయంత్రం ద్వారా వెలువడే శబ్దాలుంటాయి.

(2) సంకేత విజ్ఞానం లేక లేఖ్య పదార్థంలో రేఖా నిర్మాణాత్మక శాస్త్రంలో చెప్పబడలేని కంటికి కనిపించే గుర్తులుంటాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైన పేర్కొన్న రెండు విధాలైన మాధ్యమిక పదార్థానికి ఒక క్రమపద్ధతి మాధ్యమిక స్వరూపం ద్వారా ఏర్పడుతుంది.

లిఖిత రూపంలోని భాషకి సంకేత విజ్ఞానం లేక లేఖ్య పదార్థం (Graphic substance) మాధ్యమ మవుతుంది. వాగ్రూపమైన భాషకి ధ్వనులు (Phonic substance) మాధ్యమ మవుతుంది. వాగ్రూపమైన భాషకి మాధ్యమం వర్ణ విజ్ఞానం (Phonic substance). ధ్వనులు వర్ణ విజ్ఞాన ద్యోతకాలు. లిఖిత రూపానికి మాధ్యమం సంకేత విజ్ఞానం (Graphic substance). లేఖ్య పదార్థాలు (Graphemes) అనేవి సంకేత విజ్ఞానానికి ద్యోతకాలు. ధ్వని సంబంధ విజ్ఞానం, రేఖా సంబంధ విజ్ఞానం మాధ్యను సంబంధాలే. కాబట్టి, మాధ్యమం ధ్వని సంబంధ విజ్ఞానానికి, రేఖా సంబంధ విజ్ఞానానికి ద్యోతకమవుతుంది.

పైన వివరించిన మాధ్యమ స్వరూపాన్ని రేఖా చిత్రపటం ద్వారా క్రింది విధంగా చూపవచ్చు.

భాష

↓

మాధ్యమం (Medium) | సందర్భ సంబంధి (Situation)

↓ | ↓

(1) వర్ణ విజ్ఞానం (Phonicsubstance) | (1) వర్ణ సంబంధం (Phonology) | వ్యాకరణం (Grammar) | పదాలు (Lexis)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) సంకేత విజ్ఞానం (Graphic substance) (2) సంకేత సంబంధ లేక రేఖా సంబంధం (Graphology)

(3) సంజ్ఞా శాస్త్రం (Science of Gesture) (3) సంజ్ఞలు (Gesture)

పద సంబంధ, వ్యాకరణ సంబంధ సమానార్థకాలు లేకుండానే మాధ్యమ సహాయంతో అనువాదం చేయటానికి సాధ్యమవుతుంది.

ఉదా :- ప్రతి లేఖనం (Transliteration)

మూలభాషలోని మాధ్యమాన్ని యథాతథంగా లక్ష్యభాషలో స్వీకరించటం సాధ్యం కాదు అందువల్లనే వ్యాకరణ, పద సంబంధ అంశాల కంటె మాధ్యమం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిందిగా భాసిస్తుంది. అందువల్ల అనువాద సిద్ధాంతాల్లో మాధ్యమం ప్రధానమైందిగా పరిగణించ బడుతుంది.

మాధ్యమ రూపం భాషలో ఒక భాగం. ప్రతి భాషకి ఆయా భాషా గుణ విధేయమైన వర్ణ విజ్ఞానముంటుంది. అనేక భాషలకి సంబంధించిన రేఖా విజ్ఞానముంటుంది. భాషని విశ్లేషించి వర్ణించే సందర్భాలలో ధ్వని ప్రమాణాల్ని (Phonological Units) వ్యాకరణ పద ద్యోతకాలుగా తయారుచేస్తారు. అందువల్ల | p | | b | ల్ని భిన్నమైన వర్ణాలుగా పరిగణిస్తారు. కారణం కనిష్ఠ భేదక పద ద్వయం (minimal pair) | pig | | big | | pak | | bak | అనే పద ద్వయాలు భిన్నమైన పదాలకి ద్యోతకాలుగా వ్యవహరిస్తున్నాయి. అందువల్ల లయ సంబంధి (foot) ని ఒక ధ్వని ప్రమాణం (Phonological unit) గా గుర్తిస్తున్నాం. ఆ విధంగా గుర్తించటానికి కారణం ఆ పద ద్వయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యలో ఉన్న భేదం, వ్యాకరణ నిర్మాణ ద్యోతకంలోని భేదం కావటమే.

ఉదా :

//That's a / black bird//
//That's a / black / bird//

ఇందులో | black bird | అనే ప్రమాణం నామ సమూహ పదబంధ (N.G.P.) నిర్మాణంలో 'H' గా పనిచేస్తున్న సమస్త నామ వాచకం.

| black / bird | అనే ప్రమాణం నామ సమూహ పదబంధ నిర్మాణం (N.G.P.S) లో 'MH' గా పనిచేస్తున్న విశేషణం నామ వాచకం.

పై రెండు వాక్యాలు నామ సమూహ పదబంధ నిర్మణా (N.G.P.S) న్ని కలిగి ఉన్నాయి. మొదటి వాక్యం సమస్త నామ వాచకానికి చెందుతుంది. రెండవ వాక్యం విశేషణ నామవాచకానికి చెందుతుంది. ఇటువంటి వ్యత్యాసాన్నే లయసంబంధి (foot) అని అంటారు.

మాధ్యమ స్వయం వర్తిత్వా (Medium autonomous) న్ని ఒక భాషా సంబంధిత వ్యాకరణ పదాంశాల్ని ఇతర మాధ్యమాల ద్వారా ద్యోతకం చేయటంవల్ల తెలుసుకోవచ్చు. ఆంగ్లభాష మాతృభాషగా గల వక్త ఫ్రెంచ్ భాషని అనర్గళంగా దోషరహితంగా మాట్లాడగలడు. కాని, అతడు ఆంగ్ల ధ్వని విజ్ఞానశాస్త్ర మాధ్యమం ద్వారా వ్యవహరిస్తున్నాడు. అతని వ్యాకరణ, పదాంశాలు ఫ్రెంచ్ భాషకి సంబంధించినవి. కాని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉచ్చారణ మాత్రం ఆంగ్లభాషకి సంబంధించింది. అందువల్ల 'He is speaking French with an English accent' ("అతడు ఆంగ్లోచ్చారణతో ఫ్రెంచ్ భాషని మాట్లాడుతున్నాడు") అని అంటామే కాని, ('He is speaking English, but with french grammar and lexis' ("అతడు ఆంగ్లభాషని ఫ్రెంచ్ వ్యాకరణ, పదాంశాలతో వ్యవహరిస్తున్నాడు") అని చెప్పలేము.

వ్యాకరణాన్ని, శబ్దాన్ని విడదీయవచ్చుకాని భాషా విజ్ఞానాన్ని విడదీయలేము.

ద్యోతకం (**Exponent**) : భాషలో వాక్యం, ఉపవాక్యం, పదం, పదాంశం మున్నగునవి ద్యోతకాలుగా పనిచేస్తాయి. ఉపవాక్యాలు వాక్య నిర్మాణ ద్యోతకాలు.

V అనేది అచ్చులకి ద్యోతకం.

ఉదా :

అ, ఆ; ఇ, ఈ; ఉ, ఊ; ఋ, ౠ; ఎ, ఏ అనేవి ద్యోతకాలు. అల్లే ఆంగ్లంలో 'a' నుండి 'o' వరకున్న అచ్చులన్నింటికి 'V' అనేది ద్యోతకం.

వ్యాకరణ ద్యోతకం :

a
one <
an

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగులో బహువచనానికి లు, రు లు రెండు ద్యోతకాలే.

లు
  > బహువచనం
రు

ఆంగ్లంలో S, es, en, z, iz, ø అనేవి బహువచన ద్యోతకాలు,

Plural —
- S .... Books
- es .... Princesses
- en .... Oxen
- z
- iz
- ø .... Sheep

పదస్థాయిలో ద్యోతకాలు : ఆంగ్లంలో Bank అనేవి ధనాగారం, నదిఒడ్డు అనే రెండు పదాలకి ద్యోతకం.

ధనాగారం
Bank <
నదిఒడ్డు

అట్లే Saw అనేది రంపం, చూచెను అనే రెండు పదాలకి ద్యోతకం.

రంపం
Saw <
చూచెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగులో హరి అనే పదం విష్ణువు, కప్ప, కోతి మొదలైన పదాలకి ద్యోతకం.

హరి —
- విష్ణువు
- కప్ప
- కోతి
- పాము

రేఖా నిర్మాణ శాస్త్రం (Graphology) : దీనిలో సంకేతాక్షరాలు రేఖాత్మక, రూపాత్మక అంశాలుగా ఏర్పడి సామాన్యంగా మరో దానితో కూడి వ్యాకరణ ద్యోతకంగాను, పదరూపంగాను వెలువడుతుంది. వ్యాకరణాన్ని, శబ్దాల్ని విడదీసినట్లే రేఖా నిర్మాణ శాస్త్రాన్ని కూడ విడదీయటానికి వీలవుతుంది. మూలభాషలోని విషయాన్ని లక్ష్యభాషలో లిపి మార్పిడివల్ల అనువదించగలుగుతున్నాము.

ఉదా :

INDIAN AIRLINES — English

Tdiydn eydrlains — Pronunciation level

[ఇండియన్ ఏర్‌లైన్స్ = తెలుగు (వ్యావహారిక రూపం)]

అనేది ఆంగ్ల వ్యాకరణ పదాల ద్యోతకం.

వ్యాకరణ, పదాల స్థాయి నుండి మాధ్యమ స్థాయిల వియుక్తత (detachability) వర్ణాంశ విజ్ఞాన (Phonological), రేఖాంశ విజ్ఞాన (Graphological) అనువాదానికి దోహదకారి అవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతవరకు భాషా సంబంధిత విశేషాంశాల్ని తెలుసుగోవటం జరిగింది. అందువల్ల అనువాద సిద్ధాంతాల్ని తెలుసుకోటానికి అనువుగా భాషా సంబంధిత వర్ణ విజ్ఞానాన్ని తెలుసుకోవటం చాల అవసరం.

భాషా సంబంధిత వర్ణవిజ్ఞానంలో నాలుగు శ్రేణుల్లో (Rank) ప్రమాణాల్ని (Units) ఏర్పరుపవచ్చు.

1. స్వర సమూహ సంబంధం (Tone Group)
2. లయ సంబంధిత సమూహం (Foot or Rhythmic Group)
3. అక్షరం (Syllable)
4. వర్ణం (Phoneme)

ఇవి ఉత్తరోత్తరాలు ఒకదాని కంటె ఒకటి తక్కువ ప్రమాణాన్ని కలిగి ఉంటుంది.

స్వర సమూహం (Tone Group) అనేది లయ సంబంధిత సమూహం (foot) కంటె గరిష్ఠ సమూహంగా ఉంటుంది. కాబట్టి దీనిలో ఒక లయ సంబంధి కాని, అంతకన్నా ఎక్కువ లయ సంబంధులు (feet) గాని ఉంరవచ్చు. ఒక లయ సంబంధిలో ఒక అక్షరం (syllable) గాని అంతకన్నా ఎక్కువ అక్షరాలు గాని, ఒక అక్షరంలో ఒక వర్ణం గాని అంతకన్నా ఎక్కువ వర్ణాలుగాని ఉండవచ్చు.

ఉదా :

//Yes// రెండు ఓ తలకి మధ్యలో గల ప్రమాణం స్వర సమూహం (tone group).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వర సమూహం (Tone group) : ఒక స్వర సమూహంలో మూడు విధాలైన స్వరాలుంటాయి. అవి

(1) ఆరోహణ స్వరం (Raising Tone)

(2) అవరోహణ స్వరం (Falling Tone)

(3) ఆరోహణావరోహణ స్వరం (Raising Falling Tone).

పైన పేర్కొన్న //Yes// అనే స్వర సమూహాన్ని అవరోహణ స్వరం (Falling Tone) తో పలుకవచ్చు,

ఇది ఒక లయ సంబంధి. ఒక అక్షరాన్ని, మూడు వర్ణాల్ని కలిగి ఉంది.

// What	did	you	/ do	/ yes	ter	day //
—	—	—	—	—	—	—
↓	↓	↓	↓	↓	↓	↓
4	3	3	2	3	3	3 — వర్ణాలు.

పై స్వర సమూహంలో మూడు లయ (feet) లున్నాయి.

What did you -అనే మొదటి లయలో మూడు అక్షరాలున్నాయి.

do -అనే రెండో లయలో ఒక అక్షరముంది.

Yesterday -అనే మూడో లయలో మూడు అక్షరాలున్నాయి.

పైన ఉదాహరించిన స్వర సమూహంలో ఇరవైఒక (21) వర్ణాలున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరసమూహంలో రెండు అవయవాలు అంటే మూలకా(elements) లుంటాయి.

అవి (1) (Tonic) (T)

(2) Pre Tonic (PT)

T అనేది Tonic కి గుర్తు

PT అనేది Pre Tonic కి గుర్తు.



కొన్ని సందర్భాలలో ఇవి రెండు స్వర సమూహంలో ఉండొచ్చు. కొన్ని సందర్భాలలో Tonic మాత్రమే ఉండోచ్చు. కాని కేవలం Pre Tonic ఉండదు. కాబట్టి స్వర సమూహంలో Tonic అనేది ప్రధానమైంది. Pre Tonic అనేది ఎపుడూ tonic కి పూర్వమే ఉంటుంది.

(Tonic) కి లయ సంబంధి (foot or feet) ద్యోతకం. Pre Tonic కి కూడా లయ సంబంధే ద్యోతకం. తానా (Tone)న్ని " // // " ఈ గుర్తుల మధ్య సూచిస్తారు. లయ సంబంధి (foot or feet) ని " / / " ఈ గుర్తుల మధ్య సూచిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

(1) Tonic

//Yes// //yesterday// //John came / yesterday //

Tonic లో మొదటి అక్షరం (Initial Syllable) ని క్రీ గీత లుంచి (—) సూచిస్తారు.

ఉనికిని (/) అనే గుర్తుతో సూచిస్తారు.

పై ఉదాహరణలో Yes, Yesterday లో Yes, John లపై ఉనిక ఉన్నట్లు సూచింపబడింది. అల్లే Tonic ని కూడ క్రీ గీతలుంచి మొదటి మూడు అక్షరా (Initial Syllables)ల్ని సూచించటం జరిగింది.

(2) Pre tonic + Tonic

//John came / yesterday//
↓ ↓
P T

// David was The / One who did / all the Work//
P T

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Tonic అనేది ఊనిక (Stress) ని బట్టి గుర్తింపబడుతుంది. ఊనిక అనేది ఉచ్చారణని బట్టి మారుతుంది. ఉచ్చారణ అనేది వక్త వక్తకి మారుతుంది.

Tonic అనేది ఒక లయ సంబంధి (foot) నుండి పరొక లయ సంబంధికి పరివృత్త (Shift) మవుతుంది. ఇట్టి పరివృత్తుల్ని తానత్వ (Tonicity) మార్పులుగా గుర్తింపవచ్చు. Tonic అనేది ఒకే వాక్యంలో ఒకే చోట ఉండనవసరం లేదు. మారుతూ ఉండవచ్చు.

ఉదా :

/ David was the / one who did / all the **Work** /

/ David was the / One who did / **all** the work /

/ **David** was the / One who did / all the work /

Tonic అనేది మొదటి వాక్యంలో Work అనే పదం పైన, రెండో వాక్యంలో all అనే పదం పైన, మూడో వాక్యంలో David అనే నామవాచకం పైన ఉందని తెలుస్తుంది. కాబట్టి Tonic ఒక్కొక్క చోట ఒకే వాక్యంలో పరివర్తమవుతూ వస్తున్నట్లు గ్రహించగలం. భేదక స్వర కల్పనా పద్ధతుల్ని వహించేదే స్వర సమూహం (Tone Group). ఈ భేదకాలు రెండు విధాలు :

1. తాన భేదకాలు **(Contrastive Tone)** : Tonic లో పనిచేస్తున్న ఐదు విధాలైనటువంటి తానాల్లో (Tones) ఏదో ఒక తానాన్ని ఎన్నుకోవటం భేదక తానమవుతుంది. ఐదు విధాలైన తానాలు ఇవి :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) //Yes// — అవరోహిత తానం (**Falling Tone**)

(2) //Yes// V ఆరోహిత తానం (Raising Tone)

(3) //Yes// ˪ నిమ్నతానం + ఆరోహిత తానం
(Lowlevel + Raising Tone)

(4) //Yes// ∨ అవరోహిత + ఆరోహిత తానం
(**Falling** + Raising Tone)

(5) //Yes// ∧ ఆరోహిత + అవరోహిత తానం
(Raising + Falling Tone)

2. తాన్వత భేదకాలు(**Contrasts of Tonicity**): **Tonics** యేదో ఒక ప్రాంతాన్ని ఎన్నుకోపటం తాన భేదకమవుతుంది.

లయ సంబంధి (**foot**) :

'Contrastive of tonicity is foot'

The foot is the carrier of the contrastive difference in stress distribution'' —

(J. C. Catford).

లయ సంబంధి అంటే ఊనిక పంపిణి భేదక భేదవాహకమని అర్థం.

Each foot is expounded, or mainfested by a major chest pulse, starting strongly stressed then falling off. (Stress-Curve)

(J. C. Catford)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి లయ సంబంధి బృహన్నాడీ స్పందనతో అధిక ఊనికతో ప్రారంభింపబడి విశదమై ఊనిక తగ్గుతుంది.

లయ సంబంధిలో ఒక అక్షరం గాని, అంతకంటె ఎక్కువ అక్షరాలుగాని ఉండవచ్చు. ఒకటి కంటె ఎక్కువ అక్షరాలున్నప్పుడు మాత్రం మొదటి అక్షరం (పైనే) ఎక్కువ ఊనిక ఉంటుంది.

ఎక్కువ ఊనిక ఉన్నా తక్కువ ఊనిక ఊనిక ఉన్నా వాటి ఉచ్చారణా కాలం సమానమే. ఊనిక ఉన్న అక్షరాలకి ఊనిక లేని అక్షరాలకి ఉచ్చరణా కాలంలో భేదంలేదు.

// A / B / C / D / E //
// ÁB / CD / EF / G //
// ABC / D / EF / G //

లయ సంబంధి (foot) లో రెండు మూలకాలుంటాయి. అవి,

(1) ఆది - (I) (Initial)

(2) న్యూనీకరణం – R (Reduced)

ఆది (**Initial - I**) : లయ సంబంధిలో I అనేది తప్పకుండా ఉండాలి. ఇందులో (లయ సంబంధిలో) మొదటి ద్యోతకం ఎప్పుడూ ఏకాక్షరంగానే ఉంటుంది.

న్యూనీకరణం **Reduced** : ఇది యేకాక్షరంగా గాని, అనేకాక్షర ఘటితంగా గాని ఉంటుంది. ప్రతి లయ సంబంధిలో ఈ న్యూనీకరణం(R) ఉండనవసరం లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లయ సంబంధి I, R లతో కలిసి ఉంటుంది. ఈ I, R లు లయ సంబంధి ద్యోతకాలుగా ఉంటాయి.

ఉదా :

(1) A / B / C = ఇందులో I మాత్రమే ఉంది.
I I I R లేదు
= మూడు లయ (feet) లున్నాయి.

(2) IR నిర్మాణం :
AB/ CD / EF / G = ఇందులో AB, CD, EF
IR IR IR I అనేవి IR నిర్మాణాన్ని, G అనేది I నిర్మాణాన్ని కలిగున్నాయి.

(3) ABC/D/EF/G = ఇందులో నాలుగు లయలున్నాయి.
IRR I IR I

న్యూనీకరణంలో ఒకటి కంటె ఎక్కువ అక్షరాలుండవచ్చు. కాని, అవన్ని R గనే అంటే న్యూనీకరణంగానే గుర్తింపబడతాయి.

Ø — శూన్య పదాంశం కూడ ఏక పదాంశం (Single morpheme). కాబట్టి, ఇది I, R లో వస్తుంది. ఇది IR లకి ద్యోతకం. ɪ — హంసపాదు కూడ ఏక పదాంశం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

// ɪ I / didnot / go there //
I R

ఇక్కడ I కి ముందు శూన్యపదాంశం అంటే హంసపాదుంది. కాబట్టి, ఇది I, R నిర్మాణాన్ని కలిగి ఉంది.

వ్యాకరణాంశాల్లో భేదమున్న లయ సంబంధులు :

ఉదా :

// John was a / **Light** house / Keeper //

(2) // John was a light / **house** Keeper //

మొదటి వాక్యంలో నామసమూహ పదబంధ నిర్మాణ (N. G. P. S) ప్రకారం Light house అనే సమస్త రూపంలో H (Head-H) మాత్రమే ఉంది.

రెండో వాక్యంలో Light house అనే పదాన్ని సమస్త రూపంగా తీసుకోక Light ని house ని రెండు వేరువేరు లయ సంబంధులుగా తీసుకోవటంచేత

Light - M (Modifier) గను
House - H (Head) గను వ్యవహరింపబడుతున్నాయి.

ఈ విధంగా ఒకే వాక్యంలో లయ సంబంధిలోని భేదం వ్యాకరణ భేదాన్ని సృష్టిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరం **(Syllable) :** ఏక నాడీ స్పందన కలిగి, ఏకాచ్చుతో కూడిన ఉచ్చరణా ప్రమాణం అక్షరం.

తెలుగులో అక్షర నిర్మాణం :

$$\frac{U}{V};\quad \frac{U}{V}C;\quad C\frac{U}{V};\quad C\frac{U}{V}C$$

అక్షరాలు అచ్చుతోగాని హల్లుతోగాని అంతం కావచ్చు. అచ్చుతో అంతమయ్యే అక్షరాల్ని వివృతాక్షరా (Open syllables) లని అంటారు.

ఉదా :

Tea, పలక

హల్లుల్తో అంతమయ్యే అక్షరాల్ని సంవృతాక్షరా (Closed Syllables) లని అంటారు.

ఉదా :

Pen, Kan, ra : n

తెలుగులో అక్షరం అంటే అజంతమేగాని హలంతం కాదు.

ఆంగ్లాక్షర నిర్మాణం :

N; KrN; NKa; KrNKa; NK; (N), (N) KiN

N అనేది V (Vowel) కి ద్యోతకం.

K అనేది C (Consonant) కి ద్యోతకం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

N K ల కూడిక :

N, KN, NK, KNK — ఆంగ్లం

V, CV, VC, CVC — తెలుగు

Ki పద మధ్యలో వస్తుంది.

తెలుగు హల్లుల్లో కొన్నింటికి అచ్చుల లక్షణాలున్నాయి. అవి అంతస్థాలు (య ర ల వ (Semi vowels) అట్టి లక్షణాల్ని ఆంగ్లంలో కలిగినటువంటిది Ki. తెలుగులో రెండచ్చుల ఉచ్చారణ లేదు. కాని, ఆంగ్లంలో ఉంది.

N	=	Oh
KrN	=	tea, spar, straw
NKa	=	at, and, asks.
KrNKa	=	top, stop, stops etc.

అనేవి ఆంగ్లాక్షర నిర్మాణానికి ఉదాహరణలుగా స్వీకరింపబడ్డాయి.

N కి ద్యోతకం V లేక VV

Kr కి ద్యోతకం C లేక CC లేక CCC

Ka కి ద్యోతకం C, CC, CCC, CCCC

అక్షర నిర్మాణంలో నాలుగు విధాలైన మూలకాలుంటాయి.

N = Nucleus - కేంద్రకము

Ka = Arresting - బంధించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Kr = Releasing - విడుదల చేయు

Ki = Inter Nucleus - విరామం

ఈ N అనేది పదాది పదమధ్య, పదాంతాల్లో రావచ్చు.

ఉదా :

పదాది — Kr

పదమధ్య — Ka

పదాంతం — Ki

tea = KNN — + T = KN (CV)

Car }
stop } = KNK, CVC

ఆంగ్లం	N	KrN	NKa	KrNKa	NKi(N)	(N)KiN
	|	|	|	|	|	|
తెలుగు	V	CV	VC	CVC	VC(V)	(V)CV

అక్షరాలు కొన్ని సందర్భాలలో లయ సంబంధి (foot) లో సమానకాలవుతాయి. లయ సంబంధిలోనే అక్షర విభజన సంభవిస్తే వాటి వర్ణద్యోతకం బృహన్నాడీ స్పందనలో తాత్కాలిక తగ్గుదల ఉంటుంది.

వర్ణం Phoneme : వర్ణాలు అక్షర నిర్మాణ ద్యోతకాలుగా పనిచేసే ఉచ్చారణా ప్రమాణాలు. ఈ వర్ణాలలో ప్రాథమిక వర్గాలు రెండు అవి :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) అచ్చులు (vowels — V)

(2) హల్లులు (Cosonants — C)

అక్షర నిర్మాణంలో అచ్చులు N (Nucleus) ద్యోతకాలుగా పనిచేస్తాయి.

ఉదా :

తెలుగు — అ ఇ ఉ

ఆంగ్లం— i e a o u

అచ్చు విసర్పము (Vowel Glide) : అచ్చు విసర్పం వ్యస్థంగా గాని లేక సంకీర్ణ పూరకతాచ్చు (Complex vowels) ల్లో గాని N ద్యోతకాలుగా పనిచేస్తుంది.

ఉదా :

ఐ, ఔ — తెలుగు

i a u — ఆంగ్లం

హల్లులు :

ఉదా :

క చ ట — తెలుగు

p b t d k — ఆంగ్లం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషలో వ్యాకరణ క్రమాన్ని (hierarchy) ఐదు ప్రమాణాలుగా చెప్పవచ్చు.

(1) వాక్యం (Sentence)

(2) ఉపవాక్యం (Clause)

(3) పదసమూహం (Word Group)

(4) పదం (Word)

(5) పదాంశం (Morpheme)

వాక్యం (Sentence) : వ్యాకరణ విభాగాల్లో వాక్యమనేది గరిష్ఠ ప్రమాణం (Higher Unit). క్రియాన్వయాన్ని కలిగింది వాక్యం. దీన్నే వ్యాకరణ పరిభాషలో కారకమని అంటారు. ఈ వాక్యం రెండు విధాలు :

1. సంపూర్ణ వాక్యం : కర్తకర్మ క్రియలతో కూడినటువంటిది సంపూర్ణ వాక్యం.

2. అసంపూర్ణ వాక్యం : వాక్యంలో కర్తగాని, కర్మగాని లోపించిన వాక్యం. ఒక భాషలో సంపూర్ణ వాక్యాలు, అసంపూర్ణ వాక్యాలు కూడ ఉండొచ్చు.

ఒక వాక్యంలో ఒకే క్రియ ఉండాలనే నియమం లేదు. ఎక్కువ క్రియలు కూడ ఉండొచ్చు. వాక్యంలో రెండు క్రియలుంటే అందులో ఒక క్రియ ప్రధాన క్రియగను, మరొకటి సహాయక్రియగా వ్యవహరింపబడ్డాయి. వాక్యంలో కనీసం ఒక క్రియ ఉండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాక్య నిర్మాణాన్ని నాలుగు విధాలుగా విభజింపవచ్చు. అవి a, b, ab, ba అనేవి.

(1) a = John arrived Yesterday.

(2) b = When John arrived.

(3) ab = John arrived after we had arrived.

(4) ba = We had left, John arrived.

ఇందులో 'a' అనేది అనిబద్ధ (free form) రూపాన్ని 'b' అనేది నిబద్ధ (Bound form) రూపానికి, ab, ba అనేవి అనిబద్ధ, నిబద్ధ రూపా (Free and Bound Form) లకి ఉదాహరణలు.

వాక్యంలో S P C A నిర్మాణాన్ని కలిగి ఉంటుంది. కాని, S P C A అనే నాలుగు మూలకాలు ప్రతి వాక్యంలోను ఉండాలనే నియమం లేదు.

పై నాలుగు విధాలైన వాక్యాల్లో వాక్య నిర్మాణ ద్యోతకాలు ఉపవాక్యాలు.

ఉపవాక్యం (Clause): ఉపవాక్యమూలకాల్లో ప్రాథమిక మూలకా (Primary elements) లు S P C A లు.

S = Subject కర్త

P = Predicate క్రియ

C = Compliment పరిపూరకం

A = Adjective విశేషణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

he / came
↓ ↓
S P

They / had arrived
↓ ↓
S P

వాక్యంలో ఎన్ని క్రియలైనా ఉండొచ్చు. వాటిని Predicates క్రింద తీసుకోవచ్చు.

S P (S inserted P) అంటే క్రియా గర్భితమైన కర్త.

ఉదా :

had / they arrived
క్రియా మధ్యస్థమైన కర్త కూడా కావచ్చు

ఉదా :

Did / he / come
↓ ↓ ↓
P S P

ఇందులో he అనే కర్త రెండు క్రియలకి మధ్య ఉంది. కాబట్టి, కర్త వాక్య ప్రారంభంలో గాని, మధ్యలో గాని ఉండొచ్చు.

P, PA

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

Come; Come here

క్రియా సమూహ, నామవాచక సమూహ, క్రియా విశేషణ సమూహ ద్యోతకాన్ని క్రింది విధంగా వివరించవచ్చు.

ఒకటి లేక అంతకంటె ఎక్కువ క్రియా సమూహాన్ని P (ఒక క్రియా సమూహాని కంటె ఎక్కువుంటే మొదటి సమూహం సమాపక లేక అసమాపక క్రియలై ఉంటాయి, తక్కినవి అసమాపకాలు) ఒకటి కంటె ఎక్కువ నామ సమూహానికి S C లు, ఒకటి కంటె ఎక్కువ క్రియా విశేషణ సమూహానికి A ద్యోతకాలు.

ఉపవాక్యంలో అనియత (a వాక్యనిర్మాణంలో ద్యోతకంగా పని చేసేవి) నియత (B వాక్య నిర్మాణంలో ద్యోతకంగా పనిచేసేవి) అని రెండు ప్రాథమిక వర్గాలున్నాయి.

పదసమూహం (Word Group)

పద సమూహంలో ప్రధాన వర్గాలు (Classes)

1. క్రియా సంబంధం : ఉపవాక్య నిర్మాణంలో క్రియాస్థాయిలో (P) పని చేసేవి.

2. నామ సంబంధం : ఇవి ఉపవాక్య నిర్మాణంలో కర్తగా, పరిపూరకంగా (SC) గా పనిచేసేవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౩. క్రియా విశేషణ సంబంధం : ఉపవాక్య నిర్మాణంలో విశేషణం (A) గా పనిచేసేవి.

ఈ పదసమూహాలన్నిటిని పైన పేర్కొన్నట్లు క్రియా సంబంధ (Verbal), నామ (వాచక) సంబంధ (Nominal) క్రియా విశేషణ (adverbial) వర్గాలుగా విభజించవచ్చు.

నామవాచక సంబంధ సమూహం (Nominal Group) నామ సమూహ పదబంధం (N.G P.S) నిర్మాణాన్ని కలిగి ఉంటుంది. MHQ అనేవి ఈ నామ సంబంధ సమూహంలోని అవయవాలు (elements). ఇవి నాలుగు విధాలు. అవి H, MH, HQ, MHQ అనేవి.

ఉదా :

(1) H = John, He, Wine etc.,

(2) MH = Old John, redwine, These Three old men.

(3) HQ = John the Baptist, People who live in glass houses.

(4) MHQ = The / man / in the moon.
M H Q

The old / man / who lives next door.
M H Q

సాధారణంగా పదసమూహ నిర్మాణ ద్యోతకాలు పదాలై ఉంటాయి. కాని, నామ సమూహ పదబంధం (N.G.P.) లో శ్రేణి మార్పిడి గల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపవాక్యాలు, శ్రేణి మార్పిడిగల పదసమూహాలు ద్యోతకాలుగా ఉండొచ్చు.

ఉదా :

What you say is wrong.

ఈ వాక్యంలో What you say అనేది శ్రేణి మార్పిడిగల ఉపవాక్యం. నామసమూహ పదబంధ నిర్మాణం (N.GP.S.) లో నిర్మాణోద్దేశా (H)నికి ద్యోతకం.

The man who came to dinner అనేది నామసమూహ పద బంధ నిర్మాణా (NGPS) న్ని కలిగింది. ఇందులో MHQ నిర్మాణం ఉంది. Q ద్యోతకం - శ్రేణి మార్పిడి చెందిన ఉపవాక్యం. Who came to dinner అనేది.

The man in the moon వాక్య నిర్మాణం MHQ. Q ద్యోతకం శ్రేణి మార్పిడి చెందిన క్రియా విశేషణ సమూహం in the moon అనేది.

పదాలు (Words) : భాషా నిర్మాణ ప్రమాణాలు అనేక విధాలు. అందులో పదం ఒకటి. పదనిర్మాణంలో ప్రధానమైనటువంటి భాగం ప్రాతిపదిక. (Base-B).

ఉదా :

రాముడు - రామః (ప్రాతిపదిక)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యయం (Affix-A)

ఉదా : ఆవులు - ఆవు ప్రాతిపదిక "లు" ప్రత్యయం. వీటికి ద్యోతకాలు పదాంశాలు.

పదాంశం (Morpheme) : అర్థవంతమైన కనిష్ఠ విభాగం పదాంశం. ఇది నియతము (Bound), అనియతము (free) అని రెండు విధాలు. వీటినే ప్రాతిపదికకి సంబంధించిన పదాంశాలని ప్రత్యయాలకి సంబంధించిన పదాంశాలని అంటారు. ఆంగ్లంలో 'S' అనే దాన్ని ప్రత్యయ సంబంధ పదాంశమని అంటారు. ఇది రేఖా విజ్ఞానికి సంబంధించింది.

వర్ణ నిర్మాణ విజ్ఞానం ప్రకారంగా.

—S, —Z, —IZ, అనేవి బహువచనాలుగా వ్యవహరింపబడుతున్నాయి.

SEE అనేది ప్రాతిపదికకి సంబంధించిన పదాంశం.

SAW అనేది ప్రత్యయానికి సంబంధించిన పదాంశం.

ఉదా :

Book/s - book అనేది అనియత ప్రాతిపదిక పదాంశం (Free Base Morphese). S అనేది నియత ప్రత్యయ పదాంశం (Bound Affix Morpheme).

ఈ ప్రవేశిక అధ్యాయాన్ని ముగించే ముందు భాషాశాస్త్రాన్ని క్లుప్తంగా తెలుసుకోవడం అవసరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాన్య భాషా శాస్త్రం (General Linguistics:

సామాన్య భాషా శాస్త్రంలో భాషా ప్రవర్తన సిద్ధాంతాల్ని తెలియజేయటం జరుగుతుంది. ఈ భాషాశాస్త్రంలోని అన్ని శాఖలకి వర్తించే వర్గాల్ని తెలియజేస్తుంది.

సామాన్య ధ్వని విజ్ఞానం (General Phonetics) :

ఇది వర్ణాలకి సంబంధించిన సిద్ధాంతాల్ని తెలిపేది. ఒక భాషలోని వర్ణప్రమాణాల్ని తెలిసికోటానికి కావలసిన వర్గాల్ని అందజేస్తుంది.

వర్ణనాత్మక భాషా శాస్త్రం (Descriptive Linguistics) :

వర్ణనాత్మక భాషాశాస్త్రం భాషాశాస్త్రంలో చెప్పబడిన వర్గాల్ని ఉపయోగించటాన్ని తెలియజేస్తుంది.

తులనాత్మక భాషా శాస్త్రం (Comparative Linguistics) :

వర్ణనాత్మక భాషా శాస్త్ర విస్తృతి (extention)యై రెండు లేక అంతకంటె ఎక్కువ భాషల మధ్య ఉండే సంబంధాన్ని తెలియజేసేది తులనాత్మక భాషా శాస్త్రం.

అతివర్తిత భాషా శాస్త్రం (Applied Linguistics) :

సిద్ధాంత అనువర్తితాలకి భాషా శాస్త్రంలోని సామాన్య వర్గాల్ని తెలియజేసేది అనువర్తిత భాషా శాస్త్రం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అనువాద నిర్వచనం, అందలి రకాలు

అనువాదం : భాషా శాస్త్రం మూడు రకాలు. తులనాత్మక భాషా శాస్త్రానికి చెందుతుంది అనువాద శాస్త్రం.

మూలభాషలోని పదాలకు లక్ష్యభాషలో సమానార్థకాల్ని తయారు చేయటమే అనువాదం. ఈ అనువాదం ఏక కుటుంబానికి చెందిన భాషల మధ్యగాని, భిన్న కుటుంబాలకి చెందిన భాషల మధ్యగాని, మాండలికాల మధ్యగాని జరుగవచ్చు.

అనువాదం మూలభాష నుండి లక్ష్యభాషలోనికి చేయబడుతుంది. లక్ష్యభాష నుండి మూలభాషలోనికి అనువదించబడదు. అనువాదం లిఖిత రూపంగా గాని, వాగ్రూపంగా గాని ఉండవచ్చు. వాటి రెండింటికి ప్రామాణికత ఉంది.

అనువాదాన్ని Catford క్రింది విధంగా నిర్వచించాడు.

The replacement of textual material in one language (SL) be equivalent textual material in another language (TL) (P.20)

ఇందు Textual Material అంటే అనువాదం కొరకు ఉద్దేశింపబడ్డ విషయమని అర్థం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ అనువాద విషయ (Textual Material) మనేది సందర్భాన్ని బట్టి పరిధిని కలిగి ఉంటుంది. ఒకచో పూర్తి గ్రంథాలయం అనువాద విషయం కావచ్చు. మరో సందర్భంలో ఒక పుస్తకం గాని, పుస్తకం లోని కొన్ని అధ్యాయాలు కాని, కొన్ని పేరాలుగాని, కొన్ని వాక్యాలుగాని లేక ఒక పదం కాని అనువాద విషయం కావచ్చు.

సామాన్యంగా మూల గ్రంథం (S.L. Text) లోని విషయం పూర్తిగా అనువదింపబడదు. కాని, లక్ష్యభాషలోని సమానార్థకాలచేత పూరింపబడుతుంది. ఒకటి లేక రెండు భాషా స్థాయుల్లో సామాన్య, అసామాన్య లక్ష్య భాషా విషయానికి ప్రత్యామ్నాయం ఏర్పరుప వచ్చు.

ఉదా :

ఆంగ్లభాషలోని What time is it? అనే అంశాన్ని ఫ్రెంచ్ భాషలోకి Quelle heure est - it? అని అనువదింపవచ్చు. ఇందులో మూల భాషయైన ఆంగ్లభాషా విషయానికి, ఆంగ్లభాషా వ్యాకరణ, పదాంశాలకి లక్ష్యభాషయైన ఫ్రెంచ్ భాషలో వ్యాకరణ, పదాంశ సమానార్థకాలేర్పరుప బడ్డాయి. మూలభాషలోని రేఖా విజ్ఞానం లక్ష్యభాషలోని రేఖా విజ్ఞానం లేక సంకేత విజ్ఞానంతో ప్రత్యామ్నాయం పొందింది. కాని, లక్ష్యభాషలోని రేఖా విజ్ఞాన రూపం (Graphological Form) లక్ష్యభాషలోని రేఖా విజ్ఞాన రూపానికి సమానార్థకం కాదు. అంతేకాక, ఒకటి రెండు స్థాయిల్లో ఎటువంటి ప్రత్యామ్నాయం లేకయే మూలభాషలోని విషయం లక్ష్య భాషలోకి మార్చబడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద సిద్ధాంతాల్లో సమానార్థకమనేది ప్రధానమైనందున దాన్ని విపులంగా చర్చించాల్సి ఉంది. అనువాదంలో ప్రధాన సమస్య మూల భాషలోని విషయానికి లక్ష్యభాషలో సమానార్థకాల్ని ఏర్పరుచుకోవటం. అనువాద సిద్ధాంతంలో సమానార్థక నిర్వచన స్వరూపాన్ని, నియమాన్ని తెలుసుకోవటం, ప్రధాన కర్తవ్యం.

అనువాద సమానార్థక స్వరూపాన్ని గూర్చి వివరించటానికి ముందు

(1) వైశాల్యం (Extent)
(2) స్థాయీ, అంతస్తులు (Levels)
(3) శ్రేణి (Rank)

అనే సాంకేతిక పదాల నిర్వచనాలు తెలుసుకోవడం అవసరం.

సంపూర్ణ, పాక్షికానువాదాలు (Full and Partial Translation):

మూల భాష నుండి లక్ష్యభాషలోకి అనువదించాల్సిన గ్రంథం వైశాల్యానికి సంబంధించినవి సంపూర్ణ, పాక్షికానువాదాలు. గ్రంథానికి ఒక సరిహద్దుని నిర్ణయించటం కష్టం. ప్రస్తుతచర్చనీయాంశమైన వాగ్రూపమో లేక లిఖిత రూపమో అయిన విషయం 'గ్రంథమవుతుంది. పరిస్థితుల్ని బట్టి గ్రంథాలయమే గ్రంథం (Textual Material) కావచ్చు. గ్రంథాలయంలోని ఒక గ్రంథం కావచ్చు, ఆ గ్రంథంలోని వాక్యం కావచ్చు లేక ఉపవాక్యం గ్రంథం (Textual Material) కావచ్చు.

సంపూర్ణానువాదం(Full Translation) : గ్రంథం సంపూర్ణంగా అనువదింపబడుతుంది. అంటే మూలభాషా గ్రంథంలోని ప్రతిభాగం లక్ష్య భాషా గ్రంథంలోకి అనువదింపబడడం సంపూర్ణానువాదం.

5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

Identity Synchronic - ఏకకాలిక ఏకరూపత.

పై ఆంగ్లపదం గ్రంథంగా పరిగణింపబడింది. ఆంగ్లపదం లక్ష్య భాషయైన తెలుగులో సంపూర్ణంగా అనువదింపబడింది. కనుక, సంపూర్ణాను వాదమవుతుంది.

పాక్షికానువాదం (Partial Translation) : మూల గ్రంథం నుండి కొంత భాగాన్నో లేక కొన్ని భాగాలనో అనువదింపక విడిచి పెట్టడమో లేక యథాతథంగా లక్ష్యభాషలో కలుపుకొనో అనువాదం చేస్తారు. ఈ పద్ధతిలో అనువాదం కొంతవరకే చేయబడుతుంది. కనుక, దీన్ని పాక్షికానువాదమని అంటారు. అనువాద పరిభాషలో అనువాదం కొరకుద్దేశించిన గ్రంథాన్ని పూర్తిగాకాక, కొంతవరకు అనువదిస్తే అది పాక్షికానువాదమవుతుంది.

ఉదా :

Cartesian Linguistics - కార్టీసియన్ భాషా శాస్త్రం.

పై ఆంగ్లపదం గ్రంథంగా పరిగణింపబడింది. అందులో సగ భాగం మాత్రమే అనువదింపబడి మిగిలిన సగభాగం యథాతథంగా మూల భాష నుండి గ్రహింపబడింది కాబట్టి ఇది పాక్షికానువాదానికి చెందుతుంది.

సంపూర్ణ, పాక్షికానువాదాల భేదం సాంకేతికమైందని చెప్పలేము. సాంకేతికమైంది కాకపోయినా ఆ భేదాన్ని ఇక్కడ చెప్పటానికి కారణం స్పష్టమైనటువంటి పదాన్ని వాడాలనే ఉద్దేశమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిమిత, అపరిమితానువాదాలు (Restricted, Total Translation): ఈ భేదం అనువదించాల్సిన భాషా స్థాయిలకి సంబంధించింది.

పరిమితానువాదం (Restricted Translation) :

విషయాన్ని ఒక భాష నుండి మరో భాషలోకి మార్చేటపుడు ఒక స్థాయిలో పరివర్తించటం పరిమితానువాదమవుతుంది. అంటే వర్ణాల స్థాయి (Phonological) ; సంకేత స్థాయి (Graphological Level) పద, వ్యాకరణ స్థాయి (Word, Grammatical Levels) ల్లో అనువాదం చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో ఏదో ఒక స్థాయిలో కాని, రెండు స్థాయిలలోగాని, అనువాదం చేయవచ్చు. అంటే మూలభాషలోని వర్ణాలకి లక్ష్యభాషలో వర్ణాల్ని చేకూర్చడం లేదా సంకేత, పద, వ్యాకరణాల్లో ఏదైనా ఒకటి లేక రెండు స్థాయిల్లో సమానార్థకాలని ఇవ్వడం.

Replacement of SL textual material by equivalent TL textual material at only one level. (P. 22)

పరిమితానువాదమవుతుందని అంటాడు Catford.

ఉదా :

Match Box = అగ్గిపెట్టె

Marriage Son = పెండ్లి కొడుకు

ఇది పదపదానువాద విధానమవుతుంది. కాని, వ్యాకరణానువాదం కాదు. కాబట్టి ఇది పదస్థాయిలో జరిగిన అనువాదం. కాబట్టి దీన్ని పరిమితానువాదమని అంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

She is carrying - ఆమె మోయుచున్నది.

ఇది పదస్థాయిలో జరిగిన అనువాదమవుతుంది. ఆమె "గర్భవతి" అని అనువదించటం వ్యాకరణ స్థాయిలో జరిగిన అనువాదమవుతుంది.

Ticket = టికెట్టు. ఇది రేఖా స్థాయిలో జరిగిన అనువాదం.

వర్ణవిజ్ఞాన స్థాయిలోగాని, రేఖా విజ్ఞాన స్థాయిలోగాని అనువాదం చేయటం సాధ్యమవుతుంది.

వేరు మాటల్లో చెప్పాలంటే మూలభాషలోని వ్యాకరణ పద ప్రమాణాలకి లక్ష్యభాషలో సమానార్థకాల్ని తయారుచేయకుండ మూల భాషలోని సందర్భ ప్రమాణా (Contextual Units) లకి లక్ష్యభాషలో సందర్భ ప్రమాణాలు తయారు చేయడమనేది సాధ్యం కాదు. అంటేసామాన్య భాషా ప్రమాణా (Linguistic Units) ల్లో సందర్భ ప్రమాణా (Contextual Units)లు కూడ ఉంటాయని అర్థం.

అపరిమితానువాదం (Total Translation) :

అపరిమితానువాదంలో మూల భాష నుండి లక్ష్యభాషలోకి అనువదించేటపుడు పద (Lexical), వ్యాకరణ (Grammatical), వర్ణ (Phonological) సంకేత లేక రేఖా (Graphological) సంబంధ అంశాలన్నింటిని అనువదించాల్సి ఉంటుంది. అంటే మూలభాషలోని వ్యాకరణాంశాల్ని అనువదించేటప్పుడు లక్ష్యభాషలోని వ్యాకరణాంశాల్ని పాటించాలి.

అపరిమితానువాదంలో వ్యాకరణ, పద సంబంధ స్థాయిలో గాని, వర్ణ సంకేత సంబంధ స్థాయిలో గాని అనువదింపవచ్చు, లేనిచో నాలుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థాయిల్లో కూడ అనువదింపవచ్చు. కేవలం ఒక స్థాయిలో మాత్రం అనువదింపరాదు. అపరిమితానువాదం అర్థం ప్రాముఖ్యాన్ని వహిస్తుంది. ఈ అపరిమితానువాదాన్ని ఆంగ్లంలో క్రింది విధంగా నిర్వచింపవచ్చు.

Replacement of SL grammar and lexis by equivalent TL grammar and lexis with consequintial replacement of SL Phonology / Graphology (non-equivalent) TL Phonology / Graphology (catford P. 22)

వర్ణ విజ్ఞానాత్మకానువాదం (**Phonological Translation**):

వర్ణనాత్మకమైన అనువాదం ఎక్కువగా వాగ్రూపంగానే ఉంటుంది. ధ్వనులన్నీ వర్ణాలు కావు. కాని, వర్ణాలన్నీ ధ్వనులవుతాయి. అందు వల్ల ఇది వర్ణాలకి సంబంధించిన అనువాదమే అవుతుందేకాని, ధ్వనులకి సంబంధించిన అనువాదం కాదు.

ఉదా :

Ticket – టికెట్టు

సంయుక్త వర్ణాల్ని అనువదించే సందర్భాల్లో మూలభాషలోని సంయుక్త వర్ణ విధానాన్ని లక్ష్యభాషలోని సంయుక్త వర్ణ విధానానికి మార్చుకొని అనువదించాల్సి ఉంటుంది.

అటువంటి సందర్భాల్లో కొన్ని మార్పులుండవచ్చు. అట్లే చేయాలనే నియమంలేదు. అట్లే మూలభాషా సంయుక్తవర్ణ విధానం ప్రకారం లక్ష్య భాషలో సంయుక్త విధానాన్ని అనువదించాలనే నియమంలేదు. అందు వల్ల కొన్ని సందర్భాల్లో అనేక వర్ణఘటితాలు ఏక వర్ణ ఘటితాలుగా కూడ మారటం సంభవింపవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

Cats < Cat

Cats అనే ఆంగ్ల పదంలోని సంయుక్తం వేరు భాషలోకి అను వదింపబడేటపుడు అది అసంయుక్తమైన పదంగానో లేక వర్ణంగానో మారవచ్చు. మూలభాషా వర్ణనిర్మాణానుసారంగా లక్ష్యభాషలో కూడ అట్లే ఉండాలనే నియమం లేదు. ఈ పద్ధతిలో వర్ణవిజ్ఞానాత్మకమైన మార్పు ఉంది. కనుక ఇది వర్ణ విజ్ఞానాత్మకమైన అనువాదమవుతుంది.

మూలభాషలో 'ts' అనేది బహువచన ప్రత్యయమైనపుడు, లక్ష్య భాషలో 'S' మాత్రమే బహువచన ప్రత్యయం కావచ్చు. అంతేకాక అదనంగా వర్ణం చేరినా అర్థసంబంధమైన మార్పు రావచ్చు. మీదు మిక్కిలి, వర్ణం లోపించినా అర్థసంబంధమైన మార్పు రావచ్చు.

ఉదా :

a + a

P a + a = అర్థంలో మార్పు యేర్పడింది.

గ్రంథస్థమైన వర్ణ విజ్ఞానాత్మకమైన అనువాదంలో ఇది కన్పించక పోవచ్చు. మిమిక్రీ చేసేవారికి ఇలాంటి అనువాదం చాలా ఉపయోగ పడుతుంది. దీన్ని సామాన్యంగా నటులు, అనుకర్తలు ప్రయత్న పూర్వకంగా అభ్యసిస్తారు.

రేఖా విజ్ఞానాత్మకానువాదం [Graphological Translation] :

మూలభాషలోని సంకేతాంశానికి లక్ష్యభాషలో సంకేతాంశాన్ని తయారుచేయటమే అంటే సమానార్థకాల్ని తయారుచేటటమే రేఖా విజ్ఞానాత్మకానువాదం అవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

SL (మూలభాష Source Language) – Coffee

TL (లక్ష్యభాష Target Language) – కాఫీ

ఇది లేఖన సంబంధమే కాని, ప్రతిలేఖన సంబంధం కాదు. సంకేతానువాదాన్ని ప్రత్యేకంగా టైప్ చేయటానికి, స్పష్టత కొరకు, ఇతర భాషల్ని రాసే వ్యక్తులు అనుకరిస్తారు.

వర్ణవిజ్ఞానానువాదం, రేఖా విజ్ఞానానువాద సమానార్థకాలు కొన్ని విశేషాల్ని తెలియజేస్తాయి. కనుక వీటిని సామాన్య అనువాద సిద్ధాంతాల్లో చేర్చాలి.

రేఖా విజ్ఞానానువాదాల్ని ప్రతిలేఖనానువాదాన్ని గ్రహించినపుడు పొరపడకూడదు. ప్రతిలేఖనమనేది చిక్కు సమస్య. ఇందులో వర్ణ విజ్ఞానాన్ని, రేఖా విజ్ఞానాన్ని మూలలక్ష్యభాషల్లో సమన్వయించాల్సి ఉంటుంది. ప్రతిలేఖనంలో మొదట మూలభాషలో రేఖా విజ్ఞాన ప్రమాణా (Units) లకి సమానమైన వర్ణవిజ్ఞాన ప్రమాణాల్ని తయారుచేసుకోవాలి. ఈ మూలభాష వర్ణవిజ్ఞాన ప్రమాణాలు లక్ష్యభాషలోని సమాన వర్ణ విజ్ఞాన ప్రమాణాలుగా అనువదింపబడతాయి. చివరగా మూలభాషలోని వర్ణవిజ్ఞాన ప్రమాణాలు లక్ష్యభాషలోని రేఖా విజ్ఞానప్రమాణాల్తో అనువదింప బడతాయి.

పదానువాదం [Lexical Translation]

ఈ అనువాద పద్ధతిలో మూలభాషలోని పదానికి లక్ష్యభాషలో సమానార్థకాలు తయారుచేయబడతాయి. ఇది అంత మంచి పద్ధతి కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

God is with them
దేవుడు ఉన్నాడు తో వాళ్ళ.

అంటే దేవుడు వాళ్ళతోపాటు ఉండటమనే అర్థంకాదు. దేవుడు దయ చూపిస్తాడని అర్థం. పదానువాదం చేస్తే అర్థం సరిగా బోధపడదు.

వ్యాకరణానువాదం [Grammatical Translation]

మూలభాషలోని వ్యాకరణాన్ననుసరించి అనువదించటం లేదా లక్ష్య భాషా వ్యాకరణాన్ని దృష్టిలో ఉంచుకొని అనువదించటం.

ఉదా :

Krishna Killed Kamsa
కృష్ణుడు చంపెను కంసుని.

కాని, తెలుగుభాషలో కర్త, కర్మ, క్రియ అనే పద్ధతిలో వాక్యముంటుంది. కాబట్టి కృష్ణుడు కంసుని చంపెను. అని అనువదించాలి. మూలభాషలోని పదక్రమాన్ని పాటిస్తే అనువాదంలో సొంపుండదు. లక్ష్య భాషా పద్ధతి ననుసరించి అనువదిస్తే స్ఫూర్తి ఉంటుంది.

శ్రేణ్యనువాదం [Rank of Translation]

అనువాదంలో మూడవ వర్గం లేక విపక్ష శ్రేణికి సంబంధించింది శ్రేణ్యనువాదం. సమానార్థకాల్ని ఏర్పరచే వ్యాకరణ ఆచార్యాధిపత్యానికి సంబంధించింది. అపరిమితానువాదం (Total Translation) లో ఏ శ్రేణిలోనైనా వ్యాకరణ ప్రమాణాలకి అనువాద సమానార్థకాల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తయారుచేయవచ్చు. సుదీర్ఘమైన విషయాన్ని అనువదించే సందర్భంలో అనువాద సమానార్థకాల శ్రేణి తరచు మారుతూ ఉంటుంది, కొన్ని సందర్భాల్లో సమానార్థకం వాక్యానికి వాక్యానికి ఉండొచ్చు. పద సమూహానికి పదసమూహానికి ఉండొచ్చు. పదానికి పదానికి సమానార్థకాలుండొచ్చు. శ్రేణి మార్పిడి అనువాదా(Rank Shift Translations)ల్ని గురించి చెప్పాల్సిన అవసరమేలేదు.

అపరిమితానువాదం చేయటానికి సాధ్యమవుతుంది. కాని, మూల భాషలోని సమానార్థకాలు ఉద్దేశ పూర్వకంగానే ఒక శ్రేణికి పరిమితమవుతాయి. దీన్నే నిబద్ధ శ్రేణ్యనువాద (Rank Bound) మని అంటారు. ఈ దృష్టితో అనువాదం శ్రేణీబద్ధమవుతుంది. ఈ శ్రేణీబద్ధం సామాన్యంగా పదశ్రేణి లేక పదాంశ శ్రేణిలో ఉండొచ్చు. అంటే సమానార్థకాలు పదానికి పదానికి, పదాంశానికి పదాంశానికి తయారుచేయబడతాయేకాని, ఉన్నత శ్రేణియైన పదసమూహం, ఉపవాక్యం వాక్య స్థాయిల్లో సమానార్థకాల్ని తయారు చేయటంలేదు. దీనికి భిన్నంగా సామాన్య అపరిమితానువాదంలో సమానార్థకాలు స్వేచ్ఛగా శ్రేణి మార్పును పొందుతాయి, ఉన్నత స్థాయి నుండి నిమ్నస్థాయికి నిమ్నస్థాయి నుండి ఉన్నతస్థాయికి మార్పు చెందుతుంటాయి. ఇటువంటి శ్రేణీపరిమాణా (Rank Scale) న్ని అనిబద్ధానువాద (Unbounded Translation) మని అంటారు.

ఉదా :

Inflation - ద్రవ్యోల్బణము

Collector - మండల కరగ్రాహి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదస్థాయిలో జరగాల్సిన అనువాదం పదసమూహ స్థాయిలో జరిగింది.

అనువాద భేదం అధిక్రమంలోని వ్యాకరణ శ్రేణికి చెందింది. సంపూర్ణానువాదం చేసేటపుడు మూలభాషలోని పదవ్యాకరణాదులకి లక్ష్య భాషలో తుల్యతకి ప్రయత్నపూర్వకంగా ఒకే శ్రేణికి చెందునట్లుగ అనువదిస్తారు. దీన్నే నియతశ్రేణి లేక నిబద్ధశ్రేణి (Rank Bound) అనువాదం అని అంటారు.

ఉదా :

Oral - మౌఖిక = పద (Word)

Black Market - నల్లబజారు } పదసమూహ (Word Group)
Text Book - పాఠ్యగ్రంథం }

He went - అతను వెళ్ళాడు = వాక్యం (Sentence)

సంపూర్ణానువాదం చేసేటపుడు మూలభాషలోని పద, వ్యాకరణాదులకి లక్ష్యభాషలో తుల్యతల్ని ఒక నియతశ్రేణికి చెందుతున్నట్లుకాక కొంచెమటునిటుగ మార్పుచేసి అనువదిస్తారు. దీన్ని కూడ నియత శ్రేణ్యనువాద (Rank Bound Translation) మని అంటారు. కాని నియతశ్రేణ్యనువాదం ఆమోద యోగ్యమైంది. కాదని పలు అనర్థాలకి హేతువని అనేకులు భావిస్తున్నారు. పై ఉదాహరణలు మూడు స్థాయిల్లో అంటే పద, పదసమూహ, వాక్య స్థాయిల్లో అనువదింపబడ్డాయి.

స్వతంత్రానువాదం ఎప్పుడు అనియత శ్రేణ్యనువాదంగానే ఉంటుంది పదపదానువాదాన్నే నియత శ్రేణ్యనువాదమని అంటారు. క్రింది ఉదాహరణలవల్ల అనువాదంలో ఉండే భేదం స్పష్టమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూల గ్రంథభాషలో (S. L. Text)

"It is raining cats and dogs"

పదానువాదం : నియత శ్రేణ్యనువాదం! లక్ష్యభాషా గ్రంథం (T. L. Text) లో "ఇప్పుడు వర్షం కురియుచున్న పిల్లలు మరియు కుక్కలు"

శబ్ద క్రమానువాదం : ఇప్పుడు పిల్లలు కుక్కలవలె వర్షం కురియుచున్నది.

స్వతంత్రానువాదం : అనియత శ్రేణ్యనువాదం.

"కుండపోతగ వర్షం కురుస్తుంది."

శ్రేణిని బట్టి అనువాదాలు మూడు రకాలు :

1. స్వేచ్ఛానువాదం [Free Translation]

అనువాదకుడు మూలభాషలోని గ్రంథాన్ని చదివి దాని భావం చెడకుండా స్వతంత్రించి అంటే వర్ణ, సాంకేతిక, పద, వ్యాకరణాల్ని తన భాషకి తగినట్లుగా అనువదించటం స్వేచ్ఛానువాదమవుతుంది.

2. స్వతంత్రా స్వతంత్రానువాదం [Literal Translation]

మూల విషయంతోపాటు భావాన్ని కూడ అనుసరిస్తూ మూలభావాలకి తగిన భాషలో భావాన్ని చేకూర్చటం. ఇక్కడ అనువాదకుడు మూలానికి కొంత విధేయత, అవిధేయత ప్రకటిస్తూ ఉంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. పదపదానువాదం [Word for Word Translation]

ఈ పద్ధతిలో అనువాదకుడు మూల విషయాన్ని, భావాన్ని గ్రహించి ప్రతి పదానికి సమానార్థకాలు ఇస్తాడు దీన్ని అస్వతంత్రానువాద పద్ధతి అని కూడ అంటారు.

నియత శ్రేణ్యనువాదం (Rank Bound) లో ఒకే స్థాయి (level) కి చెందిన అనువాదం ఉంటుంది. కేవలం పదానికి లేక వ్యాకరణానికి సంబంధించిన అనువాదాన్నే నిబద్ధశ్రేణి లేక నియతశ్రేణ్యను వాదమంటారు. నియత శ్రేణ్యనువాదం పరిమితానువాదం (Restricted Translation) క్రిందకి వస్తుంది.

స్వతంత్రానువాదం, స్వతంత్రా స్వతంత్రానువాదం, అనియతము లేక అనిబద్ధము అగు శ్రేణ్యనువాదంకి చెందుతుంది. పదపదానువాదం నియత శ్రేణ్యనువాదానికి చెందుతుంది.

మూలభాషా గ్రంథం (S. L Text) : ఆంగ్లంలో

It's raining cats and dogs

లక్ష్యభాషాగ్రంథం (T. L. Text) : రష్యన్ ఆంగ్లం నుండి రష్యన్ భాషలోకి అనువదించేటపుడు క్రింది విధమైన వాక్యనిర్మాణంలో తయారవుతుంది.

పదపదానువాదం (Word for Word Translation)

I| est Pleuvant des chatset chiens

స్వతంత్రా స్వతంత్రానువాదం (Literal Translation)

I| plent des chats et des chiens

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వతంత్రానువాదం (Free Translation)

I | pleut a verse

మొదటి వాక్యం పదపదానువాదానికి రెండో వాక్యం పదసమూహాను వాదానికి, మూడో వాక్యం ఉపవాక్యానువాదానికి స్వతంత్రానువాదంలో మూలభాషా పాఠ్యగ్రంథంలోకి ప్రమాణాలు మార్పు చెందుతాయి. రష్యన్ భాష నుండి ఆంగ్లంలోకి అనువాదం చేసేటపుడు క్రింది విధమైన మార్పులు వాక్య నిర్మాణంలో ఏర్పడతాయి. మూల భాషా గ్రంథం ((S. L Text) : రష్యన్ Bog's n'i m'i ! లక్ష్య భాషా గ్రంథం (T. L. Text) : ఆంగ్లం :

(1) God with them (Word for Word Translation)
(2) God is with them (Literal Translation)
(3) Never Mind about them (Free Translation)

పై ఉదాహరణల్ని బట్టి ఒక భాష నుండి మరొక భాషలోకి అను వదించేటపుడు మూలభాషలోని భాషా నిర్మాణ విధానమే యథాతథంగా అనువదింపబడక లక్ష్యభాషా లక్షణానుసారంగా అనువదింపబడుతుందని తేలింది. మూలభాషా లక్షణం ప్రకారం అనువదిస్తే మూలభాష వాక్యం లోని భావం లక్ష్యభాషలోకి వచ్చేటప్పటికి అర్థంలో మార్పు సంభవిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. అనువాద సమానార్థకాలు

అనువాదంలో సమానార్థకాలు ముఖ్య స్థానాన్ని కలిగి ఉంటాయి. ఈ సమానార్థకాలు రెండు విధాలు.

(1) అనువాద విషయిక సమానార్థకం (Textual Equivalent) ఇది "కచ్చితమైన సమానార్థకం" (Accurate equivalent)

(2) సంప్రదాయ/నియమబద్ధ సమానార్థకం (Formal Equivalent) ఇది రమారమి సమానార్థకం (Approximate equivalent) అవుతుండేగాని కచ్చితమైన సమానార్థకం కాదు.

(Formal = Natural స్వతస్సిద్ధమైన, informal = కృతకం)

ఇందులో మొదటిది స్వతస్సిద్ధమైన సమానార్థకం. రెండోది కృత్రిమ సమానార్థకం. మూలభాషలోని వాక్యానికి లక్ష్యభాషలో సమానార్థకం. అనువాద విషయిక సమానార్థకానికి ఉదాహరణ :

```
                   French S. L. II
SL I English  <         ↓
                   German
```

SL I = Primary Source - ప్రథమాకరం

SL II = Secondary Source - ద్వితీయాకరం

పై ఉదాహరణని బట్టి ఒక విషయాన్ని ఆంగ్లం నుండి ఫ్రెంచ్ భాషలోకి అనువదిస్తే అది కచ్చితమైన అనువాద (accurate equi-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

valent) మవుతుంది. కాని, ఆంగ్లం నుండి ఫ్రెంచ్ భాషలోకి అను వదించిన విషయాన్ని మరల దాన్ని (అంటే ఫ్రెంచి నుండి) జర్మన్ భాషలోకి అనువదిస్తే అందు వ్యాకరణపు విలువలు తగ్గవచ్చు. అప్పుడది రమారమి అనువాద (approximate translation) మవుతుందేగాని, కచ్చితమైన అనువాదం (accurate translation) కాదు.

అనువాద సమానార్థకాన్ని catford ఈ విధంగా నిర్వచించాడు.

A textual translation equivalent is thus —

"That portion of a TL Text which is changed when, and only when, a given portion of the SL text is changed" — (P. 28)

(మూలభాషలోని అనువాద విషయం మారినప్పుడే లక్ష్యభాషలోని అనువాద విషయం మారటమే అనువాద విషయిక సమానార్థకమవుతుంది.

SL = That is a book

TL } అది ఒక పుస్తకం
అది పుస్తకం

పై అనువాదంలో నిర్మాణక్రమం ఒకే విధంగా లేదు. మూల భాషలోని నిర్మాణక్రమంలాగే లక్ష్యభాషలో ఉంటుందనుకోవటం పొర పాటు. పై అనువాదంలో మూలభాషా విషయానికి లక్ష్యభాషానికి విష యానికి భేదం కన్పిస్తుంది. ఎందుకంటే ఇక్కడ భావమే అనువదింప బడుతుంది. అందువల్ల నిర్మాణక్రమం మారింది. పదపదానువాదంలో నిర్మాణక్రమం మారదు గాని, భావం దెబ్బ తినటానికి ఎక్కువ అవకాశ ముంది. పదపదానువాదంలో పై ఆంగ్లవాక్యానికి తెలుగులో "అది ఉన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక పుస్తకం" అని సమానార్థకాన్ని తయారు చేయటం జరుగుతుంది. దీన్నే ఆంగ్లంలో word for word translation లేక Lexical translation అని అంటారు.

My son is six - ఆంగ్లం

Mon fils a six ans - ఫ్రెంచ్

నా కుమారునికి ఆరేళ్ళు - తెలుగు

పై ఆంగ్ల వాక్యానికి పూర్తిగాకాక, కొంత భాగాన్ని మాత్రం అనువదింపవచ్చు ఉదా : Mon fils వరకు అనువదింపవచ్చు.

My Son
↓
Mon fils

మూలభాషా గ్రంథం I : (S.L.Text I)

ఆంగ్లం :

The woman came out of the house

లక్ష్యభాషా గ్రంథం : (T.L Text I)

రష్యన్ :

v vv v
zenscina vysla iz domu

తెలుగు : ఇంటి నుండి బయటికి వచ్చిన స్త్రీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్లంలో నిశ్చిత, అనిశ్చిత ఉపపదా (definite and indefinite articles) లున్నాయి. కాని రష్యన్‌లో లేవు. పైవాక్యాల అనువాదంలో వ్యాకరణ సంబంధమైన (grammatical change) కన్పిస్తుంది. పై వాక్యాల పదక్రమంలోని మార్పు రష్యన్ తెలుగు భాషల్లో అర్థభేదాన్ని కలిగిస్తుంది.

ఆంగ్లం = The in (N) at | S | = రష్యన్ /$\overrightarrow{SPA}$/

ఆంగ్లం = a in (N) at | S | = రష్యన్ /$\overleftarrow{SPA}$/

(⟵ ఈ గుర్తు Rewritten as అనేందుకు సూచనగా ఉపయోగింపబడుతుంది.)

ఆంగ్లంలో ఉన్నంత పదక్రమ నియతి (Linear structure) తెలుగులో లేదు. అనువాదం చేసేటపుడు వ్యాకరణ నియమాల్ని తెలుసుకోవటం అవసరం.

మూలాంగ్లం భాషా గ్రంథం :

My father was a doctor

లక్ష్యభాషా గ్రంథం ఫ్రెంచ్ :

Mon Pere etait docteur

తెలుగు : మా నాన్న డాక్టరుగా నుండిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రష్యన్ :

Otets U men'a byl doktor

ఇట మూలాంగ్ల భాషా గ్రంథంలోని 'a' అనే అనిశ్చిత ఉపపదం ఫ్రెంచ్, తెలుగు భాషల్లో సమానార్థక ఉపపదాలున్నప్పటికి అనువదింపబడలేదు. కొన్ని సందర్భాలో అన్ని పదాల్ని అనువదింపక కొన్ని పదాల్ని మాత్రం అనువదింపవచ్చు. కాని, రష్యన్ భాషలో అసలు ఉపపదాలు లేకపోవటంచేత ఆంగ్లంలో 'a' అనే ఉపపదం అనువదింపబడలేదు. ఈ విధంగా కొన్ని పదాల్ని అనువదింపకపోవటాన్ని శూన్య సమానార్థకా (Nil or Zero equivalent) అని అంటారు.

This is a book

ఇది (ఒక) పుస్తకము (గ ఉన్నది)

ఇక్కడ 'a' అనే సంఖ్యా వాచక గుణవాచకం లక్ష్యభాషలో అనువదింపబడలేదు. is అనే క్రియ కూడ అనువదింపబడలేదు. కాబట్టి కొన్ని సందర్భాలలో పదాలకి సమానార్థకాల్ని తయారుచేయకపోయినా అర్థం మారదు. దీనికి కారణం ఆయా భాషల నిర్మాణ విధానం.

మూలభాషలోని వాక్యాల్ని లక్ష్యభాషలోని ఐదారుసార్లు అనువదించటం జరిగితే అన్ని సందర్భాల్లోను సమానార్థకాలు సమంగా ఉండకపోవచ్చు.

ఉదా :

My father is a doctor అనే వాక్యాన్ని తెలుగులో నా తండ్రి డాక్టరని, నా తండ్రి ఒక డాక్టరని, నా తండ్రి ఒక డాక్టరుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నారని అనువదించటం జరుగుతుంది. ఇందులో My అనే ఆంగ్ల పదానికి "నా" అని అనువదించటం జరిగింది. కాని, ఇది వ్యవహారానికి అందులో పై వ్యాకానికి అసలు పొసగటం లేదు. కృత్రిమంగా ఉంది. కాబట్టి "నా" తండ్రి డాక్టరని చెప్పితే బాగుంటుంది. ఇది వ్యావహారిక రీత్యా సమంజసమైందే. లక్ష్యభాషలోని పై మూడు వాక్యాల్ని మూల భాషలోని ఒక వాక్యానికి అనువాద రూపాలవుతాయి. అంటే మూల భాష లోని ప్రతి పదానికి లక్ష్యభాషలో సమానార్థకాల్ని చెప్పటం జరగదని భావించాలి.

అనువాదంలో నూటికి నూరుపాళ్ళు సమానార్థకాలు రావడమనేది సకృత్తు (rarely) గా జరుగుతుంది.

Forwarded free of cost with the compliments of the Department of Education Govt of India. New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. పరివర్తన

ముందు అధ్యాయాల్లో చెప్పినట్టుగా సామాన్య అనువాదాల్లో లక్ష్య భాషా te t (అనువాదార్థం నిర్దేశింపబడ్డ విషయం) లక్ష్యభాష అర్థాన్ని కలిగి ఉంటుంది. అంటే లక్ష్యభాషలో అంశాల విలువలు లక్ష్యభాషా నిర్మాణ (Formal), సందర్భ (Contextual), సంబంధాల్ని కలిగి ఉంటాయి. నిర్మాణ లేక సందర్భ సంబంధాలవల్ల ఏర్పడ్డ మూల భాషా విలువలు లక్ష్యభాషలోకి పరివర్తింపబడవు.

కాని, కొన్ని సందర్భాల్లో లక్ష్యభాషలోని text (అనువాదార్థం ఉద్దేశింపబడ్డ విషయం)కు సంబంధించిన కొన్ని భాగాలకు మూలభాషలోని అర్థాన్ని చెప్పటానికి వీలవుతుంది. ఈ పద్ధతే అనువాద సిద్ధాంతాల్లో "పరివర్తన" అని వ్యవహరింపబడుతుంది. పదజాలంపై 'Language' అనే పత్రికలో వ్రాయబడ్డ వ్యాసంలో నిర్మాణ, సందర్భ సంబంధార్థాల పరివర్తనానికి సంబంధించి మంచి ఉదాహరణలున్నాయి.

ఉదాహరణకు ఆంగ్ల భాషలోని Red _ ఎరుపు; Orange _ ఎరుపు కలిసిన పచ్చదనం; Yellow - పసుపు రంగు; Green _ పచ్చ రంగు; Blue _ నీలిరంగు (నీలం), Purple - ఊదా రంగు; అనే ఆరు వర్ణసంబంధ ఆంగ్ల పదజాలానికి నవాహో భాషలో _

fico and doot | i'z

అనే రెండు పదాలు సమానార్థకాలు తత్ఫలితంగా నవాహో భాష లోని పదాల అర్థాలు ఆంగ్లభాషలోని పదజాల అర్థాల కంటే భిన్నంగా ఉండాలి. నవాహో భాషలోని రెండు పదాలకు ఇచ్చిన అర్థాలు, ఆంగ్ల భాషా పదాల అర్థాల కంటే భిన్నంగా ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద నిమిత్తం ఈ వ్యాసకర్తలు రంగులకు సంబంధించిన రెండు క్రొత్త ఆంగ్ల పదాల్ని సృష్టించారు.

yoo ('yellow - or - orange') అనేది నవాహో భాషలోని fico కి సమానార్థకంగాను, అలాగే bogop ('blue - or - green-or purple') అనేది నవాహో భాషలోని doot | 'iz కి సమానార్థకంగాను సృష్టింపబడ్డాయి. క్రింది ఉదాహరణల్లో పదానువాద సమార్థకాల్ని కోటేషన్స్ (" ") లో ఇవ్వటం జరిగింది. ఎందుకంటె ఇక్కడ అనువాదాన్ని గురించికాక, పరివర్తనను గురించి చెప్పటం జరిగింది. ఈ ఉదాహరణలు 'Lander et al' చే ఇవ్వబడ్డాయి.

ఉదా :

(i) c'ilbit' aa? nahalo' dootl'iz :
'It is bogop Like a plant leaf'

(ii) Ko's nahalo' dootl'iz :
'It is bogop like the sky'

(iii) ce'dide'e'h nahalo' dootl'iz :
It is bogop Like "purple - four - o' clock"
(a flower)

doot | 'iz అనేది పచ్చ, నీలం, ఊదా రంగులకు సమానార్థకమని పై వివరణవల్ల తేలింది. సమానార్థకాలు తెలుగు పదాలు. అలాగే green, blue, purple అనే ఆంగ్ల వర్ణపదజాలానికి doot | 'iz అనేది మూలార్థంలా ఉంది. ఆంగ్ల పదసమితి భాగం నుండి ఈ ఆంగ్ల వర్ణ పదా (Colour terms) లు నిర్మాణార్థాలతో ఉత్పన్నమయ్యాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే ఈ పదసమితి నుండేగాక, సందర్భార్థాలు కలవి అవుతాయి. ఈ ఆంగ్ల పదాల స్థానే bogop వాడబడింది. bogop అనేది వర్ణ నిర్మాణాత్మకం (Phonologically) గా, సంకేత నిర్మాణాత్మకం, (Graphologically) గా ఆంగ్ల పదమవుతుంది. కాని, నిర్మాణాత్మక. సందర్భార్థకాలు నవాహో భాషలోని పదసమితి నుండి ఉత్పన్నమయ్యాయి, యథార్థానికి bogop అనేది నవాహో భాషా పదమైన doot | 'iz కు ఆంగ్ల వర్ణ నిర్మాణాత్మక, సంకేత నిర్మాణాత్మక ద్యోతకంగా సంభవించింది.

ఈ పరివర్తన అనేది కొన్ని సందర్భాల్లో వ్యాకరణ స్థాయిలో కూడా జరుగుతుంది. వ్యాకరణ పరివర్తనమంటే మూలభాషా వ్యాకరణాంశాల్ని లక్ష్యభాషలో చెప్పేటప్పుడు లక్ష్యభాషా వ్యాకరణ, పద్ధతిని గాని, నిర్మాణాన్ని గాని, అనుసరించక మూలభాషా వ్యాకరణ పద్ధతిని లేదా నిర్మాణాన్ని అనుసరించి లక్ష్యభాషలోకి పరివర్తనం చేయటం.

ఉదాహరణగా ఇండోనేషియా సర్వనామాల్ని తీసుకోండి వైకల్పిక బహువచనా (Optinal Plurals) లు, కొన్ని నామవాచకాలు అనువాదం ప్రకారం ఆంగ్ల సర్వనామాలకి అనువాద సమానార్థకాలుగా పని చేస్తున్నాయి.

ఉదా :

tuan, njonja ⟶ Sandara (brother) బాహస ఇండోనేషియా నవపదాల సర్వనామ పద్ధతిని కలిగి ఉంది. ఆంగ్లం సప్తపద పద్ధతిని కలిగి ఉంది. ఆంగ్లంలోని సప్తపద వ్యవస్థకి వ్యతిరేకంగా బాహస ఇండోనేషియా నవపద పద్ధతిని కలిగి ఉంది. ఈ రెండు పద్ధతులు, వేరువేరు నిర్మాణార్థాన్ని కలిగి ఉన్నాయి. అలాగే వేరువేరు సందర్భార్థాల్ని కలిగి ఉన్నాయి. ఈ భేదం క్రింది రేఖాచిత్రం (diagram) సహాయంతో తెలుసుకోవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Indonesian Singular	Indonesian Plural			English Singular	English Plural
aku / saja	(ex) Kami	(in) Kita	1	I	We
engkau	Kamu		2	you	
ia / beliau	mereka		3	he / she / it	they

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ద్విమార్గానుసార రేఖాచిత్రం అనువాద సమానార్థకాల్ని సూచిస్తుంది.

ఉదా :

aku + Saja = I
Kami + Kita = We etc.,

ఈ పద్ధతివల్ల ఉత్పన్నమైన విలువలు లేక అర్థాలు, నిర్మాణాత్మక, సందర్భాత్మక పదాలు భిన్నార్థాల్ని కలిగి ఉన్నాయి. ఉదాహరణకు ఇండొనేషియా ఆంగ్లభాషలో లేని ద్విముఖత్వాన్ని కలిగి ఉండడం.

అస్మదర్థక / సంసక్త (exclusive / inclusive)
—(Kami / Kita)

సుస్పష్ట / అస్పష్ట (familiar / non familiar)
— (aku'/ Saja; engkam'/ Kamu; ia / beliau.

ఈ ఉదాహరణలో అస్పష్ట (non familiar) అనే పదానికి beliau అనే సమానార్థకం గౌరవార్థమని స్పష్టమవుతుంది). ఆంగ్ల భాషలో లింగ వివక్ష ఉంది (he / she/ it). ఇండొనేషియా లింగ వివక్ష లేదు. it, they అనే ఆంగ్ల సర్వనామాలు అవరోహణ (Down words) ఇండొనేషియా భాషలో నిర్మాణాత్మక - సందర్భాత్మకమైన పరిధికి అతీతమైనవని గ్రహించాలి. ఈ చిత్రం ఉజ్ఞాయింపు సూచనల్ని ఇస్తుంది. అదే విధంగా ఆంగ్ల భాషలోని సమానార్థకాలలో ఏ ఒక్కటి కూడా ఇండొనేషియన్ సమానార్థకాల్ని ఇవ్వడం లేదు.

కానీ, ఏదో విధంగా కృతకాంగ్ల పరివర్తన సమానార్థక, సమితిని సృష్టించవచ్చు. అంటే, ఇండొనేషియాలోని పదాలకి నిర్మాణాత్మక,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సందర్భాత్మకార్థాలో ఆంగ్లభాషలో సమానార్థకాల్ని తయారుచేయవచ్చు. దీన్ని అనేక పద్ధతులలో చేయవచ్చు.

ఆంగ్లంలో thou అనేది eugkau అనేదానికి పరివర్తన సమానార్థకం. ఆంగ్ల పదాలకి విశేష చిహ్నాలు లేదా సంఖ్యలు. స్మరణాత్మకంగా ఎన్నుకొన్న అక్షరాలు, రేఖా నిర్మాణాత్మకంగా మార్పులు కలిగించి ఉపయోగించటం జరుగుతుంది.

ఉదా :

— h పూజ్యార్థక (non familiar or honourific)
— e అస్మదర్థక (exclusive)
— i సంసక్త (inclusive)

సరిగ్గా ఇండోనేషియా సర్వనామాలకు ఉన్నటువంటి అర్థాలకు తగినట్లుగా కృతకాంగ్ల సర్వనామాల్ని తయారుచేయవచ్చు.

I Ih	Wee	Wei
you	youh	
he heh	They	

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యథార్థానికి పై పదాలు నిర్మాణాత్మకంగాను, సందర్భాత్మకంగాను ఇండోనేషియన్ సర్వనామాలు. కాని, ఇవి ఆంగ్ల రేఖా నిర్మాణాత్మక ద్యోతకాల్తో సరిపోలుతున్నాయి. ఇవి ఉన్నత పరిధిలో రేఖానిర్మాణాత్మక అనువాద సమానార్థకాల ద్యోతకాల నుండి వచ్చాయి. ఇండోనేషియన్ లోని విషయాన్ని ఆంగ్లంలోకి అనువదించే సందర్భంలో పరివర్తన సమానార్థకాల్ని పొందుపరచవచ్చు. ఆంగ్లభాషాభ్యాసకులకు ఇండోనేషియన్ భాషను నేర్పేటప్పుడు ఇండోనేషియా సర్వనామాల్ని గురించి చెప్పటం అవసరం. దీన్ని ఉద్దేశించి అనువాదం పదశ్రేణి (Word Rank) లో, నియతశ్రేణి (Rank Bound) లో చేయబడుతుంది. యథాతథానువాద సమానర్థకాలు ఆంగ్లార్థాల్తో సర్వనామాలకు తప్ప మిగిలిన వాని కన్నింటికి అన్ని అనువాదాలలో ఉపయోగింపబడతాయి

పరివర్తన నిత్యజీవితంలో సర్వ సామాన్యమైంది కాదు. మొదట చూడగానే అనువాదకుడు మూలభాషా పదాల్ని లక్ష్యభాషా విషయంలో పొందుపరచినట్లు అనిపిస్తుంది అయినా మూలభాషా పదస్థాయి ఈ సందర్భాల్లో పూర్తిగ మూల భాషార్థాన్ని ప్రతిబింబింప చేయటంలేదు. అందువల్ల పరివర్తన సిద్ధాంతాలలో ప్రయోగాత్మకంగా పరిశీలింపదగిన విషయం. ఇండోనేషియన్‌లోని విషయాన్ని ఆంగ్లంలోకి అనువదించే సందర్భంలో పరివర్తన సమానార్థకాల్ని పొందుపరచవచ్చు.

ఉదా :

ఫిన్నిష్ నవలలోని —

Meneu Saunaan అనే వాక్యం ఆంగ్లంలోకి

I'am going to the sauna అని భాషాంతరీకరింపబడింది. ఇక్కడ 'sauna' అనే మూలభాషా పదం లక్ష్యభాషలోని పూర్తిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరివర్తింపబడింది. కానీ, ఫిన్నిష్ భాషార్థంలో గ్రహింపబడిందా? అని అంటే మామూలు వ్యాకరణార్థం అనువదింపబడలేదని చెప్పాలి. ఆ పదం యొక్క నిర్మాణార్థంగాని, సందర్భార్థంగాని అనువర్తింపబడలేదు. ఫిన్నిష్ భాష తెలిసిన అనువాదకుడు ఈ అనువాదం ఫిన్నిష్ అర్థాన్ని కలిగి ఉందని భావిస్తాడు. ఆంగ్ల పాఠకునికి ఈ పదార్థ సందర్భానికి సంబంధించినదనే విషయం ఇది అన్యదేశమనే విషయం ఫిన్నిష్ సంస్కృతిని పోల్చినపుడు తెలుస్తుంది. సందర్భార్థాన్ని క్రింది అనువాద విషయం తెలియచేస్తుంది. 'Turkish Bath' - ఇది పదసమితుల్లో రూపాన్ని కలిగిన అన్యదేశ పదమని తెలుస్తుంది.

ఉదా :

bath, steam bath, Turkish bath, public bath etc., ఇందుకు మంచి ఉదాహరణ 'sputnik' అనే పదం. అక్టోబరు 1957 లో మొట్టమొదట ఇది ఆంగ్లంలోకి పరివర్తింపబడిన పదం. సహగ్రంథాల (Co-Texts) కు (Russian) కృత్రిమ ఉపగ్రహం (Artificial Satellite) అనే అర్థం. వేరే అర్థం లేదు. రష్యన్‌లో sputnik అనే నైఘంటుక పదం సంఖ్యా పదసమితుల్లో ఒక భాగం.

ఉన్నత పరిధిలో చేయబడ్డ సరియైన ఆంగ్ల పరివర్తన సమానార్థకాలకి ఉదాహరణలు.

fellow traveller (traveller, way farer, companion........etc.,)
Companion (guide to, hand book, introduction)
Satellite (plant, earth, moon ....etc)
(artificial) Satellite (space-ship, rocket........... etc.,)

ఎలాగైతేనేమి, ఆంగ్లంలో కూడా పరివర్తన ప్రవేశించింది. చివరి నైఘంటుక పద సమితిలో మాత్రమే సరైన సందర్భార్థంలో నిలిచింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటే 'sputnik' అనేది ఆంగ్ల నిర్మాణాత్మక, సందర్భాత్మకార్థాన్ని కలిగి ఉంది. నేటివరకు రష్యన్ 'sputnik' కు ఈ ఆంగ్ల సందర్భాత్మకార్థం పూర్తి పరివర్తనార్థంకాక పాక్షిక పరివర్తనార్థాన్ని కలిగుందని చెప్పాలి. 'sputnik' అనే పద విషయంలో నాలుగు భిన్న విధానాలున్నాయి

1. నైఘంటుక (పాక్షిక) పరివర్తనం (**Lexical [Partial] Transference**)

2. వ్యాకరణానువాదం (**Grammatical Translation**) :

'sputnik' అనే రష్యన్ నామవాచక పద తరగతి ద్యోతకం. ఈ నామవాచకం సమానార్థక ద్యోతకమైన 'sputnik' కి ప్రతినిధిగ ఆంగ్ల పద తరగతి నామవాచకంగానే పరివర్తింపబడింది.

3. వర్ణనిర్మాణాత్మకానువాదం (**Phonological Translation**) :

రష్యన్ వర్ణ నిర్మాణాత్మక రూపం /sputn'ik/
ఆంగ్ల వర్ణ నిర్మాణాత్మక రూపం /sputnk/ or

spu^{u}tnik/ లేక రేఖా నిర్మాణాత్మక /SPdtnik/, సమానార్థకంగా పరివర్తింపబడింది

4. రేఖా నిర్మాణాత్మకానువాదం (**Graphological Translation**):

రష్యన్ రూపమైన 'Cnymttuk' ఆంగ్ల రేఖా నిర్మాణాత్మక అనువాద సమానార్థకమైన 'Cnymhuk' చే కాక 'sputnik' అనే ప్రతిలేఖన సమానార్థకంచే పరివర్తింపబడింది.

పిండితార్థం :- పరివర్తన అనేది లక్ష్యభాషా వర్ణ నిర్మాణాత్మక, రేఖా నిర్మాణాత్మక, రూపాన్ని కలిగి ఉన్నా, మూలభాషా సందర్భార్థాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగి ఉంటుంది ఇలా మాతృభాషేతర - భాషితులలోనే జరుగుతుంది. రష్యన్‌లో —

'My foot hurts' అనే అర్థం గల భాషా భాగానికి,

'My leg hurts' అనేది సరైన ఆంగ్ల ద్యోతకం.

కాని, ఆంగ్లంలోకి రష్యన్ 'noga' అనే సందర్భార్థమే పరివర్తింపబడుతుంది. భారతీయ ఆంగ్లంలో నిజానికి అనువాద సందర్భాలు కాని చోట్ల ఇటువంటి పరివర్తన ఏర్పడుతుంది. ఉదాహరణకు,

(1) భారతీయులచే భారతదేశాన్ని గూర్చి రాసిన ఆంగ్ల నవలలోని 'Sarkar' అనే హిందీ పదానికి 'Government' అనే పదం ఆంగ్లంలో సమానార్థకం. హిందీలో 'sarkar' అంటే ప్రభుత్వ సంస్థేకాక, ప్రభుత్వాన్ని నడిపించే మనిషి కూడా.

(2) బెంగాలీ 'phul - shajja' కు 'nuPital bed' అని ఆంగ్లార్థం. 'phul shajja' అనే బెంగాలీ పదానికి ఆంగ్లంలో 'nuPital bed' అనికాక 'flower bed' అనే ఆంగ్ల సమానార్థకాన్ని ఇచ్చారు, ఒక బెంగాలీ నవలా రచయిత.

(3) 'Brother' అనే ఆంగ్ల పదానికి హిందీలో 'bhai' అనేది సమానార్థకంగా ఉపయోగింపబడుతోంది. రెండు భాషల్లో పదాలు బంధు వాచకాలే, సంబోధనా పదాలే.

ఒక భాష నుండి మరో భాషలోకి పరిమిత విధానంలో పరివర్త నార్థాన్ని పరివర్తించటానికి వీలవుతుంది. పరివర్తన అనేది ఇపుడు అనువాదానికి భిన్నమైందని తెలుస్తుంది. అనువాదంలో లక్ష్యభాషార్థాలు మూలభాషార్థాలకి ప్రత్యామ్నాయం (substitution) మాత్రమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరివర్తన అంటే మూలభాషా పదాలు లక్ష్యభాషలో పాదుకొని పోవటం.

ఏ అనువాద సిద్ధాంతమైనా ఈ రెండు విధానాలు (పరివర్తనం, అనువాదం) వ్యత్యస్తాలైనవనే సిద్ధాంతీకరిస్తాయి

పై ఉదాహరణలవల్ల ఒక భాషలోని పద అర్థాన్ని మరో భాషలోకి పరిమితార్థంలో మాత్రమే అనువర్తింప వీలవుతుందని, ఇది మామూలుగా వ్యవహర్తలు భావించే అనువాదం కాదని స్పష్టమవుతుంది. అనువాదంలో మూలభాషలోని అర్థాలకు లక్ష్యభాషలోని అర్థాలు ప్రత్యామ్నాయాలు అవుతాయి గాని, మూలభాషలోని అర్థాల్ని లక్ష్య భాషలోకి పరివర్తించటంకాదు. పరివర్తనలో మూలభాషలోని అర్థాలు లక్ష్యభాషలో నాటుకుపోతాయి. ఏ అనువాద సిద్ధాంతంలోనైనా ఈ రెండు పద్ధతుల్ని స్పష్టంగా గుర్తించటం అవసరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ఆధునిక అనువాదాలు అందలి రకాలు

ఆధునిక యుగంలో విషయ సేకరణ కొరకు, ప్రచురణార్థం అనువాదాలు చేయబడుతున్నాయి. విషయ సేకరణ కొరకు చేసే అనువాదాలు శీఘ్రకాలంలోనే స్పష్టంగా అనుసదింపబడుతున్నాయి. ఇది విషయ సేకరణ కొరకు చేయబడే అనువాదం కనుక, దీనిలో సాహిత్య వైశిష్ట్య ప్రదర్శనకి అవకాశం లేదు. ప్రచురణార్థమై అనువదింపబడే వాటికి ప్రచురణార్థానువాదాలని అంటారు. వీటిల్లో సాహిత్య వైశిష్ట్య ప్రదర్శనకే ప్రథమ స్థానం. విషయ, సేకరణ కొరకు కాని, ప్రచురణ కొరకు కాని చేయబడే అనువాదాలు ముఖ్యంగా భాషాంతరీకరణా లేక వ్యాఖ్యానాల్లో అయి వుంటాయి. భాషాంతరీకరణాలు లిఖిత రూపాల్లో కాని, వాగ్రూపాలు కాని కావచ్చు. కొన్ని అనువాద గ్రంథాలు పండితులకి మాత్రమే పరిమితం. అట్టి గ్రంథాల్ని వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్యానాల్తో పండితేతరులక్కి అందిస్తుంటారు. వ్యాఖ్యాతల ప్రథమ కర్తవ్యం కూడా ఇదే. ఆధునిక యుగంలో బయలుదేరిన అనువాదాలు ఎనిమిది రకాలు అవి :

(1) లిప్యంతరీకరణం (Transcription)

(2) ప్రతి లేఖనం (Transliteration)

(3) ఆదానాలు (Borrowings)

(4) శబ్దక్రియానువాదం ((Literal Translation)

(5) విపర్యయం (Transposition)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(6) స్వరభేదం (Modulation)

(7) అనుకూలనం (Adaptation)

(8) యంత్రానువాదం (Machine Translation)

(1) లిప్యంతరీకరణం **(Transcription)** :

మూల భాషలోని ధ్వన్యాదుల్ని లక్ష్యభాషలోకి అనువదించటాన్ని లిప్యంతరణం అని అంటారు. ఇది తమిళ భాషకి వర్తించదు. ఎందుకంటే ఆ బాషలో ఇతర భాషల్తో సరితూగే ధ్వనులు చాలా వరకు లేవు. భారత దేశ భాషల్లో ధ్వని తారతమ్యతని బట్టి నాదాలు (voiced sounds); శ్వాసాలు (voice less sounds); మహాప్రాణాలు (aspirated sounds) స్పర్శాలు (stops) మున్నగునవి ఒక భాష నుండి మరో భాషలోకి అనువదించటానికి అనుకూలంగా వున్నాయి. ఇంచు మించు మన దేశ భాషా లిపులన్నీ బ్రాహ్మీలిపి నుండి వచ్చినవే. అయినా ధ్వని విధేయగుణంలో అత్యంత బేదాన్ని కలిగున్నాయి. భారతదేశంలోని వివిధ భాషలు భిన్న వర్ణాల్ని కలిగున్నాయి.

(2) ప్రతిలేఖనం **(Transliteration)** :

ఒక భాషలోని అక్షరక్రమాన్ని మరో భాషలోని అక్షరక్రమంతో రాయటాన్నే ప్రతిలేఖనమని అంటారు. ఒక భాషలోని గ్రంథస్థ విషయాన్నే కాక ధ్వనుల్ని కూడా యథాతథంగా అనువదించటం ఇందులోని ముఖ్య విశేషం. ఒకే భాషా కుటుంబానికి చెందిన భిన్న భాషల్లో ఈ ప్రతిలేఖనావసరమంతగా ఉండదు. కాని, స్పష్టత కోసం ప్రతి లేఖనాన్ని ఒకే భాషా కుటుంబానికి చెందిన భిన్న భాషల్లో ఉపయోగిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :- Office - ఆఫీసు
↓ ↓
ఆంగ్లం తెలుగు

(3) ఆదానాలు (Borrowings) :

ఒక భాష నుండి మరో భాషా పదజాలాన్ని గ్రహించటం పదాదాన మనబడుతుంది. ప్రారంభదశలో అనువాదంలో ఆదాయ పద్ధతి అధికంగా ఉండేది. సామాన్యంగా ఆదానాలు మూల భాషలోని పదాలకి సమానమైన పదాలు లక్ష్యభాషలో లేనపుడు గ్రహింపబడతాయి. ఆదానాలు నిర్మాణ, భావ పదాదుల్లో ఏదయినా కావచ్చు, ఆగతానువాద (Loan Translation) పదాల్ని సృష్టించుకొన్న భాష ముందు ఆ పదాల్ని ఆదానాలుగనే గ్రహిస్తుంది. పిమ్మట కొంత కాలానికి అనువాదకులు ఆ పదాలకి ఆగతానువాదాల్ని కల్పిస్తారు. మూల భాషలోని భావాల్ని సూటిగా స్పష్టంగా లక్ష్య భాషలో వ్యక్తీకరించటానికి అనువాదకుడు ఆగతానువాదాల్ని మూలభాషా పదాలకి సన్నిహితంగా ఉండేట్లు క్రొత్తగా సృష్టిస్తాడు.

ఉదా :- Road - రోడ్డు; Coffee - కాఫీ

(4) శబ్దక్రమానువాదం (Literal Translation)

శబ్ద, నిర్మాణాదుల్ని మూలభాష నుండి లక్ష్య భాషలోకి క్రమంగా అనువదించటాన్ని శబ్దక్రమానువాదమని అంటారు. మూల భాషలోని పదానికి పదాన్ని లేదా వాక్యానికి వాక్యాన్ని లక్ష్య భాషలోకి ఉపసర్జనం చేయడమని అర్థం. వాక్యానికి వాక్యాన్ని అనువదించటం ఉత్తమం జాతీయాలు, నానుడులు, సామెతలు మొదలయిన వాటికి పద పదానువాదం చేస్తే వాటికున్న మనోహర భావాలు లక్ష్య భాషలో వక్రతని పొందవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో పద పదానువాద పద్ధతిని అనుసరింపవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :- (1) Black Board - నల్లబల్ల

ఈ అనువాదం శబ్దక్రమాన్ని అనుసరించింది ఇటువంటి సందర్భాల్లో పద పదానువాద పద్ధతి అనుసరణీయం.

ఉదా :- (2) Marriage Son - పెండ్లి కొడుకు

పెండ్లికొడుకు అనే తెలుగు అనువాద రూపానికి Marriage Son అనేది ఆంగ్లంలో సరియైన రూపం కాదు. Bride groom అనేదే సరైన రూపం.

ఉదా :- (3) He kicked the bucket - వాడు బక్కెట్‌ని తన్నాడు (వాడు చనిపోయాడు)

He kicked the bucket అనే ఆంగ్ల వాక్యానికి తెలుగులో పద పదానువాదం చేస్తే వాడు బక్కెట్టుని తన్నాడు అని చెప్పవలసివస్తుంది. ఈ అనువాదం భిన్నార్థాన్ని కలుగజేస్తుంది. మూల భాషలోని అర్థం ఈ అనువాద రూపంలో ద్యోతకం కావటం లేదు. ఆంగ్ల వాక్యార్థం "వాడు చనిపోయా"డని. కాబట్టి, శబ్దక్రమానువాదం అన్ని సందర్భాల్లో అనుసరణీయమైంది కాదు.

(5) విపర్యయం (**Transposition**)

ఇది అనువాద పద్ధతుల్లో అతి ప్రధానమైన పద్ధతి, విపర్యయం మంటే మూల భాషలోని పద, వాక్య, వ్యాకరణాదుల్ని లక్ష్య భాషలో సృష్టించుటమని అర్థం. లక్ష్యభాషలో పలు స్థాయిల్లో ఇది జరుగుతుంటుంది

ఉదా : మూల భాషలోని ఒక పద బంధా (Phrase) న్ని అనువదించేటపుడు లక్ష్య భాషలో పదబంధానికొక పదముంటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాన్ని ఉపయోగించిన మూలభాషలోని పదాల క్రమా న్ననుసరింపక లక్ష్య భాషా స్వభావానుసారంగా పదాల క్రమాన్ని ఉపయోగించటం.

ఆంగ్ల భాషలో కర్త క్రియ కర్మ అనే క్రమంలో వాక్యాల్ని రాస్తుంటారు. ఆ వాక్యాల్ని తెలుగు చేసేటపుడు తెలుగు వాక్యా నిర్మాణక్రమాన్ను నుసరించి కర్త కర్మ క్రియ క్రమంలో వాక్యాన్ని మార్చి రాయటం. ఇదే కాక, ఇంకను అంతర్గత మార్పులు కూడా వుండొచ్చు.

ఉదా :- (1) The Cow is there - ఆంగ్లం
ఆవు అక్కడ వుంది - తెలుగు

(2) The book is on the table - ఆంగ్లం
పుస్తకం బల్లమీద ఉంది - తెలుగు

పై రెండు ఆంగ్ల వాక్యాల్ని ఆంగ్ల వాక్య నిర్మాణానుసారంగా తెలుగులో అనువదిస్తే అది తెలుగు వాక్య నిర్మాణానికి విరుద్ధమవుతుంది కాబట్టి. ఆంగ్ల వాక్య నిర్మాణాన్ననుసరించి కాక, తెలుగు వాక్య నిర్మాణా న్ననుసరించి అనువదించటం సమంజసం.

మూల భాషలోని వాక్యాలు కర్త, క్రియ, కర్మ అనే క్రమాన్ని కలిగున్నాయి. ఆ వాక్యాలు భాషలో కర్త, కర్మ, క్రియ అనే క్రమంలో అనువదింపబడ్డాయి ఇలాంటి అనువాదాలు తెలుగుభాషకి సహజం.

(6) స్వరభేదము (Modulation) :

స్వరభేదమే ప్రధానంగా కలిగి అనువదింపబడేది స్వరదానువాద మవుతుంది. పద వ్యాకరణ నిర్మాణాదుల్లో స్వరభేదానికి సంబంధించిందని అర్థం. స్వరభేదానువాదం చేసే సందర్భాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్ల భాషలో వాక్య నిర్మాణం కర్త, క్రియ, కర్మ అనే క్రమములో ఉంటుంది. కాని, తెలుగులో కర్త, కర్మ, క్రియ అనే క్రమముంటుంది. కావున, ఆంగ్లం నుండి భారతీయ భాషల్లోకి అనువదించాలంటే విపర్యయం, స్వరభేదానువాదాల పద్ధతుల్ని అనుసరించటం యుక్తం.

కాల విభజనకి, ప్రార్థనాద్యర్థ సూచనకి సహాయ క్రియల్ని ఉపయోగించేటప్పుడు, కర్మణ్యర్థకాలు లేదా వాటికి సమానమైన వాటిని ఉపయోగించేటపుడు బహువచనాల్ని సూచించేటప్పుడు, లింగ, విభక్తి ప్రత్యయాదుల్ని ఉపయోగించేటప్పుడు, కర్త్రర్థక వాక్యాల్ని ప్రయోగించేటప్పుడు, కొన్ని ప్రత్యేక భాషల్లో ఉపయోగింపబడే "పడు" విధానాది వాక్యనిర్మాణాల్ని అనువదించాల్సినపుడు స్వర భేదానువాదాన్ని లేక విపర్యయానువాదాల్ని అనుసరించాలి. శాస్త్రసంబంధ విషయాల్ని ఒక భారతీయ భాష నుండి మరొక భాషలోకి అనువదించేటప్పుడు విపర్యయ, స్వరభేదానువాద పద్ధతుల్ని ఉపయోగిస్తున్నారు. శాస్త్ర సంబంధమైన అస్మదర్థక పద ప్రయోగాల్లో, ప్రథమపురుష సర్వనామాన్ని ఉపయోగించేటప్పుడు, సంస్కృతకదర్థక పద ప్రయోగాల్లో ప్రథమ పురుష సర్వనామం ఉపయోగించేటపుడు, లింగ విభక్తి ప్రత్యయాల్ని ఉపయోగించేటపుడు, కర్మణి ప్రయోగాలందు లుప్తాంశ వాక్యా (ellipitical Sentences) ల్ని ఉపయోగించేటపుడు, కాల విభజనంలో సాపేక్ష భేదాన్ని (Relativization) తెలిపేటప్పుడు అన్యదేశ్యా (anaphara)ల్ని ఉపయోగించేటప్పుడు. నామ సమాసాలు లేక కర్త్రర్థక వాక్యాల్ని ప్రయోగించేటపుడు రూప సామ్యముండి అర్థభేదాన్ని కలిగించే పదాల్ని ఉపయోగించేటపుడు, అర్థభేదక సహాయక్రియా ప్రయోగాల్లోను నిర్వచనాల్ని తెలిపేటప్పుడు విపర్యయ, స్వరభేద అనువాద పద్ధతుల్ని అనుసరిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(7) అనుకూలనం (Adaptation) :

మూలభాషలోని పదాలకి సాదృశ్యాలైన పదాల్ని లక్ష్యభాషలో ఉపయోగిస్తూ ఆ భావాల్ని మారిస్తే వాటిని విశదీకరించటానికి లేక వివరించటానికి తగిన ఉదాహరణల్నిస్తూ అనువదించటాన్నే అనుకూలనానువాదమంటారు. ఈ పద్ధతిలో అనువదించటంవల్ల మూలభాషలోని భావాలు సక్రమంగా అనువాద గ్రంథంలో ప్రతి బింబిస్తాయి. సాహిత్యానువాదానికి, సామాన్య ప్రజల కుద్దేశింపబడ్డ శాస్త్రవిషయాల్ని అనువదించేటపుడు ఈ పద్ధతిని అనుసరిస్తారు. శాస్త్రసంబంధమైన విషయాల్ని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న భాషల్లోకి అనువదించేటపుడు అనుకూలనానువాద పద్ధతే అనుసరింపబడుతుంది ఈ పద్ధతిని, అనుసరించే అనువాదకులు ఆయా విషయానికి సంబంధించిన వివరాల్ని "అధస్సూచక" (Foot note) లో రాస్తుంటారు.

(5) యంత్రానువాదం (Computer Translation) :

యంత్రాల మూలంగా మూల భాష నుండి లక్ష్య భాషలోకి గ్రంథస్థ విషయాల్ని అనువదించటాన్ని యంత్రానువాదమంటారు. యంత్రానువాదంలోని కష్ట నష్టాల్ని తెలిపి 1961వ సం॥ సెప్టెంబరు నెలలో "పెథింగ్‌టన్" లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో భాషలు భాషలుగా కాక లెక్కలు ఎలక్ట్రానిక్సుల్లాగా శాస్త్ర సంబంధమగు విషయంగా పరిగణింపబడాలని, ఈ యంత్రానువాదంలో ఉపయోగించే కోడ్స్ (Codes) అన్ని భాషా శాస్త్రవేత్తలయిన అనువాదకులు తెలిసికొని వానికి కొన్ని సూత్రాల్ని ఏర్పరచాలని తీర్మానించారు. నేడు అమెరికా బ్రిటీషు సంస్థలు నిఘంటువుల్ని తయారు చేయటానికి యంత్రానువాద పద్ధతినే ఉపయోగిస్తున్నాయి. సాహిత్యానువాదాల్ని కూడ యంత్రానువాదాలుగనే చేయాలని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారి కోరిక. యంత్రానువాదంలో ప్రత్యేకమైన అచ్చు హల్లుల వరుస క్రమాన్ని ఉపయోగించారు. ఈ పద్ధతిని వర్తకులు తమ వ్యాపార సంబంధ విషయాలకి అన్వయించి ఉపయోగిస్తున్నారు.

నన్నయ నుండి నేటి వరకు తెలుగు సాహిత్యంలో వచ్చిన అనువాద పద్ధతుల్ని మూడు రకాలుగా పేర్కొనవచ్చు అవి.

(1) కథానువాద పద్ధతి
(2) భావానువాద పద్ధతి
(3) పద పదానువాద పద్ధతి.

(1) కథానువాద పద్ధతి :

మూల కథతో పాటు వివిధ పాత్రల్ని వివిధ సన్నివేశాల్ని గ్రహించి రచయితలు తమకు నచ్చిన విధంగా అనువాద రచన చేయటాన్ని కథానువాద పద్ధతి లేక స్వతంత్రానువాద పద్ధతి అని చెప్పవచ్చు.

(2) భావానువాద పద్ధతి :-

దీన్లో అనువాదకుడు మూలంలోని కథతో పాటు భావాల్ని అనుసరిస్తూ మూల భావాలని ఉచితమైన భాషలో సుందరమైన శైలిలో కొన్ని సందర్భాల్లో స్వతంత్రించి మరికొన్ని సందర్భాల్లో మూల విధేయుడై అనువదిస్తాడు. ఈ పద్ధతిని స్వతంత్రానువాద పద్ధతి లేక భావానుపద్ధతిని అంటారు.

పై రెండు విధాలైన అనువాద విధానికి ఉదాహరణ నన్నయ ఆంధ్ర మహాభారతానువాదం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. పదపదానువాద పద్ధతి :

అనువాదకుడు మూలము నందలి కథని భావాల్ని గ్రహించి ప్రతి పదానికి సమానార్థకాన్ని చేకూర్చి అనువాదం చేయటం పదపదానువాద పద్ధతవుతుంది.

ఉదా :

పురాణేతిహాసాల్ని అనువదించటానికి స్వతంత్రానువాద పద్ధతిని, కావ్యాల్ని ఆంధ్రీకరించటానికి స్వతంత్ర్యానువాద పద్ధతిని, నాటకాన్ని అనువదించటానికి అస్వతంత్రానువాద పద్ధతిని ఆంధ్రానువాదకులు అవలంబించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. ఆదానాలు

నేడు ఏ దానం లేకపోయినా ఉండగలమేమోగాని, ఆదానం లేక ఉండలేము. ఆదానమంటే. ఇతర భాషల నుండో మాండలికాల నుండో ఉచ్చారణనిగాని పదాంశాన్నిగాని, పదాన్నిగాని, గ్రహించి తమ భాషకి లేక మాండలికానికి అనుగుణంగా మార్చి ఉపయోగించటం; లేదా, వాటిని యథాతథంగా అట్లే ప్రయోగించటం. శాస్త్రవేత్త రోనాల్డ్ వర్ధ (Ronarld Wordhaugh) ఆదానాన్ని గూర్చి ఇట్లన్నాడు —

"Borrowing is another way of adding new vocabulary items to a language".

(ఆదానమనేది భాషకి క్రొత్త పదజాలాన్ని చేర్చే మరో పద్ధతి)

భాషల్లో ఆదానాలు భౌగోళిక, రాజకీయ, వ్యాపార, వలస, సాంస్కృతికాది కారణాలవల్ల జరుగుతున్నాయి.

భౌగోళిక సన్నిహితత్వం :-

ఒక భాషా మండలాన్ని ఆనుకొని మరొక భాషా మండలమున్నప్పుడు రెండు భాషా సరిహద్దుల్లోని ప్రజలకి సంబంధముంటుంది. ఆ సంబంధాలవల్ల ఒక భాష మరొక భాషపై ప్రభావం చూపుతుంది. ఒకే భాషకి చెందిన రెండు మాండలికాల్లో ఒక మండలం నుండి మరొక మండలం ఉచ్చారణగాని, పదాన్నిగాని, పదాంశాన్ని గాని గ్రహించటాన్ని మాండలికాదానమని భాషా శాస్త్రవేత్త బ్లూమ్ ఫీల్డ్ (Bloomfield)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేర్కొన్నాడు. ఆంధ్రులకి తమిళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సాది ప్రాంతీయులతో భౌగోళికంగా సన్నిహిత సంబంధముంది. ఆ కారణంవల్ల తెలుగు భాషపై తమిళ, కన్నడ, మరాఠీ, ఒరియా భాషల ప్రభావాలు కన్పిస్తున్నాయి ద్విభాషా ప్రాంతాల్లో ఈ భాషల ప్రభావం ఎక్కువగా కన్పిస్తుంది.

రాజకీయ సన్నిహితత్వం :-

ఒక దేశంలో పరాత దేశీయులు రాజకీయాధికారం స్థాపించుకొన్నప్పుడు విదేశీయులు పాలకులుగను స్వదేశీయులు పాలితులుగను ఉంటారు. అలాంటి సందర్భాల్లో అధికారుల భాషని కొందరు పాలితులు నేర్చుకొనవలసి వస్తుంది. పాలకులు తమ భాషకి అధిక ప్రాధాన్యత నొసగి దేశం నలుమూలల దాన్ని వ్యాపింపజేయటానికి పూనుకొంటారు అప్పుడు కూడ ద్విభాషా స్థితి ఏర్పడుతుంది. తొలుత ఆంధ్రదేశాన్ని పాలించిన ప్రభువులు సంస్కృతాభిమానులు. అందువల్ల తెలుగులో సంస్కృత పదాలెన్నో చేరాయి. అట్లే ఆంగ్లేయుల పరిపాలన కారణంగా ఆంగ్ల పదాలు, రాజరాజ నరేంద్రుని కారణంగా సంస్కృత పదాలు, తంజావూరు వారి ప్రభావం వలన తమిళ పదాలు, మహమ్మదీయుల పరిపాలనా కారణంగా హిందూస్థానీ పదాలు, తెలుగులో ప్రవేశించాయి. భారతీయులు విదేశీయుల సంస్కృతి గొప్పదనే భావంతో వారి సంస్కృతిని అనుసరిస్తూ వారి పదజాలాన్ని ఎరవుగా తెచ్చుకొన్నారు. దీన్ని బ్లూమ్ ఫీల్డ్ సాంస్కృతికాదాన (Cultural Borrowing) మని అన్నాడు.

మాండలికాదానం :-

ఒక మాండలికం నుండి భాషా విషయాల్ని గ్రహించడం మాండలికాదానమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాండలికాల్ని క్రింది విధంగా విభజించవచ్చు.

- మాండలికం
  - ప్రాంతీయ మాండలికం
  - సామాజిక మాండలికం
    - వర్గమాండలికం
      - ఆదాయాన్ని బట్టి
      - విద్యను బట్టి
      - నిరక్షరాస్యతను బట్టి
      - వృత్తిని బట్టి
    - కులమాండలికం
      - బ్రాహ్మణ, మాండలికం
      - అబ్రాహ్మణ, మాండలికం
      - క్షత్రియ, మాండలికం
      - హరిజన మాండలికం
  - చారిత్రక మాండలికం
  - జీవశాస్త్రానుసార మాండలికం
    - వయస్సును బట్టి ఏర్పడ్డ మాండలికం
    - లింగభేదం వల్ల ఏర్పడ్డ మాండలికం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

కోస్తా జిల్లాల్లో తండ్రి తల్లిని "నాయనమ్మ" అని తల్లి తల్లిని "అమ్మమ్మ" అని పిలుస్తారు. రాయలసీమ వాళ్ళు "జేజి, అవ్వ" అని పిలుస్తారు. కాని, నేడు రాయలసీమ తెలంగాణా వాళ్ళు కోస్తా జిల్లాలోని వారిలాగా నాయనమ్మ, అమ్మమ్మ అనే వ్యవహరిస్తున్నారు.

వాణిజ్య సాన్నిహితత్వం :-

ఒక దేశం మరొక దేశంతో వాణిజ్య సంబంధమేర్పరచుకొనటం వలన ఆ రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడుతుంది. పోర్చు గీసువారు, డచ్చివారు వ్యాపారార్థం భారతదేశానికి వచ్చి వ్యాపార సంబంధ మేర్పరచుకొన్నారు. ఆ కారణం వలన వారి పదాలు తెలుగు భాషలో ప్రవే శించాయి. రెడ్ ఇండియన్‌ల నుండి కోకో, కాఫీ, పోర్చుగ్రీసు నుండి బొత్తాము, గిడ్డంగి, అనాస, ఫ్రెంచి వారి నుండి తువాలు, మొదలైన పదాలు తెలుగులో ప్రవేశించాయి.

వలసలు : పెక్కు కారణాల వలన ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసపోతుంటారు. అప్పుడు పరస్పర ప్రభావముం టుంది.

ఉదా : 1. ఆర్యుల రాకచే ద్రావిడుల్లో ఎన్నో మార్పులు కలిగాయి.

2. వైష్ణవ మత ప్రభావం వలన వైష్ణవ పదాలు. వైష్ణవే తరుల భాషల్లో ప్రవేశించాయి. ఉదా : తీర్థం మొ॥

భాషల్లో ఆదానాలు జరగటానికి ముఖ్య కారణాలు రెండని చార్లెస్ హాకెట్టు (Charles Hockett) పేర్కొన్నాడు. అవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) అవసరభావం (Need filling motive)

(2) గౌరవభావం (Prestige motive)

అవసర భావం (Need filling motive) :-

అన్య దేశాల్లోని కొన్ని వస్తువుల్ని వాని పేర్లని గ్రహించటం జరుగుతుంది. ఆ వస్తువు అవసరార్థం వలన గ్రహింపబడుతుంది. రైలు, రోడ్డు, బస్సు మొదలగు ఆంగ్ల పదాలు తెలుగులో అవసరార్థం గ్రహింపబడ్డాయి.

గౌరవ భావం (Prestige motive) :-

అన్య భాషా పద ప్రయోగం గౌరవప్రదమనే భావంతో తమ భాషలో తగిన పదాలున్నా వాని స్థానంలో అన్య భాషా పదాల్ని ఉపయోగిస్తుంటారు.

ఉదా :— "అమ్మ" అనటానికి "మమ్మీ" అని, "నాన్న" అనటానికి "డాడీ" అని అంటున్నారు. ఇందుక్కారణం గౌరవభావం. తెలుగు కవులు దీర్ఘ సంస్కృత సమాసాల్ని ప్రయోగించటం కూడ గౌరవ భావం చేతనే అని చెప్పటం అతిశయోక్తి కాదు.

భాషల్లో ఆదానాలు మూడు స్థాయిల్లో జరుగుతున్నాయి, అవి.

(1) ఉచ్చారణ

(2) పదజాలం

(3) వాక్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉచ్ఛారణ సంబంధమైనఆదానం (Pronounciation Borrowing)

భిన్న భాషా సమాజాలు కొన్ని కారణాల వలన ఒక సమాజంగా మారినపుడు విదేశీయులు దేశీయ పదజాలాన్ని, దేశీయులు విదేశీ పదజాలాన్ని–తమకి తోచిన విధంగా ఉచ్చరిస్తుంటారు.

ఉదా :- విదేశీయులు దేశీయపదమైన "తిరుచిరాపళ్ళి"ని "ట్రిచ్చి" అని, "తిరునెల్వేలి"ని "టిన్నెవెల్లి" అని ఉచ్చరిస్తున్నారు. స్వదేశీయులు విదేశీ పదాల్ని కోర్టు, రోడ్, స్కూల్, హాస్పిటల్‌ని, కోర్టు, రోడ్డు, (ఇ) స్కూలు ఆసుపత్రి అని ఉచ్చరిస్తున్నారు.

పదాదానం (Lexical Borrowing) :-

ఒక భాష నుండి మరొక భాషలోకి గ్రహించిన పదాలు అన్యదేశ్యాలనబడతాయి. అన్యదేశ్యాల్ని తమ భాషకి సహజమయ్యేట్లు మూల భాషకి సమీపోచ్చారణతో ఉచ్చరిస్తారు.

ఉదా :- రోజు, కుర్చీ, కబురు, జమీందారు, హుషారు, షికారు మొదలైనవి.

ఎరువు పదాలు (Loan Words) మూడు రూపాల్లో ప్రవేశిస్తాయి. అవి

1. సంపూర్ణంగా మార్పు చెంది.
2. పాక్షికంగా మార్పు చెంది.
3. ఎటువంటి మార్పు చెందకుండ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆగత మిశ్ర రూపాలు :- (Loan Blends) :-

సమస్త రూపంలో ఒక భాగం దేశ్యం, మరొక భాగం అన్య దేశ్యంగ ఉండే అట్టి రూపాన్ని ఆగత మిశ్రరూపమంటారు.

ఉదా :- చావు కబురు, మైలు రాయి,

ఆగత పరివృత్తాలు (Loan Shifts) :-

దేశీయ పదాలు విదేశీయ పదాల ప్రభావం వలన వాటి కుండే దేశీయార్థంతో పాటు నూతనార్థాల్ని సృష్టించుకొని ప్రయోగింపబడతాయి. వీటిని ఆగత పరివృత్తాలని అంటారు. ఇట దేశీయ పదాలు వాటికున్న అర్థాల్ని పరివృత్తాలంటారు. కాబట్టి, ఇవి ఆగత పరివృత్తాలంటారు. కాబట్టి, ఇవి ఆగత పరివృత్తాలవుతాయని వాటిని ఆగత సృష్టాలని పేర్కొనవచ్చని "హాగన్" అన్నాడు. వీటిని ఆగత సృష్టాలు, ఆగతాను వాదాలని విన్‌రిచ్ పేర్కొన్నాడు.

ఉదా :-

సూదిఅనేపదాన్ని ఆంగ్లభాషాప్రభావంవలన దేశీయార్థమైన"నిట్టింగ్‌నీడిల్'' అనే అర్థంతో పాటు "ఇంజక్షన్'' అనే అర్థంలో కూడా వాడుతున్నారు. సూది అనే పదానికి తొలుత నిట్టింగ్ నీడిల్ అనే అర్థం వుండేది. ఆంగ్ల భాషా ప్రభావం వల్ల ఇంజెక్షన్ అనే అర్థాన్ని కూడా సంతరించుకుంది. కనుక ఇది ఆగత పరివృత్తమనబడుతుంది. ఆకాశవాణి (రేడియో); పత్రం (అగ్రిమెంట్) తంతి (టెలిగ్రాం); గంట, (టైమ్) అద్దాలు (స్పెక్టకల్స్) పదాలిట్టివే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆగత సృష్టాలు (Loan Creations) :-

భిన్న భాషా ప్రభావాల వల్లనే భిన్న భాషలకి సమానమైన నూతన పదరూపాలు ఆయా భాషల్లో సృష్టింపబడితే అవి ఆగత సృష్టాలనబడతాయి అదాన పదాలకి నూతన పదాల్ని స్వభాషతో సృష్టించుకోవడం జరుగుతుంది. భిన్న భాషా పదాల్ని తన భాషకి స్వతసిద్ధమైన పదజాలంతో తద్భిన్న భాషా పదాల్ని సృష్టిస్తే ఆగత సృష్టాలనబడుతాయి. ఆగత సృష్టంలో ఆగతానువాదాలు కూడ ఇమిడి ఉంటాయని భాషాశాస్త్రవేత్త విన్‌రిచ్ పేర్కొన్నాడు.

ఉదా :- అగ్గిపెట్టె = (Match Box)

ఎన్నిక = (Counting)

శ్వేతపత్రం = (White Paper) మొదలగు

Match = అగ్గి, Box = పెట్టె

Match అనే పదానికి తెలుగులో అగ్గి అనే సమానార్థకం ఇవ్వబడింది. ఇది సరైన సమానార్థకం కాదు. శబ్దానువాదం కాక అర్థానువాదాన్ని పాటించటం వల్ల అగ్గి అనే సమానార్థకాన్ని ఇవ్వటం జరిగింది కాబట్టి, ఇది ఆగత సృష్టం.

Counting - లెక్కించు అనికాక, ఎన్నిక అనే అర్థాన్ని సృష్టించారు.

White Paper = శ్వేతపత్రం

ఇక్కడ Paper = అంటే పత్రం అనే అర్థమివ్వబడింది. పత్రం అంటే పూర్తి వివరణతో కూడిన అధికారకపత్రమని అర్థం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్లని కాగితం అనేది పదపదానువాదమవుతుంది. దీన్నే పాల కాగితం అని కూడా అంటారు. కనుక, ఇట "శ్వేతపత్రం" అనేది సృష్టింపబడిన అర్థం అందువల్ల ఆగత సృష్టమవుతుంది. ఆగత సృష్టాల్లో సమస్త రూపాలు, వ్యస్త రూపాలు ఉంటాయి.

ఆగత భావానువాదాలు (Loan Renditions):-

భిన్న భాషల్లో సమస్త పదాల నమూనా నుపయోగించి వాని ఆధారంతో సమస్త పదాల్ని దేశీయ భాషల్లో నిర్మించు కొనబడిన రూపాల్ని ఆగత భావానువాద రూపాలంటారు.

ఉదా :- కరువు భత్యం (D. A.) Dearness Allowance

ప్రధానోపాధ్యాయుడు (H M) Head-Master

పాఠ్యగ్రంథం (Text Book)

ఆగత భావానువాదాల్లో కూడ ఆగత సృష్టాలుంటాయి. ఆగత భావానువాదాలన్నీ సమస్త రూపాలే.

Headmaster = ప్రధానోపాధ్యాయుడు.

దూరాన్వయం కలిగిన అర్థం.

సామాన్య పదాలు :-

సామాన్య పదాలు అంటే వ్యస్త రూపాలని అర్థం. ఇవి రెండు రకాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) వస్తువుల పేర్లను సంబంధించినవి.

ఉదా :- సైకిలు, రేడియో, పెన్

(2) భావాలను సంబంధించినవి.

ఉదా :- కాంట్రాక్టు, టెండర్, టెంపరేచర్, అకౌంట్, రిజర్వేషన్, అపీల్ మొ॥

పై ఉదాహరణలన్నీ ఆంగ్లభాషకు సంబంధించినవే.

సమస్త పదాలు (Compound Words) :- ఇవి నాలుగు రకాలు.

(1) విశ్లేషింపబడని సమస్త పదాలు :

ఉదా :- ఫుట్‌బాల్, పోలీస్‌స్టేషన్, లిప్‌స్టిక్.

(2) సంక్షిప్త రూపాలు :-

ఆంగ్లం నుండి సంక్షిప్త రూపాలు కొన్ని తెలుగులోకి గ్రహింపబడ్డాయి.

ఉదా :- బి. డి. ఓ. (Block Development Officer)

టి. బి. (Travellers Bungalow)

ఎల్. డి. సి (Lower Division Clerk)

పి. ఎ. (Personal Assistant)

(3) అగతానువాదాలు (Loan Translations) :-

ఇవి మూడు రకాలు.

(1) సక్రమాగతానువాదాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) ఆగత భావానువాదాలు

(3) ఆగత సృష్టాలు

(1) సంక్షిప్తమాగతానువాదాలు :-

ఐ. రా. స. ఐక్యరాజ్యసమితి (United Nations Organization)
చి. కా. బు. చిత్తు కాగితాల బుట్ట (waste paper basket)

United	Nations	Organization
ఐక్య	రాజ్య	సమితి

వీట్ని సంక్షిప్తం చేస్తే ఐ. రా. స. రూపం ఏర్పడుతుంది.

(2) ఆగత భావానువాదాలు :-

మూల భాషలోని పదార్థాన్ని మాత్రమే గ్రహించి ఏ భాషలోకి ఆ పదం అనువదింపవలసి వుందో ఆ భాషకి సంబంధించిన సమానార్థకాల్ని తయారు చేయడం ఆగత భావానువాదమవుతుంది.

ఉదా :- చలువజోడు (Cooling Glasses)

ముద్రారాక్షసం (Printer's Devil)

పడక కుర్చీ (Easy chair) మొ॥

ఈ సమస్త రూపాల్లో సగ భాగం పదానువాదం చేయబడింది. తక్కిన భాగానికి స్వతంత్రానువాదం చేయబడింది.

(Cooling Glasses = చలువజోడు

Cooling అనువదింపబడి, Glasses అనే ఆంగ్ల పదానికి తెలుగు పదం సృష్టింపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(3) ఆగత సృష్టాలు :

విదేశపదాల నమూనాను ఆధారంగ గ్రహించి స్వదేశ పదాల్తో అదే అర్థం వచ్చేట్లు అమర్చబడిన రూపాలు, ఆగత సృష్టాలనబడతాయి.

ఉదా :

ఉపకార వేతనం — (Pension)
రోదసీ నౌక — (Rocket)
వ్యోమగామి — (Astronaut)

ఆగత సంకర పదాలు :

ఇవి దేశ్య అన్యదేశ్య భాషా పదాల కూడికచే ఏర్పడే సమస్త రూపాలు. ఇవి రెండు రకాలు.

1. అన్య భాషా పదాలు సమస్త పరంగా చేరు పదాలు.

2. అన్యభాషా పదాలు పూర్వరూపంగా వచ్చే పదాలు.

తెలుగులో అన్యదేశ్యం పరంగ చేరిన పదాలకి —

ఉదా :

ఇనుపగేటు (Iron Gate)

అన్యదేశ్యం పూర్వంగా చేరిన రూపాలకి

ఉదా :

రైలు బండి (Railway Train)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదానపునరుక్తి :

ఒకే పదం రెండు పర్యాయాలు పునరుక్తమైతే అట్టి రూపాలు ఆదాన పునరుక్త రూపాలనబడతాయి. అన్యదేశ్య పదం దేశీ పదం రెండు ఒక అర్థంలో ప్రయోగింపబడ్డ సమస్త రూపం.

ఉదా :

గేటు వాకిలి : స్లేటు పలక, రైలు కమ్మలు మొ॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. అనువాదకుని లక్షణాలు

సామాన్యంగా అనువాదకులు అనువదించబోవు గ్రంథస్థ భాషని క్షుణ్ణంగా నేర్చుకొని ఉంటారు. కాబట్టి, మూల గ్రంథస్థ భాషని లక్ష్య భాష అయిన మాతృ భాషలోనే అనువదించాలి. ఎందుకంటే మాతృ భాషలో అనువాదకున కున్నంత సౌలభ్యం ఇతర భాషల్లో ఉండదు. అనువాదకునికి మాతృ భాషలో సంపూర్ణ పాండిత్యం లేకపోతే ఏ రెండు భాషల్లోనైనా సంపూర్ణ పాండిత్యం కలిగి వుండాలి. రెండు భాషల్లో సమాన పాండిత్యం గల అనువాదకుడు ఆ రెంటిలో దేనినైనా లక్ష్యభాషగా గ్రహించవచ్చు.

అనువాదకుడు మూల గ్రంథాన్ని పలుమార్లు పఠించి ఆది నుండి అంతం వరకు గల అన్ని విషయాల్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఆయా విషయాల్ని అనువాద గ్రంథంలో సూటిగ స్పష్టంగా వ్యక్తీకరించగలిగే శక్తి సామర్థ్యాల్ని కలిగుండాలి. మూల గ్రంథాన్ని పైపైన పఠించి అను వాద రచన చేయకూడదు. రెండు భాషల్లోను అంటే మూల లక్ష్య భాష ల్లోను సమానమైన పరిజ్ఞానాన్ని కలిగుండాలి. మాతృ భాషలోనే అనువా దం చేయటానికు ప్రక్రమించాలి.

అనువాదకుడు మూల లక్ష్య భాషల్లో గల ప్రామాణిక నిఘంటు వుల్ని, పదాల అర్థాన్ని తెలియజేసే పద పట్టిక గ్రంథాల్ని కలిగుండాలి. మూల గ్రంథంలోని కొన్ని పదాలకి అర్థాలు తెలియనపుడు తెలియని పదాల పట్టికని తయారు చేసుకొని, తక్కిన గ్రంథాల్ని లేక నిఘంటువుల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంప్రదించి సమానార్థకాల్ని తయారుచేయాలి. ఆ తర్వాతే అనువాదం చేయటానికి ఉపక్రమించాలి.

అనువాదకుడు అవసరమైతే జంకు గొంకు లేక ఆయా విషయాలకి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించటానికై ఆయా రంగాల్లో పాండిత్యం గల వ్యక్తుల్ని కలుసుకోవటానికి వారి సహాయాన్ని పొందటానికి వారితో చర్చించటానికి, సలహాల్ని పొందటానికి వెనుదీయకూడదు. ఎంతటి పండితుడికైనా సమస్యలు, అనుమానాలు వస్తుంటాయి. తెలియని విషయాన్ని ఇతరుల్ని అడిగి తెలుసుకోవటానికి సంకోచించకూడదు.

అనువాదకులు విద్యాధికారుల్తో సంప్రదించాలి. తమ అనువాదాలకి వారి అభిప్రాయాలు, చర్చలు, సలహాలుపయోగపడేట్లున్నట్లయితే వాటిని నిస్సంకోచంగా గ్రహించగలిగే సహృదయతను, విశాల హృదయాన్ని కలిగుండాలి.

"యుక్తయుక్తం వచోగ్రాహ్య" బాలాదపి శుకాదపి" — చిలుకలు, పిల్లలు ఎవరు చెప్పినా చెప్పిన విషయం యుక్తంగా ఉంటే స్వీకరించే సహృదయత ఉండాలని భావన. ఈ లక్షణముండటం అనువాదకుడికి ఎంతైనా అవసరం.

అనువాదకుడు ప్రామాణిక నిఘంటువుల్ని ఉపయోగించేటప్పుడు అందులో ఒక పదానికి అనేకార్థాలుంటే అందులో ఏ అర్థం తన అనువాదానికి సన్నిహితంగా ఉంటుందో దాన్నే ఉపయోగించాలి. సందర్భాన్ని బట్టి వివేచించి ఒక పదానికి అనేకార్థల్లో తన అనువాదానికి కావలసిన అర్థాన్ని గ్రహించగలిగే వివేచనా దృష్టిని కలిగుండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

Conductor - అనే పదానికి 24 అర్థాలున్నాయి. అందులో ఏ అర్థం తన అనువాదానికి తగినదిగా ఉందో, సందర్భాన్ని బట్టి దాన్ని గ్రహించాలి.

అనువాదకుడు మూలగ్రంథ విషయాల్ని ఆమూలాగ్రం అర్థం చేసుకొని ఆ తర్వాత మూలగ్రంథంలోని విషయాల్ని కొన్ని భాగాలుగా విభజించుకొని క్రమక్రమంగా అనువదించాలి.

అనువాదకులు పద పదానువాదం చేయరాదు. పదపదానువాదంవల్ల పలుకు బడులు జాతీయాలు, నానుడులు అర్థరహితంగా తయారు కావటానికి ఎక్కువ అవకాశముంది. అనువాదకుడసలు పదానువాదం చేయకూడదు. అది సరైన పద్ధతి కాదు. ప్రతి పదానికి సమానార్థకాల్ని తయారు చేయాల్సిన అవసరం లేదు.

ఉదా :

(That is a cow) = అది ఒక ఆవుగా నున్నది. అల చెప్పాల్సిన అవసరం లేదు. భాషా నిర్మాణాన్ని బట్టి "అది ఆవు" అని అనువాదం చేస్తే సరిపోతుంది.

అనువాదకుడు మూలగ్రంథ విషయాల్ని లక్ష్యభాషలోకి అనువదించేటప్పుడు లక్ష్యభాషానుగుణంగా ఆయా విషయాల్ని స్పష్టంగా అనువదించాలి.

అనువాదకుడు మూలగ్రంథ విషయాల్ని యథాతథంగా లక్ష్యభాషలో వెల్లడించటానికి లక్ష్యభాషలో భావనా బలం సంపాదించుకొని మూని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథానికి సరి తూగ గలిగే అనువాద గ్రంథాన్ని సృష్టింపగలవాడై ఉండాలి. అటువంటి వాడే నిజమైన అనువాదకుడు.

అనువాదకుడు అనువదించే భాషా స్వరూప స్వభావాల్ని క్షుణ్ణంగా ఎరిగిన వాడై ఆయా భాషలకి సహజమైన నానుడుల, జాతీయాల, సామెతల, పలుకుబడుల అర్థాల్ని స్పష్టంగా తెలుసుకొని అదే అర్థం అనువాదంలో కూడా వచ్చేట్లు చేయగలిగుండాలి.

అనువాదకుడు మూల గ్రంథస్థ విషయాల్ని సందర్భోచితంగా వివరించి, విస్తరించి, విసర్జించి, సంగ్రహించి అనువదించవచ్చు. కాని, అనువాదకుడు తన సొంత అభిప్రాయాల్ని మాత్రం అనువాద గ్రంథంలో చొప్పించ ప్రయత్నించకూడదు.

అనువాదకునికి మూల గ్రంథంలోని ప్రతిలేఖన పదాలకి అర్థం తెలిసి వుంటే లక్ష్య భాషలోకి అనువదించేటప్పుడు వాటికి క్రొత్త పదాల్ని ఉద్దేశాల్ని సృష్టింపగలిగిన వాడవుతాడు. ఆంగ్లంలోని ప్రతిలేఖన పదానికి తెలుగులో సమానార్థకం తెలిసి వున్నట్లయితే దాన్ని వాడవచ్చు. ప్రతిలేఖనం చేయబడ్డ పదాల్ని కూడ అనువదించగలిగే పదాల్ని వాడాలి. కాని, శాస్త్ర, సాంకేతిక పదాల్ని అనువదించకుండ, ప్రతిలేఖనంలోనే రాయటం ఉత్తమమని పలువురి అభిప్రాయం.

అనువాదకుడు మూల గ్రంథ విషయాల్ని వెల్లడించటానికి తగిన ఇతఃపూర్వమే తయారు చేయబడిన పదాలు లక్ష్య భాషలో వున్నట్లయితే క్రొత్త పదాల్ని సృష్టించటానికి ప్రయత్నించరాదు. మూల గ్రంథంలోని పాతబడిన పదాలకి అర్థం తెలుసుకోక వాటిని లక్ష్యభాషలో అల్లే ఉపయోగించరాదు. అర్థం తెలియని పదాల్ని వదిలివేయటం మంచిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి పదాన్ని అనువాదం చేయనక్కరలేదు. ప్రాణ ప్రదాలైనా పదాలకి మాత్రమే అనువాదమివ్వాలి. ముఖ్యమైన పదాలని కూడ కొన్ని సందర్భాల్లో అనువదించనవసరంలేదు. పారిభాషిక పదాలకి సమానార్థకాల్ని తయారు చేయనవసరంలేదు. సామాన్యంగా అవి వ్యవహారంలో జీర్ణించు కొనిపోయి వుంటాయి.

అనువాదకుడు ఆత్మ స్థైర్యం, ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని కలిగుండాలి. అనువాద గ్రంథంలో అనువాదకుని ముద్ర కన్పించాలి. అనువాదమైనా అతని ప్రత్యేకతని కలిగుండాలి. స్వతంత్ర శైలిని కలిగుండాలి.

అనువాదకుడు అనువాదాన్ని శాస్త్రీయ పద్ధతుల్లోనే అనువదించాలి. ప్రతి చిన్న విషయానికి తగిన ఆధారాల్తో నిరూపించి అర్థవంతంగా అనువదింప గలిగినవాడై వుండాలి.

ఉత్తమ అనువాదకుడు - ముఖ్య లక్షణాలు :

ఉత్తమ అనువాదకుల విషయమై భిన్నాభిప్రాయాలు భిన్న కాలాల్లో ఉంటూనే వున్నాయి.

ఉత్తమ అనువాదకుడు సాధారణంగా చేర్పులు మార్పులు లేక యథాతథాభిప్రాయాల్ని సూటిగ స్పష్టంగా సంపూర్ణంగా అన్ని విషయాల్ని అనువాద గ్రంథంలో వెల్లడింపగలిగుండాలి. అట్టివాడు విశ్వజనీనమైన అనువాదకుడుగ పరిగణింపబడతాడు. అతని గ్రంథాలు విశ్వాస పాత్రాలవుతాయి.

ఉత్తమ అనువాదకుడు అనువదించిన గ్రంథం అనువాద గ్రంథం వలె కాక లక్ష్య భాషల్లో స్వతంత్ర గ్రంథంగా ప్రత్యక్షమై ఆ గ్రంథకర్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోని విశిష్టతని వ్యక్తం చేస్తాడు. ఇట్టి గ్రంథాన్ని చదివేటప్పుడు పాఠకునికి తాను అనువాద గ్రంథాన్ని చదువుతున్నాను అనే భావం రాకూడదు.

ఉత్తమ అనువాదకుడు మూల గ్రంథ విషయాల్ని స్వతంత్రానువాద పద్ధతిని అవలంభించి మూల గ్రంథ వైశిష్ట్యాన్ని లక్ష్యభాషలో ప్రతిబింబింపజేయ గలిగుండాలి. మూల గ్రంథం పొందిన ఆదరణ, గౌరవాదుల్నే అనువాద గ్రంథం పొందగలిగితే అది ఉత్తమ అనువాదంగాను ఆ అనువాదకుడు, ఉత్తమ అనువాదకుడుగాను పరిగణింపబడుతాడు.

ఉత్తమ అనువాదకుడు మూలగ్రంథాన్ని శాస్త్రీయ పద్ధతిలో అనువదించి, మూలగ్రంథస్థ విషయాల్ని లక్ష్యభాషలో యథాతథంగా ప్రతిబింబింపజేయా .

ఉత్తమ అనువాదకుడు మూలగ్రంథంలోని విషయాల్ని సులభ శైలిలో సహజత్వం ఉట్టిపడేట్లు పండిత, పండితేతరులకి అర్థమయ్యేట్లు అనువదించాలి.

ఉత్తమ అనువాదకుడు మూలగ్రంథంలోని భావ వ్యక్తీకరణకి కావలసిన వివిధ విజ్ఞాన సాధన సామగ్రుల్ని ఉపయోగిస్తుండాలి.

అనువాదకుడు అధిక శ్రద్ధ వహించి అతనికి ఏ భాషలో అత్యంత ప్రీతి, అభిలాషలున్నవో ఆ భాషకి సంబంధించిన గ్రంథాల్ని ఆనాటి వరకు ప్రచురితమైన వాటిని యథార్థ విషయాల్ని క్షుణ్ణంగా తెలిసికొని ఉండాలి.

అనువాదకుడు అనువదించటానికి తగిన సామగ్రిని కలిగుండాలి. సాహిత్య, శాస్త్ర, సాంకేతిక పదాల్ని ఆయా సందర్భాలకి తగినట్లు అన్వయింపగలిగిన శక్తి సామర్థ్యాన్ని కలిగుండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదాన్ని వృత్తిగా స్వీకరించిన అనువాదకుడు చేసే అనువాదాలు ఎనిమిది రకాలుగ రూపొందుతాయి. ఈ ఎనిమిది రకాల్లో ఏదో ఒకదాన్ని ఎన్నుకొని దానిలో ఒక్కొక్కరొక్కొక్క ప్రత్యేకతని సంపాదించుకొంటారు.

అనువాదకుడు ఉదార స్వభావుడై కుశాగ్ర బుద్ధిగలవాడై తత్త్వ వివేచనాపరుడై కొత్త పోకడల్లో అభిరుచి కలవాడై ఉండాలి.

అనువదించటానికి స్వీకరించిన గ్రంథాన్ని క్షుణ్ణంగా పఠించి గ్రంథానువాదానికై కష్టపడి దీక్షగా పనిచేయాలనే అభిలాషని అనువాదకుడు కలిగుండాలి.

అనువాదకుడు విచక్షణా జ్ఞానసంపన్నుడైనా ఇతరుల్తో సంప్రతించి సలహాల్ని గ్రహింపగలిగిన వాడుగా ఉండాలి.

అనువాదకుడు శీఘ్రంగాను, స్పష్టంగాను దృఢంగాను, క్రమంగాను టైపు చేయగలవాడై ఉండాలి.

అనువాదకుడు మూలగ్రంథ భాషలోని పదజాలాల ఉచ్చారణా విధానాల్ని తెలుసుకొని ఉండాలి. అప్పుడతడు యుక్తమైన స్థల వ్యక్తి నామాదుల్ని యథాతథంగా ఆయా భాషల్లో ఉచ్చారణా విధేయంగానే అనువదిస్తాడు.

అనువాదకుడు మూల లక్ష్యభాషల్లో సంపూర్ణమైన భాషా సాహిత్యాదుల జ్ఞానాన్ని పొందుండాలి. యథార్థ స్పష్టంగా విషయాల్ని పరిశీలించి పరిశోధించి పర్యవేక్షించి ఆయా విషయాల్ని స్పష్టంగా వ్యక్తీకరిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదకుడు వృత్తి సంస్థలకి సమీపంలో ఉండాలి. అనువాద వృత్తి సంస్థల్లోని అనువాదకులు తదితర సంస్థల వ్యక్తుల్తో పరిచయాన్ని గలిగి వారివారి అనుభవాల్ని పరస్పరం వెల్లడించుకోవటంవల్ల ఎన్నో నూతనాంశాల్ని తెలుసుకొంటారు.

ఉత్తమ అనువాదాల్ని అందరు సర్వదా ఆదరిస్తారు. ప్రఖ్యాత రచయితలు సృష్టించిన సారస్వత విజ్ఞానాన్ని అందరికి సువ్యక్తపరచ టానికి ఉత్తమానువాదాలు సర్వదా తోడ్పడతాయి. అన్ని భాషల్లోను అనువాదాలెక్కువైతే సారస్వత ప్రపంచంలో కల్పింపబడ్డ అడ్డు గోడ తొలగిపోతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. ఆధునిక అనువాదకులు

నేడు సాంకేతిక విషయాలు ఎక్కువగ అభివృద్ధి చెందుతున్నాయి. సామాన్యులకి శాస్త్ర, సాంకేతిక విషయాల్ని సూటిగ అర్థమయ్యేట్లు చెప్పాల్సి వస్తుంది. విద్యావేత్తలకి వారివారి అభిరుచుల్ని అభివృద్ధి పరచుకోటానికే కాలం సరిపోవటం లేదు. ఇక సామాన్యుల్ని గురించి వాళ్ళెప్పుడు ఆలోచిస్తారు? అనే ప్రశ్న వస్తుంది, కాని కొందరు సంఘాన్ని గురించి అందులోని సామాన్యుల్ని గురించి ఆలోచించి వారి కోసం వారి జీవితాల్ని అర్పిస్తుంటారు. అట్టి వారిలో అనువాదకులు ముఖ్యులు. ఒక్కొక్కరొక్కొక్క విధమైన అనువాదాన్ని చేస్తారు.

1. సాంకేతికానువాదకులు (Technical Translators) :

ఈ తరహా అనువాదకులు సాంకేతిక పదాల్ని అనువదించటంలో ప్రత్యేకతని కలిగుంటారు. కార్యాలయాలకి, తంతి వార్తలకి, వ్యాపార సంస్థలకి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలకి, ఆర్థిక బ్యాంకు సంబంధమైన విషయాలకి సుంకాలట్టి మొదలైన వాటికి సంబంధించిన అనువాదాల్ని చేసే వారిని సాంకేతిక అనువాదకులంటారు.

2. శాస్త్రానువాదకులు (Scientific Translators) :

శాస్త్రాల్లో వీరికి ప్రత్యేక అనుభవముంటుంది. శాస్త్రాల్ని అనువదించటం అందరికి సాధ్యమయ్యే విషయం కాదు. భౌతిక, రసాయనిక, వృక్ష, మానవ, సాంఘిక, ఆర్థిక, గణన, గణాంక, భాషా శాస్త్రంలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనేక శాస్త్రాలున్నాయి. ఆయా శాస్త్రాల్లో ప్రత్యేకతని కలిగున్నవారే దాన్ని చక్కగా అనువదించగలుగుతారు. శాస్త్రానువాదంలో ఒకరు అనువదించిన దాన్ని అందరు అనువాదకులు అంగీకరించేటట్లుండాలి.

3. సాహిత్యానువాదకులు (Literary Translators)

సాహిత్యానికి సంబంధించిన అనువాదాల్ని చేసేవారు సాహిత్యాను వాదకులు. నవలలు, నాటకాలు, పద్యాలు, వ్యాసాలు, జీవిత చరిత్రలు, కథలు - మొదలైనవన్నీ సాహిత్య ప్రక్రియలే. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే సాంకేతికేతరాలైన విషయాల్ని వీరు అనువదిస్తారు. అన్ని భాషల సాహిత్యాల్లో ఎంతో కొంత పరిజ్ఞానముండాలి. అప్పుడే పటిష్ఠంగా అనువదించగలుతారు.

4. సభానువాదకులు (Conference Translators) :

వీరు సభల్లో ఇవ్వబడ్డ ఉపన్యాసాల్ని అప్పటికప్పుడు ఒక భాష నుండి మరొక భాషకి తర్జుమా చేస్తుంటారు. వీరు నివేదికల్ని ఉపన్యాసాల్ని, సభాపత్రాల్ని వాటి ముఖ్యాంశాల్ని సభాకార్యక్రమ సంగ్రహాల్ని కూడ ఆయా సందర్భానుసారంగా అనువదిస్తుంటారు. మిగిలిన అనువాదకులకన్నా వీరికి కొంత చురుకైన సూక్ష్మబుద్ధి ఉండాలి. మిగిలిన అనువాదకులు వారికిష్టమొచ్చిన కాలంలో, వారికిష్టమొచ్చినంత కాలాన్ని తీసుకొని అనువదిస్తారు. కాని, వీరు అప్పటికప్పుడు అను వదించాల్సి వుంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. స్వతంత్రానువాదకులు (Freelance Translators) :

వీరు అనువాదం ఒక వృత్తిగా గ్రహించి ఒక సంస్థ నేర్పరచుకొని శాస్త్ర, సాంకేతిక, సారస్వతాది విషయాల్ని సూటిగ స్పష్టంగా అనువదించే సామర్థ్యాన్ని కలిగుంటారు. సాహిత్య, సాంకేతిక విషయాల్ని సునిశిత బుద్ధితో సూక్ష్మ పరిశీలనతో సూటిగ అర్థాలు స్ఫురించేట్లు వీరు స్వతంత్రాను వాదం చేస్తారు.

6. పత్రికానువాదకులు (Magazine Translators) :

వీరు అన్ని విధాలైన పత్రికా విషయాల్ని అనువదిస్తారు. పత్రికలకి సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకొని వీరు నిపుణులై ఉంటారు. పత్రికానువాదాలే వీరి ప్రధాన కార్యాలు. వివిధ భాషల్లో వచ్చే పత్రికల విషయాన్ని అనువదించాలి. నిపుణులు, రాజకీయ వేత్తలు, పరిపాలకులు చెప్పిన విషయాన్ని అనువదించాలి. ఈ అను వాదం పాఠకుల్ని ఆకర్షించే విధంగా ఉండాల. ఆ పత్రిక ఏ విషయానికి సంబంధించినదనే విషయంపై వారనువదించే విషయం ఆధారపడి ఉంటుంది.

7. వర్తక వ్యాపార విషయానువాదకులు (CommercialTranslators) :

వీరు వర్తక వ్యాపారాలకి, బ్యాంకు విదేశ వస్తుమారక సంస్థ ప్రయాణ వసతుల కేర్పాటుచేసే సంస్థల్లో వర్తక సంబంధమైన విషయాల్ని అనువదిస్తారు. వర్తకానికి సంబంధించి ప్రతి భాషల్లో ఎన్ని సంకేతాలు పయోగిస్తున్నారో వాటినన్నింటిని వీరు తెలుసుకొని స్పష్టంగా అను వదిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. యోగ్యతాపత్రానువాదకులు (**Certificate Translators**) :

యోగ్యతా పత్రాల్ని వాస్తవికత నిరూపించే పత్రాల్ని మాత్రం అనువదిస్తారు. వీరు న్యాయశాస్త్ర సంబంధమైన పత్రాలు గాని జనన మరణ వివరాల్ని తెలియజేసే పత్రాల్ని గాని వివాహాహ్వానాది పత్రాలు గాని అనువదిస్తారు. ఈ కోవకి చెందిన అనువాదకులు ప్రస్తుతం జర్మనీ లోను, నెదర్లాండులోను ఉన్నారు.

9. ప్రకటనానువాదకులు (**Advertisement Translators**) :

ఈ కోవకి చెందిన అనువాదకులు ఏ ప్రకటనలు ప్రజల్ని ఆకర్షిస్తాయో తెలుసుకోనుండాలి. తరువాత వీరు ఒక భాషలో ఒక వస్తువుకున్న ప్రకటనని అదే విధంగా మరొక భాషలోకి అనువదించి ఆకర్షింపజేయాలి.

ఉదా :

Horlicks కి హిందీలో ఉండే ప్రకటన విషయాన్ని అదే విధంగా తెలుగులోకి అనువదించాలి.

10. సహాయానువాదకులు (**Aid Translators**) :

ఈ అనువాదకులు దేశాధికారులిద్దరు మాట్లాడేటప్పుడు వారు మాట్లాడే విషయాన్ని పరస్పరం అనువదించి చెప్తుండాలి. వీరు అధికారులు మాట్లాడే విషయాల్ని శుణ్ణంగా గ్రహించి శీఘ్రంగా అనువదిస్తారు. భావంలో గాని, వ్యక్తీకరణలో గాని అధికారుల ప్రతిష్ఠకి హెచ్చుతగ్గులు రాకూడదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. తెలుగులో అనువాదాల పుట్టు పూర్వోత్తరాలు - అభివృద్ధి

తెలుగు సాహిత్యం అనువాదంలో ప్రారంభింపబడిందని చెప్ప వచ్చు. కవిత్రయ మహాభారతం వ్యాసకృత భారతానికి అనువాద గ్రంథమని కవిత్రయ భారతంలో మొదలైన తెలుగు అనువాదం నేటి వరకు కొనసాగుతూ రావటమేకాక అభివృద్ధి చెందిందని చెప్పాలి. తెలుగులో నన్నయ తర్వాత పేర్కొనదగిన అనువాదకుడు నన్నెచోడుడు. నన్నెచోడుడు శివకవులకి చెందినవాడైనా శివకవుల్లో ఎక్కువ అనువాదాలు కన్పించవు. శివకవుల్లో ఒకడైన పాల్కురికి సోమన అనేక క్రొత్త ప్రక్రియల్ని చేపట్టాడే తప్ప. అనువాదప్రక్రియని ఎక్కువగా ఆదరించి నట్లు లేదు. పాల్కురికి సంస్కృత, కన్నడ భాషల్లో కావ్యాలు రాశాడు. వాటిని అనువాద గ్రంథాలుగా చెప్పలేము. తరువాతి కాలంలోని వాడైన గోన బుద్ధారెడ్డి రంగనాధరామాయణాన్ని సంస్కృతంనుండి తెలుగున కను వదించాడు. తిక్కన యుగంలో తిక్కన నుండి అతని సమకాలీనులైన కేతన, మారన, మంచన అందరూ అనువాద గ్రంథాల్ని రాశారు. ఎఱ్ఱన యుగంలోను, శ్రీనాథయుగంలోను ఒక తరహా అనువాదాలు వెలు వడ్డాయి. రాయల యుగంలో వెలువడ్డ అనువాదాలు పూర్వపు అనువాదాల కంటె భిన్నంగా వున్నాయి. దక్షిణాంధ్ర యుగంలో, క్షీణయుగంలో కూడా అనువాదాలు వెలువడ్డాయి. వాటిలో కొన్ని పేలవంగాను, యథాతథంగాను ఉన్నాయి. ఈ యుగం వరకు సాహిత్యపరమైన అనువాదాలే ఎక్కువగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్పిస్తున్నాయి. నిజం చెప్పాలంటే స్వతంత్ర గ్రంథం ఒకటి కూడా వెలువడలేదనే చెప్పాలి. ఈ కాలంలోని గ్రంథాలు ఏదో ఒక విధంగా ఎంతో కొంత సంస్కృత కావ్యాలకి అనువాదాలై ఉంటాయి. కనీసం కథనైనా, భావాన్నైనా సంస్కృతం నుండి గ్రహిస్తుండటం జరుగుతుండేది.

తిక్కన యుగం వరకే కాక, ఎఱ్ఱన యుగం మొదలుకొని శ్రీనాథ యుగం వరకు వెలువడ్డ గ్రంథాలు పూర్తిగా అనువాద గ్రంథాలనే చెప్పవచ్చు. ఈ అనువాదాలు స్వతంత్రానువాదాలుగాను, భావానువాదాలుగాను వున్నాయి. శ్రీనాథుని అనువాదాల్ని ప్రతిలేఖనాలని కూడా విమర్శించిన వారు లేకపోలేదు. ఈ విధానం ప్రబంధయుగంలో కొంత వరకు తగ్గిందని చెప్పవచ్చు. ప్రబంధ కవులు కేవలం కథని మాత్రం గ్రహించి సొంతంగా కావ్యాలు రాశారు. కాబట్టి ఇవి అనువాదాలు కావని చెప్పటంలో సందేహపడాల్సి ఉంటుంది. పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నం; రవివర్మగారి ప్రద్యుమ్నాభ్యుదయానికి అనువాదం కాదనటానికి విమర్శకులు విఫల ప్రయత్నం చేశారు. కళాపూర్ణోదయం మాత్రం ఆయన సృష్టేనని చెప్పవచ్చు.

క్షీణయుగంలో మాత్రం అనువాదాల కన్నా సొంత కావ్యాలే ఎక్కువగా వచ్చాయని చెప్పవచ్చు. ఈ యుగంలోనూ అనువాదా లెక్కువగా లేకపోలేదు. కాని కవులు సొంతంగా రాయటం వల్లనే కవిత్వం క్షీణదశకి వచ్చిందని పండిత ప్రకాండుల అభిప్రాయం. అదెట్లన్నా ఈ కాలంలో వచ్చిన అనువాదాల్లో ఎక్కువ యథాతథానువాదాలే.

ఆధునిక యుగాన్ని గురించి ఆలోచిస్తే ఈ కాలంలో ఆయా యుగాల్లో రాయబడ్డ గ్రంథాన్ని తిరిగి సృష్టించటమే కాక, క్రొత్త సృష్టిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా చేశారు. చిన్నయ సూరిలాంటి వాళ్ళు ఆంధ్ర శబ్ద చింతామణిలాంటి వ్యాకరణ సూత్రాల్ని అనువదించటమే కాక, నీతి చంద్రికగ హితోప దేశాన్ని అనువదించారు. శ్రీపాదకృష్ణమూర్తి లాంటివారు అనువాదమే వృత్తయినట్లు భారత, భాగవత, రామాయణాలన్నిటినీ అనువదించారు. కందుకూరి వీరేశలింగం పంతులు రాసిన పుస్తకాల్ని చూస్తే ఆయన తెలుగులో నవల; కథ, ప్రహసనం నాటకం. విమర్శ, స్వీయచరిత్రల్ని ప్రవేశపెట్టాడు. ఇవన్నీ ఆంగ్ల భాషా పరిచయ ప్రభావం వలన ఏర్పడి నవే. ఈయన రాసిన "రాజశేఖర చరిత్ర" అనే నవల వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్ (Vikar of wakefield) అనే ఆ నవలకి అనువాదమని విమర్శ కులభిప్రాయము. ఆయన అనేక కథల్ని ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించారు. సంస్కృతం నుండి శకుంతల నాటకాన్ని, విగ్రహాన్ని అనువదించారు. తరువాత వచ్చిన గురజాడ లాంటి కవులు స్వతంత్ర గ్రంథాల్ని కొన్నిటిని రాసినా అనువాదాలుకూడా చేయకపోలేదు. గురజాడ ఆంగ్లం నుండి అనేక కవితల్ని ఆంధ్రీకరించాడు ఒక వైపు ఆంగ్లం నుండి అనువాదాలు వస్తున్నా మరో వైపు మృచ్ఛకటికం, ముద్రారాక్షసం లాంటి సంస్కృత నాటకాలు కూడా ఆంధ్రీకరింపబడ్డాయి. వేదంవారు హర్ష నాటక త్రయాన్ని, మల్లాది సూర్యనారాయణశాస్త్రి ఉత్తర రామచరిత్ర నాటకాన్ని అనువదించారు. పానుగంటి, తిరుపతి వేంకట కవులు అనేక సంస్కృత నాటకాల్ని అనువదించారు. ఆధునిక యుగంలో కేవలం సాహిత్య సంబంధానువాదాలే కాకుండా గణిత, గణాంక, చరిత్ర, రాజకీయ. మనస్తత్వ, వైద్య శాస్త్ర సంబంధిత గ్రంథాలు అనేకం అనువదింపబడు తున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. తెలుగు అనువాదాలు

ప్రాచీన అర్వాచీన కాలాల్లో పద్యం నుండి పద్యానికి వచనం నుండి వచనానికి, పద్యం నుండి వచనానికి, వచనం నుండి పద్యానికి, పదం నుండి నాటకానికి, నాటకం నుండి పద్యానికి వచ్చిన అనువాదాల్ని క్రింది విధంగా చూపవచ్చు.

పద్యం > పద్యం
పద్యం > వచనం
పద్యం > నాటకం

వచనం > వచనం
వచనం > పద్యం
వచనం > నాటకం

నాటకం > నాటకం
నాటకం > పద్యం
నాటకం > వచనం

పద్యం - పద్యం (**Poetry to Poetry**) :

తెలుగు సాహిత్య స్థాపకుడు నన్నయ వ్యాస భారతాన్ని అనువదించటం నుండి నేటి ఆధునిక కవుల వరకు పద్య కావ్యాల్ని పద్య కావ్యాలుగా అనువదించటం తెలిసిన విషయమే. వీరి అనువాదాలవల్ల క్రింది విషయాలు తెలుస్తున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. భారతం శ్లోకాల రూపంలో ఉంది. దాన్ని నన్నయ పద్య రూపంలో అనువదించటానికి ప్రారంభించాడు. శ్లోకానికి పద్యానికి తేడా లేదని పండితుల అభిప్రాయం. నన్నయ సంస్కృత వృత్తాల్ని తెలుగులోకి తీసుకు రావటం ఆయన కావ్య విషయాన్నేగాక సంస్కృత రీతిని కూడ తెలుగులోకి తెచ్చాడు.

2. ఈయన సంస్కృత భారతానికి అనేక మార్పులు కూర్పులు చేశాడని ప్రతీతి. కాని, ఇది ఎంతవరకు నిజమనే విషయం ఆయన అనువదించిన సంస్కృత ప్రతి ఏదో చెప్పగలిగితే కాని తెలియదు.

3. నన్నయ తన ఆంధ్రీకరణలో ఎక్కువ సంస్కృత పదాల్ని వాడుకున్నాడు.

4. నన్నయ సంస్కృత భారతాన్ని మొత్తం మీద సంక్షిప్తం చేశాడని చెప్పొచ్చు.

5. వ్యాసుడు వేదమంత్రాల్తో సంబంధం కలిగి ఉండటంవల్ల తన రచనల్లో అనేక మంత్రాల్ని చొప్పించాడు. ఈ మంత్రాల్ని నన్నయ తప్పించాడు.

6. ఇంకా కథతో ప్రత్యక్ష సంబంధం లేని ఉదంకుని గురువుల వంశ పరంపరని అనువదించలేదు.

7. దుష్యంత జన్మవృత్తాంతం ఒక సర్గలో ఉన్నదాన్ని ఒక సీస పద్యంతో ముగించాడు.

8. కొన్నిసార్లు మూలాన్ని పెంచి అనువదించినట్లు కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

పాండురాజు మరణానికి ముందు చేసిన వసంత వర్ణన సంస్కృతంలో —

"సుపుష్పిత వనేకాలే కదా చిన్మధు మాధవే" — అనే శ్లోకానికి

కమ్మని లతాంత ముంతు మ్మొనసి వచ్చుచు —

చందన తమాల తరులందు నగరు ద్రుమములందు —

అని రెండు లయగ్రాహి పద్యాల్ని రాశాడు. ఇది సంస్కృతానికి రెండింతలు. ఇదే విధంగా

ప్రహృష్ట మనసం తత్ర విచారం — అనే శ్లోకానికి

చారు సువర్ణ హాసి నవచంపన్ — అని ఉత్పలమాలని రాశాడు.

మూలంలోని "రాజీవలోచనాం" అన్న ప్రయోగానికి లక్ష్యంలో "అంభోరుహ నేత్ర" అని ప్రయోగించాడు. ఇందులో పదమార్పిడి తప్ప అర్థంలో మార్పులేదు.

10. కొన్ని చోట్ల నన్నయ మూలానికి మెరుగులు దిద్దాడు.

ఉదా :-

పాండురాజుకు శాపం వచ్చిన తరువాత కుంతి పాండురాజుకు రక్షణగా వుంటుంది. ఒక నాడు మాద్రిని చూచి పాండురాజు మోహితుడవు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాడు అపుడు కుంతి ఏమైందన్న విషయం మూలంలో లేదు. దానికి నన్నయ "ఒక నాడు కుంతీదేవి బ్రాహ్మణ భోజనంబు చేయించుచుండి మాద్రి రక్షణ యందు నేమరియుండు నవసరంబున" అని కారణం వివరించాడు.

11. నన్నయ కొన్ని చోట్ల యథాతథంగా అనుసరించాడు.

శ్లో॥ "నవనీతం హృదయం" - అనే శ్లోకాన్ని

ఉ - నిండు మనంబు నవ్య నవనీత సమానము - అని అనువదించాడు.

ఇక్కడ శ్లోకంలో భావాన్ని మాత్రం అనువదించాడు. కాబట్టి దీన్ని భావానువాదమనవచ్చును.

12. పాత్రచిత్రణంలో కూడ నన్నయ మూలానికి మించి రాశాడు. కర్ణుని జన్మ వృత్తాంతంలో

శ్లో॥ ఏకాగ్ర చింతయా -

ఈ శ్లోకంలో కుంతి కర్ణుని ప్రసవించిన తరువాత బిడ్డని ఏం చేయాలనే విషయాన్ని గురించి ఆలోచిస్తుంది.

దీన్నే నన్నయ అనువాదంలో ముందుగా కుంతి చేసిన పొరపాటుకు కారణాలు వెతుక్కుంటూ తర్కించుకొనేటట్లు చేశాడు.

త॥ ఏల యమ్మని నాకు నిచ్చె నిమంత్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వితర్కం తర్వాత శ్లోక భావాన్ని వసంత తిలకంలో వివరించాడు. ఇంకా అవసరం అయినప్పుడు శకుంతలా వృత్తాంతంలో మూలాన్ని పూర్తిగా మార్చేశాడు.

ఈ విధంగా నన్నయ కొన్ని చోట్ల మూలానికి అనుగుణంగా భావార్థంతో, చేర్పుల్తో, మార్పుల్తో ఉత్తమ అనువాదాన్ని చేశాడు.

తిక్కన అనువాదం :-

నన్నయ కాలం నాటికి తిక్కన కాలం నాటికి తెలుగు భాషలో ఎంతో మార్పు వచ్చింది. భారతాన్ని పూర్తి చేయదలచుకొన్న తిక్కన అరణ్య పర్వ శేషాన్ని కొన్ని కారణాంతరాల వల్ల వదిలివేసి మిగిలిన శ్లోకాలన్నింటిని అనువదించాడు. మొత్తం తిక్కన అనువాదంలో తెలుగు పదాలు ఎక్కువగ ఉండటం, క్రొత్త పదాలు ప్రవేశించటం మొదలయిన లక్షణాలు కన్పిస్తున్నాయి. ఈయనవి కూడా నన్నయ వలె స్వతంత్రానువాదమేనని చెప్పొచ్చు.

1. సంస్కృతంలో మంచి శ్లోకాలుగా భావింపబడుతున్న కొన్నిటిని వదిలివేశాడు. బహూశ ఆయనకి రుచించి వుండకపోవచ్చు. లేదా వాటిని వదిలి వేయటం వల్ల నచ్చిన నష్టమేమి లేకపోవటం కావచ్చు.

ఉదా :-

యథా ధేను సహస్రేషు - తర్వాత అర్జునుడు విరటుని కొలువులో ప్రవేశించేటపుడు శతం, శతాన్య, పితృ, మాతృ వర్తిత మొ॥ శ్లోకాలు చేర్చబడ్డాయి.

2. తిక్కన శివ. విష్ణు సహస్ర నామాల్ని సనత్సు జాతీయాన్ని భగవద్గీతని వదిలివేశాడు. దీనికి కారణం ఇవి కథకి ఏ మాత్రం దోహదం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయక పోవటంకాదు కదా అనవసరం కూడా. భగవద్గీత సారాన్ని వెనుకటి పర్వాల్లో చెప్పదలుచుకొన్నాడు. అంతేగాక విషయాన్ని అంతటిని మధ్యలో యిరికించటం బాగుండదు. దీన్ని బట్టి తిక్కన అవసరానవసర భావాన్ని గుర్తించి, మూలార్థం చెడకుండా రచించాడని చెప్పవచ్చు.

3. తిక్కన ధర్మరాజు జమ్మి చెట్టుపై తమ అస్త్రాల్ని ఉంచి బంధనం చేయటం లాంటి మూల విషయాల్ని అనవసరమంటూ వదిలేశాడు.

4. మూలంలో లేకున్నా తిక్కన పాండవుల్ని విరాటుని కొలువులో క్రమపద్ధతిలో చేర్చాడు.

5. యుద్ధ పంచకం తర్వాత చాలా సంక్లిప్తం చేశాడు.

తిక్కన అనువాదంలో మనకు నన్నయ కన్నా స్వతంత్రత ఎక్కువగా కన్పిస్తుంది. చాలా భాగాలు వదిలి వేయటాన్ని బట్టి అనవసరమైన విషయాన్ని కావ్యంలో ఇరికించకుండటం ఉత్తమ అనువాదకుని లక్షణం.

భారతానువాదంలో మధ్యస్థుడు, కవిత్రయంలో చివరివాడయిన ఎఱ్ఱన అనువాదాన్ని గురించి అంతగా తెలియదు. ఆయన నన్నయ, తిక్కనల మార్గాన్నే అనుసరించాడు. ఆయన అనువదించిన దానిలో ఆఖ్యానాలే ఎక్కువ కాబట్టి అనువాదంలో పెద్ద మార్పు లేమి లేవు.

ఎఱ్ఱన హరివంశం సంస్కృత హరి వంశానికి అనువాదం. భవిష్య పర్వంలో సంక్షిప్తత కన్పిస్తుంది.

1. హరి పర్వంలో సృష్టి; ప్రతి సృష్టి మన్వంతరం మొ॥ పౌరాణిక భావాలు ఎక్కువగా వున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. విష్ణు పర్వంలో కృష్ణునికి సంబంధించిన కథలు చాలా వున్నాయి. హంసడిభకోపాఖ్యానం, వజ్రనాభుని కథ వదిలివేయబడ్డాయి. మిగిలిన భాగాల్ని స్వేచ్ఛగా అనువదించాడు. కాని, దీనికి సంస్కృతానికి సంబంధం లేదట. కథలేనందువల్ల వర్ణనలు ఎక్కువయ్యాయి.

తిక్కన తర్వాత శ్రీనాథుడు పోతన నన్నెచోడుడు మున్నగు తెలుగు కవులు సంస్కృతం నుండి తెలుగునకు కావ్యాలను అనువదించారు

పద్యం - వచనం (Poetry - Prose) :_

ప్రాచీన కాలంలో అందరూ పద్య కావ్యాల్ని, పద్య కావ్యాలుగా రాశారు తప్ప, వచనంగా రాయలేదు. కాని పద్య కావ్యాల్లోనే అంటే చంపూ కావ్యంలో కొంత గద్యం కూడ వుంది. కాని, ఈ గద్యాన్ని గద్య మనే ఉద్దేశంతో వాళ్ళు రాయటం లేదు. పండితులు అలా భావించనూలేదు. దాని క్కారణం అది పద్యంలాగానే సాగడం.

ద్విపద కావ్యాలుగా; యక్షగానాలుగా మాత్రమే మనం కావ్యాల్ని చూడవచ్చు ఏకామ్రనాథుని ప్రతాపరుద్రచరిత్రం తెలుగులో వచ్చిన వచన రచనల్లో మొదటిది. తర్వాత రాయవాచకం, కాబట్టి కావ్యాల్ని వచనంలో రాయటం కన్పించదు.

ఆధునిక కావ్యంలో చెప్పుకోదగ్గవి చిన్నయసూరి నీతి చంద్రిక లోని మిత్రలాభం, మిత్రభేదాలు, ఇవి హితోపదేశమనే సంస్కృత కావ్యానికి తెనుగు చేత, ఇది యథాతథానువాదం కాక భావానువాదమవు తుంది. తెలుగు భాషా పద్ధతిలో రాశారు. కథని మాత్రం మూలంలో నుండే గ్రహించాడు. కాని, కొన్ని నీతుల్ని ఈయన వదిలివేశాడు. ఈ హితోప దేశాన్నే వేదం వేంకటరాయశాస్త్రిగారు గద్య పద్యాత్మకంగా అనువాదం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశారు. ఇది కథలో మూలానికి కట్టుబడి వుంది. ఈ అనువాదంలో నీతులు చెప్పిన చోట్ల లో అంటే శ్లోకాలు పద్యాలుగను; కథ నడిచేటప్పుడు గద్యం గద్యంగానూ అనువదింపబడింది. చిన్నయ సూరి రాసినంత మనోహరంగా లేకపోయినా బాగానే వుంది. సంస్కృత హితోపదేశానికి సుబ్బరాజుగారు తెలుగులోకి వ్యాఖ్యానం రాశారు, ఇందులో శ్లోకాల అర్థాలు, భావం రాశారు, బలవంతంగా రాసినట్లుంది. రామాయణ, భారత, భాగవతాదులకి, కొన్ని ప్రబంధాలకి వచన రూపం ఏర్పడింది. అనేకులు అనేక విధాలుగా రాశారు. కొందరు కథని, భావాన్ని పాత్రల్ని మార్చి రాశారు.

సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు సారంగధర చరిత్రని గద్యంలో రాశాడు. ఆధునిక కాలంలో వచన రూపం లేని పద్య కావ్యమే లేదని చెప్పొచ్చు.

పద్యం నాటకం (Poetry - Drama) :-

పద్య కావ్యాలు నాటకాలుగా రాయబడడం ప్రాచీన కాలంలో ఎక్కువగా కన్పించదు. ఆధునిక కాలంలో పద్య కావ్యాలు కొన్ని నాటకాలుగా రచింపబడ్డాయి. తిరుపతి కవులు భారతాన్ని పూర్తిగా నాటకీకరించారు. ఈ నాటకం వాళ్ళ స్వంత బాణీ. ఇది స్వతంత్ర రచనే ననిపిస్తుంది. కథని మాత్రం సంస్కృత తెలుగు భారతాల నుండి గ్రహించి పాత్రల పోషణ భిన్నమైన ధోరణిలో నడిచింది.

ధర్మవరం రామకృష్ణమాచార్యులు రాసిన విషాద సారంగధరం పద్య కావ్యానికి నాటకరూపం. కథలో కొంత మార్పు కన్పిస్తోంది. ఇది గద్య సారంగధరానికి పద్య సారంగధరానికి వారధిగా వుంది. తెలుగు సారంగధర నాటకం మూలంగా మహారాష్ట్రంలోని కన్నడంలోని "కుమార రాముని కథ"లు రాయబడ్డాయని దీపాల పిచ్చయ్య శాస్త్రి ఊహించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని, తెలుగులోని కథకి గ్రీకు-రోమన్ భాషల్లో ఉండే యూరిపిడస్ రాసిన హిప్పోలిటస్ అనే విషాద రూపకంలోని కథ, రోమన్ నాటక కర్త సెనెకా రాసిన హిప్పోలిటస్ లేదా ఫేద్రా అనే విషాద రూపకంలోని కథ మూలమని అంటారు. అవి రెండు పేర్లు తప్ప పాత్రలు ఇవే. రుద్రాబట్ల ప్రకాశరావు సెనెకా కథనే తెలుగులో రాశారని ఊహించారు. దీనికి ఆధారాలు కూడా వున్నాయి. అందుకనే తెలుగులో విషాదాంతంగా రాయలేక మలుపు తిప్పిన కథల్ని ధర్మవరం రామకృష్ణమాచార్యులు విషాదాంతం చేసి మూలానికి కట్టుబాటుగా వుంచారు. శకుంతల నాటకం సంస్కృతంలో పద్యంగా తర్వాత నాటకంగా రాయబడింది. అది తెలుగులో పద్యంగా, నాటకంగా, వచనంగా రచింపబడింది. ఇందులోని కథని, పాత్రల్ని కవుల ఇష్టానుసారం మార్చివేయబడింది.

వచనం - వచనం (Prose - Prose) :— 7760

వచనానువాదం కూడా ప్రాచీన కాలంలో ఎక్కువ జరగలేదనే చెప్పొచ్చు. ఆధునిక కాలంలో అనేక ఆంగ్ల నవలలు తెనిగించబడ్డాయి. ఆంగ్ల భాష నుండే కాక తమిళ, కన్నడాది భాషల నుండి తెలుగులోకి, తెలుగు నుండి మిగిలిన సోదర భాషల్లోకి అనేక వచన కావ్యాలు, కథలు నవలలు అనువదించబడ్డాయి. బెంగాలీ భాషలోని శరత్ సాహిత్యాన్నంతటిని తెలుగులోకి అనువదించటం జరిగింది. అనువాదానికి మూలానికి ఎక్కువ తేడా కన్పించదు. చందమామలోని కథలు సుమారు 10 భాషలకి పైగా అనువదింపబడుతున్నాయి. ఇవన్నీ యథాతథానువాదాలు. విపుల పత్రికలో అన్ని భాషల కథల్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. ఇవి కూడా యథాతథానువాదాలే, అయినా తెలుగు భాషా సిద్ధాంతాలకి కట్టుబడి వుంటాయి. ఆంగ్ల నవలల్ని గురించి చెప్పనవసరం లేదు. ఆంగ్లం నుండి మూల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథలు గ్రహింపబడి అనేక డిటెక్టివ్ నవలలు రచింపబడ్డాయి. శాస్త్రీలకీ, వైద్యానికి సంబంధించిన గ్రంథాలు అనేకం అనువదించబడ్డాయి. ఆధునిక వచన కవిత్వాలు, అనేకం రష్యన్ ఆంగ్ల భాషల నుండి సోదర భాషల నుండి అనువదింపబడ్డాయి. శ్రీ శ్రీ గర్జించు రష్యా కవిత - The soviet ais ferle has go into action -కి అనువాదం

వచనం – పద్యం (Prose - Poetry) :- వచనాలు వెలువడటమే కష్ట తరమైన రోజుల్లో వచనం నుండి పద్యానికి అనువదించబడిన కావ్యాలు కన్పించటం దుర్లభం. 16వ శ॥లో కాశీవిశ్వనాథ నాయనయ్యవారి స్థానాపతిగారిచే రాయబడిందని చెప్పబడే రాయవాచక వచన గ్రంధానికి 18వ శ॥లో కుమార ధూర్జటి పద్యానుసరణం చేశాడు. ఈ మార్పిడిలో చాలా చోట్ల చారిత్రక విషయాలను వదిలి వేసినాడు. కొద్ది మార్పులు కన్పించినా ఇది యథాతథానువాదమే! ఆధునిక కాలంలో వెలువడుతున్నవన్నీ వచనాలే. ఇంక వచనాన్ని పద్యంగా అనువదించే వాళ్ళెవరు?

వచనం - నాటకం (Prose - Drama) :-

వచనం నాటకంగా రూపొందించటం కూడ తెలుగులో ఎక్కువగా కన్పించదు. తెలుగులో రాయబడిన నాటకాలకి పద్యంగానో, వచనంగానో మూలం వుండటం వలన నిక్కచ్చిగా ఇది మూలమని చెప్పగలిగిన పద్ధతిలో నాటక కర్తలు అనువదించలేదు. ఏకామ్రనాధుని ప్రతాపరుద్ర చరిత్ర అనే వచన కావ్యానికి వేదం వారు ప్రతాపరుద్రీయ నాటకాన్ని కూర్చారు. ఈ నాటకంలో అనేక మార్పులు చేశారు.

నాటకం – నాటకం (Drama - Drama) :–

సంస్కృతాంగ్ల భాషల నుండే గాక ఇతర భాషల నుండి కూడా అనేక నాటకాలు తెలుగులోకి అనువదింపబడ్డాయి. తిరుపతి వేంకటకవుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృచ్ఛకటికం, ముద్రారాక్షసం, వేదం వారి హర్షనాటకత్రయంల, మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి ఉత్తర రామచరిత్ర నాటకం మొ॥ వీరేశలింగం పంతులుగారి శకుంతల మిక్కిలి ప్రాచుర్యాన్ని వహించిన అనువాద నాటకాలు.

ఈ నాటక అనువాదంలో ఎక్కడా మార్పులు కన్పించవు. ఈ నాటకాలన్నీ సంస్కృత మర్యాదల్తో అనువదించబడ్డాయి.

ఆంగ్ల ప్రభావం వలన తర్వాత నాటకాల్లో కొంత మార్పు వచ్చింది అంత వరకు శుభాంతాలైన నాటకాలు విషాదాంతాలుగా మారాయి. షేక్స్పియర్ ట్రాజెడి ప్రభావంతో ఆయన నాటకాలే అనేకం అనువదించబడ్డాయి. అనువాదం కూడా మక్కీకి మక్కీగా వుంది. గ్రీకు, రోమను నాటకాలు కూడ కొన్ని తెలుగులోకి అనువదించబడ్డాయి. ధర్మవరం రామకృష్ణమాచార్యుల విషాద సారంగధర నాటకం, సెనెకా రాసిన హిప్పోలిటస్ లేదా ఫేద్రా అనే రోమను నాటకానికి సన్నిహితంగా వుందని రుద్రాభట్ల ప్రకాశ రావుగారు తమ సారంగధర చరిత్ర వ్యాసంలో రాశారు ఈ కథకి రోమన్ కథకి చాలా దగ్గరి సంబంధం వుంది. అంతే గాక, ఆ రెండు కథలు విషాదాంతాలే! కాని పాత్ర ప్రవేశాలు, సంభాషణలు తెలుగుతనానికి సంబంధించినవే.

నాటకం - పద్యం (Poetry-Drama) :

నాటకాలు పద్యాలుగా రూపొందటం ఆధునిక కాలంలో కన్నా మధ్య కాలంలో ఎక్కువగా కన్పిస్తుంది. నాటకాలు యథాతథంగా పద్య కావ్యాలుగా రూపొందలేదు. వాటి కథని మాత్రం గ్రహించారు. కొందరు సంభాషణల్ని యథాతథంగా పద్యాల్లో రాశారు. నాటకాల్లో కొన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యాలు, పాటలుండటం సహజం. అటువంటి వాటిని మాత్రం ఉన్నవి ఉన్నట్లుగనే అనువదించారు.

కొన్ని సంస్కృత నాటకాలు తెలుగు పద్యకావ్యాలుగా మారాయి. ఉదాహరణకు,

1. రాజశేఖరుడు రాసిన విద్ధ సాలభంజిక అనే నాటకాన్ని మంచన కేయూర బాహు చరిత్రగా రాశాడు.

2. త్రిపురాంతకుడు రాసిన ప్రేమాభిరామం అనే నాటకాన్ని క్రీడాభి రామంగా శ్రీనాధుడు మలిచాడు. ఇది మూలానికి దగ్గరగా ఉంది, కాని, అనేక చోట్ల మార్పులు కన్పిస్తున్నాయి.

3. కాళిదాసు రాసిన అభిజ్ఞాన శాకుంతలానికి పిన వీరభద్రుడు శృంగార శాకుంతలమనే ప్రబంధాన్ని రాశాడు.

4. కృష్ణ మిశ్రుని ప్రబోధ చంద్రోదయ నాటకాన్ని నంది మల్లయ. ఘంట సింగనలు ప్రబోధ చంద్రోదయమనే పేర ప్రబంధంగా రాశారు.

5. బొడ్డు చెర్ల చిన తిమ్మయ తన ప్రసన్న రాఘవ నాట్యప్రబంధాన్ని జయదేవుడు రాసిన ప్రసన్న రాఘవ నాటకం నుండి గ్రహించాడు.

6. తిమ్మ భూపాలుడు తన అనర్ఘ రాఘవమనే ప్రబంధాన్ని మురారి రచనైన అనర్ఘ రాఘవమనే నాటకం నుండే గ్రహించాడు.

7. సూరన తన ప్రభావతీ ప్రద్యుమ్న ప్రబంధాన్ని. రవివర్మ రాసిన ప్రద్యుమ్నాభ్యుదయం అనే నాటకం నుండి గ్రహించాడని విమర్శకుల అభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. శ్రీ శిష్టా రామకృష్ణ శాస్త్రి రాసిన శ్రీ వాసవదత్త వత్సరాజం అనే ప్రబంధానికి భాసుని ప్రతిజ్ఞా యౌగంధరాయణం, స్వప్నవాసవదత్త నాటకాలు మూలాలు.

ఈ నాటకాలన్నీ ప్రబంధాలుగా అనువదించటంలో కథని మాత్రం యథాతథంగా గ్రహించారు. పాత్రల్ని కూడా ఎక్కువగా మార్చినట్లు కనబడటంలేదు. సన్నివేశాలు మాత్రం మార్చబడ్డట్లు తెలుస్తుంది. ప్రబంధానికి అవసరమైన వర్ణనలు మాత్రం నాటకానికని అనిపించేట్లుండవు. మొత్తం మీద ఇవి అనువాదాలని చెప్పితేగాని అనువాదాలని తెలియటం లేదు. ఆంగ్లం నుండి నాటకాలేవీ పద్యాలుగా అనువదించబడలేదు.

నాటకం - వచనం (**Drama-Prose**) :

నాటకాలనేకాలు వచనకావ్యాలుగా రూపొందాయి. కాని ఏ నాటకానికి ఏది అనువాదం అని తేల్చి చెప్పటం కష్టం. ప్రాచీన కాలంలో ఏదైనా అనువదిస్తే సులభంగా తెలుసుకోవచ్చు. ఆధునిక సాహిత్యానువాదాల్లో అందరూ సొంతంగా రాశామనే పేరు తెచ్చుకోవాలనే ఉద్దేశంతో అనువదించినా చెప్పరు. కావాలని మూలాన్ని అటుఇటుగా మార్చి రాసేస్తున్నారు. పైపెచ్చు తెలుగు సాహిత్యం ఎక్కువ పురాణ కథలకి సంబంధించింది. అందువల్ల పురాణ కథల్ని పద్యవాక్యాలుగా, నాటకాలుగా, వచన కావ్యాలుగా అనేక మంది రాసిందాన్నే తిప్పించి మళ్ళించి రాశారు. అనేక మంది నాటకాల్ని వచనంగా రాశారు. కాని, అవి అనువాదాల్లా కన్పించడం లేదు. షేక్స్పియర్ నాటకాలు కొన్ని వచన కావ్యాలుగా అనువదింపబడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

Othello, Macbeth, Tempest మొ॥ కాని, ఇవి అనువదింపబడ్డట్లు చాల మందికి తెలియదు.

అనువదించబడిన నాటకాలు వచనంలో యథాతథంగా ఉన్నాయి. సంస్కృత నాటకాల్లో ఉండే శ్లోకాలు కూడ వచనంగా మార్చబడ్డాయి. ఈ అనువాదాల్లో ఎక్కువ భాగం భావానువాదాలకు చెందుతాయి. యథాతథానువాదాలుగా కన్పిస్తున్నాయి.

విషయానుసరణ అనువాదాలు **(Subject-Wise Translations) :**

ప్రాచీన కాలంలో వెలువడ్డ అనువాదాలన్నీ దాదాపు సాహిత్యపరమైనవే! కాని, ఇపుడు సాహిత్యానువాదాల్తోపాటు అనేకమైన ఇతర విషయాలకి సంబంధించిన అనువాదాలు కూడా వస్తున్నాయి. ఈ అనువాదాల్ని విషయాల్ని బట్టి అనేక రకాలుగా విభజింపవచ్చు.

1. సాహిత్యానువాదాలు (Literal Translations)
2. చారిత్రకానువాదాలు (Historical Translations)
3. శాస్త్రానువాదాలు (Scientific Translations)
4. గణితానువాదాలు (Mathematical Translations)
5. గణాంక శాస్త్రానువాదాలు (Statistical Translations)
6. రాజకీయానువాదాలు (Political Translations)
7. ఆర్థికానువాదాలు (Economical Translations)

10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. సాంకేతికానువాదాలు (Technological Translations)

9. సాంఘికానువాదాలు (Sociological Translations)

10. మనస్తత్వానువాదాలు (Psychological Translations) వగైరా వగైరా ॥

ఇలా విషయాన్ని బట్టి అనువాదాల్ని ఎన్ని విధాలుగానైనా విభజింపవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. కవిత్రయానువాదం

ఒక భాష నుండి గ్రహించిన శబ్దార్థాలకి మరొక భాషలో సమానార్థకాలైన పదాల్ని చెప్పటమే అనువాదమనే అభిప్రాయం ఆధునికుల్లో ఏర్పడింది.

తెలుగు అనువాదాన్ని చరిత్ర దృష్టితో చూస్తే మూడు విధాలుగా విభజించవచ్చు.

ప్రాచీన కాలంలో వచ్చిన తెలుగు అనువాదాలకి మూలం సంస్కృత గ్రంథాలు. ఆధునిక కాలంలో వచ్చిన గ్రంథాలకి మూలం ఆంగ్ల గ్రంథాలు.

నన్నయ్య కాలంలోని అనువాదం స్వతంత్రం అనువాదం పేరిట కవిత్రయంవారు పూర్తిగా స్వతంత్ర పద్ధతినే అవలంభించారు. అంటే అప్పటికి అనువాదానికి నిర్వచనాలు గాని, అనువాదం ఇలా వుండాలనే సూత్రాల్ని గాని, సిద్ధాంతాల్ని గాని, ఎవరు ప్రతిపాదించలేదు. కావున, భారత గ్రంథం అనువాదకులైన కవిత్రయం వారిచే స్వతంత్ర పద్ధతిలో రచింపబడ్డ గ్రంథం. ఈ అనువాద పద్ధతిలో క్రమేపి కొన్ని మార్పులు ఏర్పడుతూ వచ్చి కొంత వరకు క్రమ పద్ధతిని అవలంభించటానికి దోహదకారి అయింది నన్నయ్యతో ప్రారంభమైన అనువాదం నన్నయ్యతోనే ఆగిపోలేదు. నన్నయ్య తరువాతి కవులు కూడ నన్నయ్యని అనుసరించి అనువాద రచనలు కొనసాగించారు.

శ్రీనాథుని కాలంలో వెలువడ్డ అనువాదాల్లో పరిణతి కన్పిస్తుంది. శ్రీనాథుని కావ్యాల్ని పరిశీలిస్తే ఈ పద్ధతి గోచరిస్తుంది. అందులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీనాథుడు కొంత క్రమానువాదాన్ని, కొంత స్వతంత్రానువాదాన్ని ప్రవేశపెట్టాడు. దీర్ఘసంస్కృత సమాసాలతోపాటు కొన్ని పాదాల్ని యథాతథంగా గ్రహించి వాటికి డు, ము, వు ల్ని చేర్చి అనువదించినట్లు పండితులు భావిస్తున్నారు. కాబట్టి అతనికి డు, ము, వు ల కవియనే పేరు స్థిరపడ్డట్లు తెలుస్తుంది. కొన్ని సందర్భాల్లో సిద్ధాంతాలకి లోనైనట్లుగాను కొన్ని సందర్భాల్లో స్వతంత్రించి రచించి అనువదించినట్లు తెలుస్తుంది. శ్రీనాథుని కాలం నాటికి కొన్ని అనువాద సిద్ధాంతాలేర్పడ్డట్లు తెలుస్తుంది. అనువాదాన్ని గురించిన అవగాహన కలిగి దాని ప్రకారం రచన చేయటానికి ప్రయత్నించినట్లు అతని అనువాద కావ్యాల్ని రచించిన రీతిని బట్టి అతడు చెప్పిన దాన్నిబట్టి గ్రహింపగలుగుతున్నాము. ఈ విధంగా అనువాద ప్రక్రియలో మార్పులు వచ్చినట్లు తెలుస్తుంది.

అనువాద వైశాల్యాన్ని బట్టి అనువాద ప్రక్రియని అంచనా వేయవచ్చు. ఆయా స్థాయిల్ని, వైశాల్యాన్ని శ్రేణిని బట్టి-కవిత్రయం వారు చేసిన అనువాద పద్ధతుల్ని తెలుసుకుందాం.

ఆంధ్ర మహాభారతాన్ని మొత్తాన్ని ఏకప్రమాణంగా తీసుకుంటే అది సంపూర్ణానువాదమవుతుంది. భారతాన్ని ముగ్గురు కవులు రచించారు కదా! కవుల్ని అనుసరించి పరిశీలిస్తే పాక్షికానువాదమవుతుంది. నన్నయ అనువాదం పాక్షికానువాదమవుతుంది. అంటే నన్నయ మొత్తం గ్రంథాన్ని ఆంధ్రీకరింప పూనుకొన్నాడు. కాని, ముగించేందుకు వీలు కాలేదు. కాబట్టి, అతనిది వైశాల్యాన్ని బట్టి చూస్తే పాక్షికానువాద మవుతుంది. అలాగే తిక్కన విషయం కూడాను. నన్నయ రచించిన భారత భాగం పోగా మిగిలిన భాగాన్ని అనువదించాడు. కాబట్టి అది కూడా పాక్షికానువాదమే అవుతుంది. కాని, తర్వాత మూడవ పర్వం తర్వాత నుండి ప్రారంభించి చివరి వరకు అనువదించినందున అది సంపూర్ణాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాదమవుతుంది. కావున, అతని అనువాదాన్ని గురించి ఇదమిత్థంగా చెప్పలేము. ఇక ఎఱ్ఱన, ఈయన అనువదించినది నన్నయ విడిచిపెట్టిన భాగం అని చెప్పుకొంటే అది సంపూర్ణానువాదమవుతుంది. కాని, ఎఱ్ఱన, నన్నయ ఆరణ్య పర్వాన్నంతటిని ముగించాడని అందు శిథిలమైన భాగాన్ని మాత్రమే పూరించాడని కొందరి అభిప్రాయం ఆ ప్రకారం చూస్తే అది పాక్షికానువాదం అవుతుంది. నన్నయది ఏ విధంగా చూసినా పాక్షికానువాదమే.

ఈ విధంగా కవిత్రయ విరచిత భారతాన్ని చూస్తే అది సంపూర్ణానువాదమని, పాక్షికానువాదమని కూడా చెప్పటానికి వీలవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13. ప్రాచీన అర్వాచీన అనువాదాల పరామర్శ

ప్రాచీన కాలంలో వెలువడ్డ అనువాదాలకి, ఆధునిక యుగంలో వెలువడుతున్న అనువాదాలకి ఎక్కువగా కాకున్నా కొంత భేదం లేక పోలేదు. నన్నయ యుగం నుండి దక్షిణాంధ్ర యుగం, క్షీణ యుగం వరకు వెలువడ్డ అనువాదాలు ఒక పద్ధతిని అనుసరిస్తే ఆధునిక యుగంలోని అనువాదాలు మరో పద్ధతిని అనుసరిస్తున్నాయి. పూర్వయుగాల్లో వెలువడ్డ అనువాద పద్ధతుతోపాటు ఈ యుగంలో కొన్ని క్రొత్త పోకడలు కూడ కన్పిస్తున్నాయి. అప్పటికి ఇప్పటికి అనువాదాలు అవసరమన్న విషయానికి నన్నయ దగ్గర నుండి నేటివరకు వచ్చిన అనువాదాలే సాక్షి.

ఉదా :

నన్నయ భారతాన్ని తెనిగించింది రాజరాజ నరేంద్రుని కోరిక పై పరిమిత వ్యక్తులకొరకు. కాని, ఇపుడొచ్చే శాస్త్రానువాదాలు అందరికీ అవసరమైనవి. నన్నయ భారతాన్ని అనువదించకపోయివుంటే ప్రజా జీవనానికి లోపం అంతగా ఏర్పడి వుండకపోవచ్చు. కాని, నేటి శాస్త్ర సంబంధిత విషయాల్ని అనువదించకపోయివుంటే ఇతర దేశాల్తో మన దేశం, ఇతర ప్రజలతో మనం సరితూగ గలిగే వాళ్ళం కాము. కాని, ఇక్కడో సామ్యం వుంది. అపుడు తెలుగులో ప్రశస్త గ్రంథాలు లేక పోవటంవల్లను నాడు దేశంలో అంతగా శాస్త్రీయాభివృద్ధి లేకపోవటం వల్లను సాహిత్య సంబంధమైన అనువాదాలకి ప్రాధాన్యత లభించింది. తెలుగులో కావ్యరచన చేయటం చులకనగా భావింపబడుతున్న రోజుల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక సంస్కృత కావ్యాన్ని, అందులోను పెద్దకథను అనువదించటం విశిష్ట మైన విషయం. ప్రాచీన ఆధునిక అనువాదాలకి గల భేదసాదృశ్యాలు క్రింద పేర్కొనబోవు విషయాల్లో కన్పిస్తాయి.

1. భాష : నన్నయ యుగం నుండి క్షీణయుగం వరకు వచ్చిన తెలుగు కవులు తమ అనువాద కావ్యాల్ని ప్రౌఢ గ్రాంధిక భాషలో రచించారు. కాని, ఆధునిక కాలంలో నున్న అనువాద గ్రంథాలు ఎక్కువగా సరళ గ్రాంధికంలోనో, వ్యావహారిక భాషలోనో రచింప బడుతున్నాయి. నన్నయ తన రచనల్లో సంస్కృత పదాల్ని ఎక్కువగా వాడితే, తిక్కన తెలుగు పదాల్ని ఎక్కువగా వాడారు. ఆధునిక కాలంలో అనువాదకులు కొందరు సంస్కృత పదాల్ని, ఎక్కువగా వాడితే మరి కొందరు తెలుగు పదాల్ని ఎక్కువగా ఉపయోగించారు. ఆధునిక యుగంలో కన్పిస్తున్న వ్యావహారిక గ్రాంధిక భేదాలు పూర్వపు అనువాద రచనల్లో కన్పించలేదు. నన్నయ అనువాదంలో తెలుగు భాషా లక్షణాల కన్న సంస్కృత భాషా లక్షణాలే ఎక్కువగా కన్పిస్తాయి. ఆధునిక అనువాదాల్లో ఆ పరిస్థితి మారింది.

2. ఇతివృత్తం : ప్రాచీన కావ్యాల్లోని ఇతివృత్తాలన్నీ పురాణాలకి చెందినవి, కాబట్టి అందరూ ఒకే విధంగా అనువదించారు. ఆధునిక అనువాదకులు భిన్న ఇతివృత్తాలు గల కావ్యాల్ని అనువదిస్తు న్నారు కాబట్టి అనువాదాలు కూడా అనేక రకాలుగ తయారయ్యాయి.

3. విధానం :- ప్రాచీన అనువాదాలన్నీ రూపాన్ని అనుసరిం చాయి. సంస్కృత శ్లోకాలు సాధ్యమైనంతవరకు తెలుగులో పద్యప్రధా నంగా వృత్తాల్లో అనువదింపబడ్డాయి. అక్కడక్కడ వచనాన్ని కూర్చినా అది కూడా పద్యంలాగే నడిచింది. ఆధునిక అనువాదకుల్లో ఎక్కువమంది తమ కావ్యాన్ని వచనంలోనే అనువదిస్తున్నారు. శాస్త్రాను వాదాల్లో వచనం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పనిసరి అయింది. నిఘంటువులు, గణితశాస్త్రం వైద్యశాస్త్రంలాంటివి కూడ పద్య రూపంలోనే ఉండేవి పూర్వం. నేడు వాటి పరిస్థితి భిన్నంగా ఉంది.

4. అనువాద పద్ధతి:- ప్రాచీన అనువాదాల్లో భావానువాదం, స్వతంత్రానువాదం కన్పిస్తుంది. మూలంలోకి కథలు, పాత్రలుకూడా అనువాద గ్రంథాల్లో మార్చివేయబడ్డ సన్నివేశాలున్నాయి. కాని, నేడు శాస్త్రానువాదాల్లో అటువంటి మార్పులకు తావులేదు. పద పదానువాదం వీలుకానప్పుడు భావానువాదానికి పూనుకొనేవారు. ప్రాచీనులు సంస్కృత పదాల్ని యథాతథంగా వాడుకున్నట్లే ఆధునికులు ఆంగ్ల పదాల్ని యథాతథంగా వాడుకుంటున్నారు.

5. మూల భాషలు:- పూర్వం ఎక్కువగా సంస్కృత కావ్యాలే తెలుగులోకి అనువదింపబడేవి. ఆధునిక యుగంలో హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ మొదలైన భారతీయ భాషలకి సంబంధించిన కావ్యాల్నేగాక ఇతర దేశాలకి చెందిన భాషా గ్రంథాలు నేడు అనువదింపబడుతున్నాయి. చందమామలోని కథలు పది భాషల్లో, విపుల లోని 14 భాషల కథలు తెలుగులోకి అనువదింపబడుతున్నాయి.

6. వ్యాకరణం:- ఆధునిక అనువాదంలో వ్యాకరణ విరుద్ధమైన ప్రయోగాలు ఎక్కువగా ఉండటం, ప్రాచీన అనువాదాల్లో తక్కువగా ఉండటం గమనార్హం. తెలుగు భాషా వాక్య నిర్మాణాన్ని పాటించని రచయితలు నేడేకాదు, నాడుకూడ ఉండేవారు,

7. సాంకేతిక పదాలు:- నేటిలాగా సాంకేతిక పదాలకు సంబంధించిన, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన పత్రాల. అనువాదాలు నాడు ఉండేవి కావు. కాబట్టి నాడు ఇటువంటి వాటి అనువాదాల సమస్య ఉండేదికాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. తమిళ అనువాద చరిత్ర

తమిళ భాషా సాహిత్యాలు బహు ప్రాచీనాలైనా సంస్కృత భాషా సాహిత్యాల ప్రభావం తప్పించుకోలేకపోయాయి. సంగయుగం నుండి ఆధునిక యుగం వరకు ఎన్నో సంస్కృత గ్రంథాలు తమిళీకరింపబడ్డాయి. కాని, తమిళీకరింపబడ్డ గ్రంథాల కన్నా స్వతంత్ర గ్రంథాలే అధికంగా వున్నాయి.

తేమదుర త్తమిళ్ సై ఉలగమెల్లామ్ పరవుమ్ వగై
సై యెదల్ వేండుం, పిరనాట్టు నల్లరింజర్ సాత్తిరంగళ్
తమిళ్ మొళీయిల్ పెయర్తర్ వేండుం.

తేనెవంటి మధురమైన తమిళ భాషగా ప్రపంచమంతటా వ్యాప్తి చెంది విదేశీయుల శాస్త్రజ్ఞానం తమిళ భాషలోకి భాషాంతరీకరింపబడాలనే సుబ్రమణ్యభారతి స్వప్నం నేటికి ఫలించిందని చెప్పవచ్చు.

తమళ భాష నుండి తక్కిన భారతీయ భాషల్లోకి విదేశీ భాషల్లోకి అనువదింపబడ్డట్లే ఇతర భాషల నుండి తమిళంలోకి అనేక గ్రంథాలు నేడు అనువదింపబడుతున్నాయి.

"యాదుం ఊరే యావరుం కేళిర్" -

అనే వళ్ళువర్ వాక్యాన్ని నినదించిన తమిళ అనువాద శాఖలో వచ్చిన అభివృద్ధి గుర్తింపదగింది.

వ్యాపార కారణంగానో, పాలక సంబంధ కారణంగానో ఒక భాషా సామాజికులు వసించే ప్రదేశాల్లో వేరు భాషా సామాజికులు వసించటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంభవించి, ఈ రెండు భాషా సామాజికుల మధ్య పరస్పర సంబంధం ఏర్పడ్డ పరిస్థితుల్లో, పరస్పర అభిప్రాయ ప్రవర్తనం జరగటంలో అను వాదం మొలకెత్తి బలపడిందని చెప్పవచ్చు. ఈ రెండు సమాజాలు సంబంధాన్ని కలిగున్న ప్రారంభకాలంలోనే అనువాదం ఏర్పడినప్పటికి అది ఒక కళగా అభివృద్ధి చెందటానికి చాలా కాలం పట్టింది.

ప్రథమ తమిళ గ్రంథమైన తొల్కాప్పియం, మరప్పియల్లో గ్రంథాన్ని గురించిన వివరణలో పూర్వ గ్రంథాల్లో విభాగంగా అనువాదం పేర్కొనబడింది. దీన్ని బట్టి అనువాదాన్ని గురించిన భావన తమిళులకి నాడే ఏర్పడిందని తెలియటం వలన పూర్వ గ్రంథంగా అనువాద గ్రంథాన్ని గ్రహించవచ్చు.

తమిళ భాషకి సంబంధించినంత వరకు పూర్వకాలంలో పూర్తి అనువాదాల కంటె అనుకూలనాలే (Adaptations) ఎక్కువగా వెలువడ్డాయని చెప్పవచ్చు. సంగకాల సాహిత్యం నుండి కొనసాగుతూ వచ్చిన ప్రాచీన గ్రంథాల్లో కొంతవరకు అన్య భాషా పదజాలం కన్పిస్తుంది. ఉత్తర భాష తమిళదేశంలో వ్యాపించినపుడు తమిళ శాస్త్రవేత్తలు (విద్వాంసులు) ఉత్తర భాషా పదాలకి తగిన తమిళ పదరూపాల్ని అప్పటికప్పుడు తయారు చేసేవారు. అయినా అనువాద ఆధిక్యతని నిరూపింపలేము.

సంగకాల కవులు ప్రారంభించిన విధానాన్ని తరువాతి కాలంలో కంబరు కూడా అనుసరించాడు. సంగకాల గేయాల్లో (పాటల్లో) కన్పించే రామాయణ. భారత గ్రంథాల్తో పోల్చి చూడవచ్చు.

కాప్పియ (తొల్కాపియ) కాల ప్రారంభంలోని, రెండు గ్రంథాలైన సిలంబు, మేఖలై, ఇతర భాషల్లో మూలం లేకుండా తమిళ కాప్పియంగానే అమరినప్పటికిని. పెరుంగదై ప్రారంభించి పలుకావ్యాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకూలనానువాదాలు (Adptations) గానే తమిళ కాప్పియ ప్రపం చంలో వచ్చి చేరాయి. పెరియ పురాణం, తిరువిళైయాడర్పురాణం వంటి కొన్ని కాప్పియాలు (కావ్యాలు) తప్ప తక్కినవన్నీ కథలు. ఇవన్నీ ఇతర భాషల మూలంగా గ్రహించబడ్డవే. మతాధిక్య కారణంగా అమరిన ఈ అభివృద్ధి 18వ శ॥ తర్వాత కొంత వరకు సాహిత్యం తేనెలొలుకు తీయదనాన్ని చవి చూడ నారంభించింది. భావం కారణంగా దేశం మరియు భాషాభివృద్ధి కారణంగా అధికంగా అభివృద్ధి నొందిందని చెప్పవచ్చు.

కథానికలు, వ్యాసాలు, సంవాదరూపాలు, నాటకాలు అనే విభాగాలు ఏర్పడటానికి, పునరభివృద్ధి చెందటానికి ఇతర భాషల నుండి వచ్చి చేరిన అనేక గ్రంథాలు దోహదాలై నవనుట సత్యం.

తమిళ దేశంలో నవల అభివృద్ధి చెందటానికి ముందే ఇతర దేశాల్లోని పలు విధాలైన కథలు అధిక సంఖ్యలో వెలువడ్డాయి. వాటిని చదివిన తమిళులు తమిళంలోకి వాటిని అనువదింప మొదలుపెట్టారు. ఈ విధంగా అనువదింపబడ్డ కథలు ప్రజల మనస్సుల్ని ఆకట్టుకొన్నాయి. ఆంగ్లం, ఫ్రెంచ్, రష్యా, వంగ మున్నగు భాషల్లోని కథలు చాలా వరకు తమిళులకి పరిచిత కథలే. అందువలన తమిళ భాషలోని ఈ సాహిత్య విభాగం ఒక ప్రత్యేకతతో అభివృద్ధి చెందటానికి ముందే ఇతర దేశ కథలు వచ్చి చేరి ఒక మార్గాన్ని ఏర్పరచాయని చెప్పవచ్చు.

చారిత్రక సంబంధ కారణంగా విదేశీయుల ఆంగ్ల సాహిత్యం భారతీయులకి తెలియవచ్చింది. ఆంగ్ల సాహిత్య మూలంగా తెలిసిన ఐరోపా భాషా సాహిత్యాల్లో భారతీయులకి కొద్దిపాటి పరిచయ మేర్పడింది. ఈ సాహిత్యాల మూలంగా ఫ్రెంచ్, రష్యా, జెర్మానిక్, ఇటాలియన్, స్కాండినేవియన్ అధ్యాపకుల్ని గురించి కొన్ని వివరాలు తెలుసుకో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలిగాం గాని, తక్కిన విదేశీ భాషల సాహిత్యాల్ని గురించి భారతీయులకి కొద్దిగా కూడ తెలియదు.

ఇతర భాషల నుండి తమిళభాషలోకి అనువదింపబడ్డ కావ్యాలు :

మొదటి తమిళ అనువాద గ్రంథం ఏది అనేది స్పష్టంగా తెలుసుకోటానికి తగిన ఆధారాలు లభ్యం కానందున ఈ విషయం వివాదాస్పదంగా మారింది. పలు సంవత్సరాలుగా తమిళంలో సంబంధాన్ని కలిగున్న ఉత్తర భారత దేశ భాషల నుండియే మొట్ట మొదట తమిళ అనువాద గ్రంథాలు అనుకూలనానువాద విధానంలో నడిచాయి. అందులో మహాభారతం మొదటి స్థానాన్ని ఆక్రమిస్తుంది. దీన్నాధారంగా చేసుకొని పలు గ్రంథాలు వెలువడ్డాయి. కాని, మూలగ్రంథ సహజత్వాన్ని, నిర్దుష్టతని కోల్పోయాయి. భారత రామాయణ కథాసూచకాలు పూర్వకాలంలోనే తమిళంలో అనువాద గ్రంథాలుగా ఉండినవనుట సత్యదూరం కాదు.

ఇతర భాషల నుండి తమిళానికి వచ్చిన ఆంగ్లం ఉత్తర భాష, వంగ, రష్యన్ మొదలైన భాషా గ్రంథాలే అధికంగా కన్పిస్తున్నాయి. వీటిలో ఆంగ్లం చాలా వరకు అన్ని రంగాల్లోను (భాషాంతరీకరణం) మూల భాషగా పూర్తిగా కాకున్న కొద్దిగానైనా ప్రవేశాన్ని కలిగుండటాన్ని ప్రత్యేకతగా పేర్కొనవచ్చు. ఉత్తర దేశ భాషలకు చెందిన భక్తి సాహిత్యాలు, వంగ భాషా కథానికల వంటివి. రష్యా భాషలోని కథానికలు రాజకీయ విషయాలు ఎక్కువగా భాషాంతరీకరించబడ్డాయి. గాంధీ, వివేకానంద, రవీంద్రనాథ్‌టాగూర్, ఖండేకర్, శరత్‌చందర్, బంకించందర్ వంటివారి రచనలు అనేకం తమిళంలోకి అనువదించబడ్డాయి. షేక్సిపియర్ రచనల్ని తమిళ పండితులనేకులు అనువదించారు. రష్యన్ సాహిత్యంలో టాల్‌స్టాయ్ రచనలు చాలా వరకు తమిళ భాషలోకి అనువాద రూపంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చాయని చెప్పవచ్చు. అలాగే పుష్కిన్ సంవాద గ్రంథాలు అన్నీ తమిళంలో వెలువడ్డాయి.

వాఙ్మయం :-

భౌగోళిక, రాజకీయ, చారిత్రాత్మక రంగాలకి చెందిన గ్రంథాలు అనేకం తమిళంలోకి అనువదింపబడ్డాయి. భారతీయ భాషల్లో మొట్టమొదట 1774లో తమిళంలోనే బైబిలు అనువదింపబడింది. ఈ బైబిలు అనువాదకుడు ప్రాప్రిషియన్. 1870లో విశ్వనాథపిళ్ళై వెలువరించిన "వెనిస్ వర్తగన్" అనేవే షేక్స్పియర్ గ్రంథాలకి వెలువడ్డ మొదటి తమిళ అనువాదం.

1935-1950 మధ్యకాలంలో సరసరమని పలుప్రపంచ సాహిత్య గ్రంథాలు తమిళంలోకి అనువదింపబడి కొంతవరకు పఠితలకి ఉత్సాహాన్ని కలిగించాయి. అప్పుడు కూడ సాహిత్య వేగం కలిగించి, అర్థాన్ని భరించేంతగా అనువాదాలు వచ్చాయని చెప్పటానికి వీలుకాదు. ప్లేటో, రూసో, టాల్‌స్టాయ్. బంకించందర్. రవీంద్రనాథ్‌టాగూర్, ప్రేమ్‌చంద్, శరత్ చంద్ర ఛటర్జీ. విలస్ కాండేకర్ మొదలైన రచయితల గ్రంథాలు తమిళంలో అనువదించబడటం వలన తమిళ సాహిత్యానికి బలం చేకూరింది. 1950 తరువాత సోవియట్, అమెరికా పోటీ పడుతున్నప్పుడు అనువాదాలకి రచనను ఎన్నుకోటానికి బదులుగా ధనలాభాన్ని కలిగించే గ్రంథాల్ని అనువదించటానికి పూనుకొన్నారు. ఇదే మంచి విధానమని చెప్పే విధంగా 1956 తరువాత ఏర్పడ్డ సాహిత్య అకాడెమీ అనువాదాల్ని చేపట్టింది. ఈ మధ్యలో కొద్ది కొద్దిగా రష్యా. అమెరికా ప్రభుత్వాలు అనువాద విధానాన్ని సంక్షిప్తం చేసుకొన్నాయి. 1960 తరువాత వారి గ్రంథాలు ఎక్కువగా వెలువడలేదని చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నలభై అయిదు భాషల్లోని గ్రంథాలు తమిళంలోకి అనువదింపబడ్డట్లు తెలుస్తుంది. అనువాద గ్రంథాలపై దృష్టిని సారించినపుడు, అనువదింపబడ్డ గ్రంథాల్ని ఎన్నుకోవటంలో కొన్ని ప్రత్యేకతలు కన్పిస్తున్నాయి.

దాదాపు ముప్పై భాషల్లోకి 700 పై చిలుకు తమిళ గ్రంథాలు అనువదింపబడ్డట్లు అంచనా వేయవచ్చు. ఇతర భాషల నుండి తమిళంలోకి వచ్చిన వాటితో పోల్చినప్పుడు వీటి సంఖ్య తక్కువని చెప్పాలి. లభించిన ఆధారాల్ని పరిశీలిస్తే చాల ఎక్కువ భాషల్లో 122 అనువాదాల్ని పొందిన ఘనత తిరుక్కురళ్‌కి దక్కుతుంది. ఈ గ్రంథానికి ఆంగ్లంలో 49 అనువాదాలొచ్చాయి. తిరుక్కురళ్ 1595 లో మొదట మలయాళంలోకి అనువదింపబడింది. 1938, 1940-41 సం॥రాల్లో కూడా ఈ గ్రంథం అనువదింపబడింది. దీని అనువాదాల్ని గురించిన వివరాలు అలభ్యం.

తమిళ భాషకి సంబంధించినంతవరకు అనువాదపు స్థితిని తొల్కాప్పియం ద్వారా తెలుసుకోవచ్చు. దీని తర్వాత సంగకాలంలో పద, కథల పరిమాణంలో అనువాదం జరుగుతుండేది. సంగకాలం తరువాత కూడా ఈ స్థితిలో మార్పులేదు. క్రీ॥ శ॥ 15 వ శ॥ వరకు ఈ స్థితి కొనసాగుతూ వచ్చింది. ఆ తరువాత గ్రంథ రూపంలో జరుగనారంభించింది. కాని, ఈ అనువాదాలు అనుకూలనా విధానంలో చేయబడ్డాయి.

14 వ శ॥ మొదలుకొని 18 వ శ॥లో జె. పి. ప్రాప్రిషియన్, ఇండియాలో మొట్టమొదట తమిళంతో బైబిల్‌ని అనువదించాడని ఇతః పూర్వమే పేర్కొనటం జరిగింది. ఆ తరువాత 19 శ॥లో షేక్స్పియర్ నాటకాలు అనువదింపబడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్యం తరువాత అంతర్జాతీయ గ్రంథాలు తమిళీకరింప బడ్డాయి. ఇపుడు తమిళ ప్రభుత్వం అనువాద శాఖని ఏర్పరచి అనువాదాలు కొనసాగించటానికి ప్రోత్సహిస్తుంది.

అనువాద కళ నేడు ప్రాచుర్యాన్ని పొంది అభివృద్ధి చెందుతూంది. తమిళంలో పలుశతాబ్దాలకి ముందే అనువాదం అనుకూలన పద్ధతిలో ప్రత్యేకతని కలిగి ఉండటం గమనార్హం. కంబర్ కావ్యం ఇందుకు ఒక నిదర్శనం. తమిళంలో సుమారు 2000 అనువాదకులున్నారనుట గుర్తింపదగ్గ మరో విషయం. కా. శ్రీ. శ్రీ. రా. వీఙనాదన్, అ. కి. జయరామన్, త. నా. కుమారస్వామి, త. నా. సేనాపతి, పూ. సోమ సుందరం, పుదుమైప్పిత్తన్, సరస్వతి రాంనాథ్, ఆర్. షణ్ముగసుందరం లాంటి పండితులు తమ అనువాదాల మూలంగా తమిళ సాహిత్యానికి బలాన్ని చేకూర్చారు.

పరిశోధనా ప్రపంచంలో అనువాదాన్ని గురించి స్పష్టమైన జ్ఞానం, ప్రాచీన తమిళులకి ఉందనే విషయాన్ని తొల్కాప్పియం తెలియజేస్తుంది. తొల్కాప్పియం గ్రంథాన్ని ముదల్ నూల్ - పూర్వగ్రంథం అని రెండు విధాలుగా విభజించారు. ఇందులో మరల వళినూల్‌ని నాలుగుగా విభజించారు. అవి తొగై నూల్, విరినూల్, తొగై విరి నూల్ మొళిపెయర్పు నూల్. ఈ నాలుగు విధానాల్లో అనువాదం ఒక భాగంగా పేర్కొనబడింది.

ఉత్తర భాషా (సంస్కృత - ప్రాకృత) పదాల్ని తమిళంలోకి అనువదించేటప్పుడు మూలభాషకి అనువాద భాషకి తుల్యాక్షరాలున్న పదాల్ని అలాగే రాయవచ్చని పేర్కొనబడింది.

వారి, మేరు, కుంకుమం వంటి పదాలు సేనావరయర్ పై విధానానికి నిదర్శనాలుగా పేర్కొంటున్నారు. రెండు భాషలకి తుల్యతలేని ఉత్తర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషాక్షరాల్ని కలిగిన పదాలు తమిళంలో రాసేటప్పుడు ఉత్తర భాషలోని ప్రత్యేకాక్షరాల్ని తొలగించి రాయాలనేది యేర్కుండ సూత్రాల్లోని రెండవ విషయం.

ఉదా :-

పంగయ, పంగజ, పంకం

7760

ఆపై - ఆజ్ఞ, నట్టం - నష్టం

ప్రాచీన తమిళంలో ఉత్తర భారతదేశ భాషా పదాలు ప్రవేశించాయి ఈ భాషా పదాలు తమిళ భాషకి సహజంగా మారక తమ ప్రత్యేకతని నిలుపుకుంటాయి. తొల్కాప్పియర్ కాలంలోనే తమిళంలో ఉత్తర భారత దేశ భాషా పదాలు ప్రవేశింప నారంభించాయి ఈ భాషా పద జాలాన్ని గ్రహించేటపుడు అనుసరింపవలసిన జాగ్రత్తలు కూడా తొల్కాప్పియం లోనే తొల్కాప్పియరు విభజించి చూపారు. ఉత్తర భారతదేశ భాషా పదాల్ని తమిళంలోకి గ్రహించేటప్పుడు ఉత్తర భారతదేశ భాషాక్షరాలున్న ప్పటికి వాటిని తొలగించి, తమిళ భాషకి అనుకూలంగా ఉండేట్లు ఆ పద జాలాన్ని అమర్చాలి. ఆ విధంగా తమిళీకరించి రాసేటపుడు మూలభాష యైన ఉత్తర భారతదేశ భాషా పదాల రూపం చెదరిపోయినా వాటిని ఉత్తర భారతదేశ భాషా పదాలుగానే తమిళంలో వ్యవహరిస్తున్నారు.

ఉదా :-

సమరస అనే పదాన్ని "తొగై" అని,

ఉపమాన అనే పదాన్ని "ఉపమై" అని

తొల్కాప్పియర్ తమిళీకరించియున్నారు. ఇదే విధంగా అనేక పదాలు తమిళీకరింపబడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే పుఱనానూరు, కలిత్తొగై వంటి సాహిత్యాల్లో ధర్మపుత్ర అనే ఉత్తర దేశ భాషాపదాన్ని "అరసన్ మగన్" అని, "శ్రీ" అనే గౌరవార్థ సూచకాన్ని "తిరు" అని తమిళీకరించటం గమనార్హం. లక్ష్మీ అనే ఉత్తర దేశ భాషా పదం మొదట మణిమేగలై అనే కాప్పియం (కావ్యం)లో "ఇలక్కుమి" అనే తమిళ రూపం కన్పిస్తుంది. "శ్రేష్ఠి" "సెట్టి" అని తమిళీకరించబడింది. దాన్ని సిలప్పదిగారం, మణిమేగలై గ్రంథాల్లో చూడవచ్చు.

సంగకాల గేయాల్లో (పాటల్లో) వేదాల్లోను పేర్కొనబడ్డ వాక్యాలు ఉపనిషత్తుల్లో పేర్కొనబడ్డ వాక్యాలు, పవుత్త సమణ అనే గ్రంథాల్లోని ప్రాకృత వాక్యాలు, పద్యపాదాలు, గేయాలు సంగకాల కవులచే మూల గ్రంథాల్ని పేర్కొనకుండానే అనువదింపబడ్డవిగా పరిశోధనల వలన తెలుస్తుంది.

తమిళ భాషని ప్రపంచమంతట వ్యాపింపజేయాలనే భావం తమిళుల్లో ఏర్పడింది. ఈ కారణంగా క్రీ. శ. 1956 వ సం॥లో తమిళులు తమిళనాడుని సాధించారు. ఆదే సంవత్సరం మద్రాసు ప్రభుత్వ శాసనాను సారం తమిళం అధికార భాషగ నిర్ణయించటం జరిగింది. ప్రప్రథమంగా 1958 వ సం॥ జనవరి మాసంలో తమిళం అధికార భాషగ అమల్లోకి వచ్చింది. కాని, న్యాయ విచారణాది విషయాలు, న్యాయాధికారి, న్యాయ నిర్ణయాలు ఆంగ్లంలో రాసేందుకు అనుమతించబడింది. 1960 నాటికి తమిళ భాష జిల్లాస్థాయిలో అధికార భాషగ 21 శాఖల్లో ప్రవేశపెట్టబడింది. నేడు ప్రతి శాఖాకార్యక్రమాలన్నీ తమిళంలోనే జరుగుతున్నాయి. త్వరిత గతిని నిర్వర్తించటానికి మద్రాసు ప్రభుత్వం తమిళ అధికార భాషా సంఘాన్ని ఏర్పరచింది. ఈ భాషా సంఘం అనువాదం చేయటానికి వీలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని పదాల్ని తప్ప తక్కిన పదాల్ని తమిళీకరించి ప్రభుత్వ కార్యాలయాలు అమలు పరచవలసిందిగా నిర్ణయించింది. ఈ నిర్ణయ ఫలితంగా బహు భాషా వేత్తలు ప్రభుత్వ కార్యాలయాలకుపయోగంగా వుండేట్లు గ్రంథాల్ని రాయనారంభించారు. అల్లే న్యాయస్థాన సంబంధిత గ్రంథాలు కూడా వెలువరింపబడ్డాయి. అట్చితురై త్తమిళ్ అనే గ్రంథం వెలువడ్డప్పటి నుండి నేటి వరకు న్యాయస్థానాల్లో తమిళాన్ని బాగా వుపయోగిస్తున్నారు.

భారతదేశంలో వివిధ రంగాలకి చెందిన పరిజ్ఞానం ఆయా భాషల్లో వెలువరించాల్సిన అవసరం ఏర్పడింది. అందువలన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థలు భారతీయ భాషల్లో శాస్త్రీయ గ్రంథాల్ని ప్రచురించేందుకు ప్రోత్సహిస్తున్నాయి. భారతదేశంలో ప్రాంతీయ భాషలు ప్రాథమిక స్థాయి నుండి విశ్వ విద్యాలయ స్థాయి వరకు విద్యాబోధనలో ముఖ్య స్థానాన్ని కలిగున్నాయి. అందు వలన శాస్త్రగ్రంథాల్ని తమిళంలో తయారు చేసేటప్పుడు అందున్న పారిభాషిక పదాల్ని ప్రామాణికంగా తమిళంలో సమానార్థకాల్ని తయారు చేయవలసింది. ఈ విషయంలో భాషా శాస్త్రజ్ఞులు వారి వారి ఇచ్ఛానుసారంగా ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా అనువదింప ప్రారంభించారు. ఈ విధంగా భిన్న సమానార్థకాలు ఒకే పదానికి ఏర్పడటం వలన ప్రామాణికత ఏర్పడటం కష్టం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15. కన్నడ అనువాద చరిత్ర

తెలుగు, తమిళ అనువాద చరిత్రలను పూర్వ విభాగాల్లో వివరించటం జరిగింది. ద్రావిడ భాషా కుటుంబంలో ప్రధానమైన భాషలు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలైనందువలన కన్నడ, మలయాళ భాషలకు సంబంధించిన అనువాద చరిత్రను క్లుప్తంగా తెలుసుకోవటం అవసరమనే దృష్టితో ఈ గ్రంథంలో కన్నడ, మలయాళ అనువాద చరిత్రలను క్లుప్తంగా యివ్వడం జరిగింది.

షేక్స్పియరు నాటకాలనేకం కన్నడంలోకి అనువదింపబడ్డాయి. కేవలం బ్లాంక్ ఛందంలో, విషాదాంతాలైన వాటినే కాక, పురాణ నాటకాలను కూడా షేక్స్పియరు నుండే స్వీకరించారు కన్నడానువాదకులు. సామాజికాచార పరామర్శ చేస్తూ హాస్య నాటకాలను కొన్నింటిని గోల్డుస్మిత్, షెరిడెనులు రచించారు. ఈ నాటకాలు కూడా కన్నడంలోకి అనువదింపబడ్డాయి. ఇదే విధంగా తుల్యబల విరోధాలు గల సమస్యను చర్చించే నాటకాల్ని బెర్నార్డుషా నుండి గ్రహించారు. ఎడ్గర్ అలెన్‌పో, హాథారన్ కానన్ డయల్ కథలు కన్నడ కథారచయితలను ఆకర్షించినందువల్ల వాటిని కన్నడ ప్రపంచమంతట వ్యాపింపచేయాలనే ఉద్దేశంతో వాటిని అనువదించారు.

జీవిత కథా రచనలను బాస్వెల్, మెకాలె ప్రభృతుల నుండి గ్రహించారు ప్రక్రియలనేకం ఆంగ్లంలో వెలువడ్డ ప్రసిద్ధ రచయితల రచనలు కన్నడ రచయితలను ప్రభావితులను చేసి ప్రజలకు అందించాలనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావనతో ఆయా ప్రక్రియలకు సంబంధించిన రచనలను అనువదింప ప్రారంభించారు. ఆంగ్ల సాహితీ సంపన్నులైన ప్రాచార్యులు బి. యం. శ్రీ కంఠయ్య ఆంగ్ల భావ గీతికలకు మురిసిపోయి, వాటిని కన్నడంలోకి అనువదించారు.

మధ్య యుగాంతంలో భారతీయ శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి విరోధం ఏర్పడింది. అయితే భారతదేశంలోని విశ్వ విద్యాలయాల్లోని ఆంగ్ల విద్యా విధానంలో ఎన్ని లోపాలున్నా నూతన శాస్త్రీయ రచనకు మహోత్సాహాన్ని కలిగించింది. కన్నడ భాషలో ఇంచు మించు ప్రస్తుతం సర్వ భౌతిక, సామాజిక శాస్త్ర గ్రంథాలు కూడా గోచరిస్తున్నాయి. కర్ణాటక విశ్వ విద్యాలయాల్లో కన్నడ బోధనా భాష యైనప్పుడు కన్నడ శాస్త్రవేత్తలు వికాసం పొంది తమ పరిశోధనలనూ, సృజనాత్మకా లోకనాలనూ కన్నడంలో స్పష్టంగా వివరించడానికి సిద్ధమయినప్పుడు, యథార్థ ప్రయోగాత్మక సాహిత్యం వలన కన్నడ భాష సుసంపన్నం కాగలిగింది. అయితే కన్నడ పత్రికా రచన చారిత్రకమైన సహనత్యాగాల ఫలితంగా ఉచ్ఛస్థాయిని పొందింది. ఆంగ్ల సంప్రదాయ సంబంధమైన శాఖాంతరంగా మనకు వింత ధోరణిలో ఆంగ్లీకృత కన్నడం ద్వారా, వార్తలూ, అభిప్రాయాలతో అది ఆరంభమైంది. భారతీయ ప్రజాతంత్రం తనది కాగలిగినట్టే అదీ తనదికాగలిగింది. సమస్త మానవ ప్రవృత్తినీ తనకు జాతీయమైన భాషలో అనుకూలంగానో, ప్రతికూలంగానో, పరామర్శ చేయగలిగింది. పసివాళ్ళ కోసం, నిరక్షరాస్యులైన పెద్దల కోసం నవ సారస్వతం అనువాద అనుకరణ స్వతంత్ర సృజనాత్మకంగా కేవలం ఆ వరుసలోనే కాక పోయినా ఉద్భవిస్తూనే వుంది.

అసలు ఉజ్జీవనమే నవోద్యమ సారమని ప్రప్రథమం నవ్యప్రభావ వశులైన వారిలో అన్యతముడు, బసవప్పశాస్త్రి ఓథెల్లో నాటకాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళిదాస కృత శాకుంతల నాటకానికి అద్భుతంగా కన్నడానువాదం చేశాడు. మల్‌బోగళ్ ఉత్తర రామ చరిత నాటకాన్ని అనువదించాడు. తుర్‌మని భట్టాబాణుని కాదంబరికి ఆధునిక కన్నడ పరివర్తనం చేశాడు. సంస్కృతంలోని ఉత్తమ గ్రంథాలను అనువదించటం పూర్వం నుండి ఒక అవిచ్ఛిన్న సంప్రదాయమైనా, విభిన్న పరిస్థితుల్లో పూర్తిగా సంస్కృత గ్రంథానువాదం ఉద్భవించింది. పురాణాలకు కూడా కన్నడానువాదాలు వచ్చాయి. 1823 లో నూతన నిబంధన బైబిలుకు కన్నడానువాదం ప్రకటితమైంది సంస్కృతాంగ్ల మహా గ్రంథానువాద ప్రవాహ పరంపర కన్నడ సీమలో వెల్లివిరిసింది. 19 శతాబ్దిలో క్రైస్తవ మత ప్రచారకులు కూడా బైబిలునూ, ప్రార్ధనా శీలాలనూ. కన్నడంలోనికి అనువదించి కార్యోత్సాహులయ్యారు. 20 వ శతాబ్దంలో సాహిత్య, శాస్త్ర సంబంధమైన అనువాదాలు తెలుగులో సాగుతున్నట్లే కన్నడంలో కూడా సాగుతున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16. మలయాళ అనువాద చరిత్ర

స్వతంత్ర రచనల్లో గుణసౌష్ఠము తక్కువైనా, ప్రతి ప్రక్రియ తోను చాలా కృషి జరిగింది. కనుక మలయాళ సాహిత్యంలో మధ్య యుగం ముఖ్యమైందే. సంస్కృతాంగ్లానువాదాలు చాలా బయలుదేరి మలయాళ సాహిత్యాన్ని విస్తృతం చేశాయి. మహా కావ్యాలు, రూపకాలు కుమార సంభవం వంటి కావ్యాలు యథాతథంగా అనువదింపబడ్డాయి. ఆంగ్లంలోని మహా సాహిత్య గ్రంథాలు కూడా అనువదింపబడ్డాయి. కాని ఆ అనువాదాల్లో సౌష్ఠవం లోపించింది.

నవ్య సంవిధానాలు భావాలు, రచనా రూపాల వల్లనూ, సాహిత్య ప్రవృత్తికి చాలా ప్రోద్బలం లభించింది. సంప్రదాయ రచనానువాదాలను మినహాయిస్తే అపారంగా పెరిగిపోయిన ఈ సాహిత్యం పది కాలాలపాటు నిలిచేదిగా కనబడడం లేదు. వల్లత్తోర్ "వాల్మీకి రామాయణాన్ని" యథా తథాంగా పద్యానికి పద్యం అనువదించి, ప్రకటించాడు. సర్దార్ కె. యం. పణిక్కరు నవీన గ్రంథ రచయితల్లో ఒకరు. కేరళేతర ప్రజలకు ఆయన ప్రముఖ మలయాళ కవులల్లో ఒకరు. కుమార సంభవం ఇనప్పక్లికల్, పతంజమురి అనేవి వారి అనువాద కావ్యాలు.

మలయాళ అనువాదాలు చాలా వరకు సంస్కృతం నుండి మల యాళంలోనికి అనువదింపబడ్డవే. ఆంగ్ల భాషలోని ఉత్తమ గ్రంథాలుకూడా అనువదింపబడ్డాయి. వంగ మాతృకలకు ఆంగ్లానువాదాలు రాగా ఆంగ్లాను వాదాలని మలయాళంలోకి తర్జుమా చేశారు. బంకిం చంద్ర ఛటోపాధ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుని నవలలను భిన్న వర్గాలకు చెందిన ప్రజలు చదవడం వల్ల వాటికి విశేష వ్యాప్తి వచ్చింది. ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం అభిరుచులు మారటం వలన ఫ్రెంచి, రష్యన్, తదితర ఐరోపీయ ఉత్తమ గ్రంధానువాదాలు బయలుదేరాయి. మాతృకలో నుండి సూటిగా అనువాదాలు చేయక పోయినా, యువ రచయితల మనస్సుల మీద ఐరోపీయ మహాగ్రంథ ప్రభావం తక్కువైంది కాదు. నమీప్పుట్ నారాయణలనన్ "లేమి సరబుల్" అనే విక్టర్ యూగో నవలను అనువదించాడు. ఇది చెప్పుకోదగింది. వి. బాలకృష్ణ పిళ్ళై మొపాసా కథానికలనూ, సి. గోవింద కురూపు టాల్‌స్టాయ్ రచించిన "అసరక్షన్" ను అనువదించారు. ఇదే గాక అనేక నవలలనూ అనువదించారు. ఇవి చెప్పుకో దగ్గవి. మహాత్మాగాంధి రచించిన "సత్యముతో నా ప్రయోగానుభవాలు" జవహర్‌లాల్ నెహ్రూ "స్వీయ చరిత్ర"లు మలయాళంలోకి అనువదింపబడ్డాయి. ఆ అనువాదాలు సాహిత్య స్థాయిని అందుకున్నాయి. వైదేశిక భాషానువాదాలు వలన కూడా మలయాళ భాషకు పుష్టి ఏర్పడింది. ఫిట్జ్‌గెరాల్డు అనువదించిన "ఓమర్ ఖయ్యామ్" అనే కావ్యానికి ఏడనువాదాలు మలయాళంలో వచ్చాయి. జి. శంకరకురూపు కె. యం. పణిక్కరులు ఆ అనువాద కర్తలలో ముఖ్యులు. వారు ఒక మునల్మాన్ మౌల్వీపవిత్ర ఖురాన్ గ్రంథాన్ని మలయాళంలోకి అనువదించారు. వళ్ళత్తోల్ చాలా అనువాదాలు చేశాడు. ఆయన వాల్మీకి రామాయణాన్ని అనువదించటమే కాక, ఐదు పురాణాలను, కాళిదాసుని శాకుంతలాన్ని, వత్సరాజు నాటకాలనూ భాస నాటకషట్కాన్నీ, ప్రాకృతంలో హాలుడు సంతరించిన "గాథాసప్తశతి" ని చివరకు ఋగ్వేద సంహిత యావత్తును అనువదించాడు. ఈ సాహిత్య ప్రక్రియలో ఎన్నదగింది శ్రీ వి. పి. చాకో చేసిన పాణినీయ సంస్కృత వ్యాకరణ వ్యాఖ్యానువాదం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17. అనువర్తిత అనువాదశాస్త్రం

ఇంతవరకు అనువాద సిద్ధాంతాల్ని గురించి పరిశీలించడం జరిగింది. ఈ అనువాద సిద్ధాంతాల్ని ఒక పదానికి గాని పదాంశానికి అధ్యాయంలో పదస్థాయిలో అనువాద సిద్ధాంతాలెలా అనువర్తింపబడ్డాయో పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనకు పరిమిత పరిధికి సంబంధించిన పదజాలాన్ని గాని, సర్వసామాన్యమైన పదజాలాన్ని గాని ఎన్నుకోవచ్చు. అనువర్తిత అనువాద శాస్త్రపద్ధతుల పరిశీలనార్థం తెలుగు అకాడెమీవారి భాషాశాస్త్ర పారిభాషిక పదజాలాన్ని దీనితోపాటు ఇతర పదాల్ని కూడా గ్రహించడం జరిగింది.

(1) స్థాయి (Level), (2) వైశాల్యం (Extent), (3) శ్రేణి (Rank) ని బట్టి (నిర్వచనాలకు చూడండి, అనువాద సిద్ధాంతాలనే అధ్యాయం) అనువాదాలు మూడు విధాలని పూర్వపు అధ్యాయంలో పేర్కొనడం జరిగింది.

స్థాయిని బట్టి చేసే అనువాదాలను రెండు రకాలుగ విభజింపవచ్చు. అవి, (1) అపరిమితానువాదం (Total Translation)

(2) పరిమితానువాదం (Restricted Translation)

(నిర్వచనాలకి చూడండి అనువాద సిద్ధాంతాలనే అధ్యాయంలో) పదస్థాయిలో అనువాద పద్ధతులు ఏ విధంగా అనువర్తింపబడ్డాయో పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపరిమితానువాదం (Total Translation) :

ఉదా :

Black Board	-	నల్లబల్ల
Linguistic Change	-	భాషా పరిణామము
Private Secretary	-	అంతరంగిక కార్యదర్శి
President	-	రాష్ట్రపతి, అధ్యక్షుడు

ఈ అనువాదాలన్నీ అపరిమితానువాదాలే. మూలభాషా పదమైన, 'Black Broad' కు లక్ష్యభాషలో నాలుగు స్థాయిల్లోను అంటే వర్ణ, సంకేత, పద, వ్యాకరణ స్థాయిల్లో "నల్లబల్ల" అనే సమానార్థకం తయారుచేయబడింది. కాబట్టి ఇటువంటి అనువాదాల్ని అపరిమితానువాద పద్ధతికి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

పరిమితానువాదం (Restricted Translation)

ఉదా :

Match box	-	అగ్గిపెట్టె
Vowel murmur	-	మర్మరి తాచ్చు
Promisory note	-	ప్రామిసరీ నోటు

ఇవి పదస్థాయికి పరిమితం చేసుకొని తయారుచేయబడ్డ అనువాద రూపాలు. వర్ణ, రేఖా, పద, వ్యాకరణ స్థాయిల్లో ఏదేని ఒకటి, లేక రెండు, లేక మూడు స్థాయిల్లో చేయబడినటువంటి అనువాద రూపాలు పరిమితానువాదాలకు చెందుతాయి. పై అనువాద రూపాలు మూడు స్థాయిల్లో చేయబడ్డాయి. అంటే వర్ణ, రేఖా, పదస్థాయిల్లో మాత్రమే చేయబడింది. వ్యాకరణ స్థాయిలో చేయబడలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైశాల్యాన్ని బట్టి చేయబడే అనువాదాలు రెండు రకాలు.

(1) సంపూర్ణానువాదం (Full Translation)

(2) పాక్షికానువాదం (Partial Translation)

సంపూర్ణానువాదం (**Full Translation**) :

ఉదా :

Govt	–	ప్రభుత్వం
Oral	–	మౌఖిక
Zero allomorph	–	శూన్యపదాంశం
Vocal Chords	–	నాదతంత్రులు
Public Health Department	–	ప్రభుత్వ ఆరోగ్యశాఖ
Progress Report	–	ప్రగతి నివేదిక

మూలభాషలోని ఆంగ్ల పదమైన 'oral' లక్ష్యభాషలో గ్రహింపబడి పూర్తిగ లక్ష్యభాషలోకి "మౌఖిక" అని పరివర్తింప చేయడమైంది. కాబట్టి, ఇది సంపూర్ణానువాదమవుతుంది. ఇలాగే తక్కిన ఉదాహరణలు కూడా సంపూర్ణానువాదానికి చెందుతాయి.

పాక్షికానువాదం (**Partial Translation**) :

ఉదా :

Broca Corner	–	బ్రోకా స్థానము
Cortesian Product	–	కార్టీసియన్ లబ్ధము
Scheduled Caste	–	షెడ్యూల్డ్ కులాలు
Runes	–	రూన్‌లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Cortesian Product అనే ఆంగ్ల పదం లక్ష్యభాష (తెలుగు)లో పూర్తిగా అనువదించబడక సగభాగం మాత్రమే. అంటే Cortesian అనే భాగాన్ని అనువదించక యథాతథంగా గ్రహించి Product అనే పదాన్ని మాత్రం అనువదించి వాటి రెండింటిని కలిపి మూలంలోని సమస్త రూపానికి లక్ష్యభాషలో సమస్త రూపంగా అనువాద రూపమేర్పడినది, కాబట్టి, కార్టీసియన్ లబ్ధము అనే సమానార్థకం పాక్షికానువాదాలికి చెందుతుంది. ఇలానే మిగిలిన ఉదాహరణలును. శ్రేణిని బట్టి అనువాదం రెండు రకాలు.

(1) నియత శ్రేణ్యనువాదం (Bound Translation)

(2) అనియత శ్రేణ్యనువాదం (Unbound Translation)

నియత శ్రేణ్యనువాదం (Bound Translation)

ఉదా :

Application	-	అనువర్తనము
Rounded Vowel	-	ఓష్ఠ్యాచ్చు
Root	--	ధాతువు
Public Service	-	ప్రజాసేవ

మూల భాషలో పదస్థాయిలో వున్న అనువాద అంశం లక్ష్య భాషలో పదస్థాయిలోనే అనువదింపబడింది. కాబట్టి, పై అనువాద రూపాలన్నీ నియత శ్రేణ్యనువాదాలకు చెందుతాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనియత శ్రేణ్యానువాదం (Unbound Translation) :-

ఉదా :-

Proto Type	—	మూల (రూప) ము
Postulate	—	అభ్యుపగమనము
Legi Sign	—	సామాన్య సంకేతము
Radical - n	—	జిహ్వామూలీయము
Proto Language	—	మాతృక (మూలభాష)

మూల భాషలోని పదస్థాయిలో ఉన్న అనువాద పదార్థాని (Text) లక్ష్యభాషలోకి అనువదించేటప్పుడు ఉన్నత స్థాయిలో కాక నిమ్నస్థాయిలో అనువాద రూపాన్ని తయారు చేయటం జరిగింది "Proto type" అనే ఆంగ్ల భాషా రూపం పద సమూహ స్థాయిలో వుంది. కాని, అనువాద రూపం మాత్రం పద స్థాయిలో జరిగింది. అదే విధంగా "Postulate" అనే ఆంగ్ల భాషా పదం పదస్థాయిలో వుంది. కాని, దాన్ని లక్ష్య భాష లోకి పరివర్తింపజేసేటప్పుడు పద సమూహ స్థాయికి మార్చి అభి + ఉప గమనము = అభ్యుపగమనము అని అనువదించబడింది. కనుక ఇది అనియత శ్రేణ్యనువాద పద్ధతికి చెందుతుంది. ఇలాగే తక్కిన ఉదాహరణ లను.

మూలభాషా విషయాన్ని లక్ష్య భాషలోకి పరివర్తింప జేసేటప్పుడు అనువాద మవసరమా ఆదానమవసరమా అనే ప్రశ్న కలుగుతుంది. అలా అని అన్ని సందర్భాల్లోను అనువాద విధానాన్నే అనుసరించాలని గాని, లేక ఆదానాల్నే గ్రహించాలని గాని అనుకోవటం పొరపాటు, ఆయా సందర్భాల్ని బట్టి అనువాదం చేయాల్సి వస్తే అనువదించాలి. అనువదించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టం ఉచితం కాదని భావించిన సందర్భంలో మూల భాషా పదాల్ని యథా తథంగా గ్రహింపవచ్చు.

Tax - భూరాజస్వం
Cycle - ద్విచక్ర శకటం
Collector - మండల కరగ్రాహి

ఇవి ఆగతానువాద రూపాలవుతాయి. ఇటు వంటి పదాల్ని అనువదించటం అనవసరం. అనువాద రూపాలు అర్థం కాకుండా ఫలానా అని స్ఫురించకుండా వున్నాయి. కాని, మూల రూపం అలాకాక, చెప్పిన వెంటనే అర్థస్ఫూర్తిని కలుగజేస్తుంది. అది వ్యవహారంలో ప్రాచుర్యాన్ని కలిగుంది. పామరులకు సైతం మూల రూపాలు అర్థమవుతున్నాయి. కాబట్టి ఇటువంటి పదాల్ని అనువాదం చేయక మూల రూపాల్నే ఆదానాలుగా గ్రహించటం ఉత్తమం. అన్యదేశ్యాల్ని స్వీకరించక అనువాద రూపాల్నే వాడాలనడం సరైన అభిప్రాయం కాదు.

ఆదానాలు కూడా ఒక విధంగా చూస్తే అనువాదాలనే చెప్పవచ్చు. ఆదానాలు అనువాద విధానాల్లో స్థాయిని బట్టి చేసే అనువాద పద్ధతుల్లో పరిమితానువాద (Restricted Translation) రూపాలవుతాయి.

ఉదా :-

(1) అంకుల్ అనే ఆంగ్ల పదం విద్యావంతులచే ఎక్కువగా వ్యవహరింపబడుతుంది. ఇది తెలుగు వారికి అన్యదేశ్యమవుతుంది. అయినా ఇది తెలుగులో వ్యవహరింపబడుతోంది. కనుక, పరిమితానువాదానికి చెందుతుంది. అంకుల్ అనే పదం రేఖా నిర్మాణ స్థాయిలో అనువాదం చేయబడింది, కాబట్టి ఇది పరిమితానువాదానికి చెందుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) Hospital : ఆసుపత్రి

ఈ ఆంగ్ల పదాన్ని, వర్ణ నిర్మాణ, రేఖా నిర్మాణ స్థాయిలో మాత్రమే అనువదించడం జరిగింది. కాబట్టి పరిమితానువాద పద్ధతికి చెందుతుంది.

ఆదానాలు కూడా ఒక రకమైన అనువాదాలవుతాయని పై ఉదాహరణలు నిరూపిస్తున్నాయి.

కొన్ని సందర్భాల్లో పదానువాదానికి బదులుగా భావానువాదం చేయడం జరుగుతుంది. పదానువాదం చేయడానికి వీలుకానప్పుడో, పదానువాదం బాగుండదని భావించినప్పుడో భావానువాదం సమంజసంగా ఉంటుంది. మూల భాషా పదానికి తుల్యమైన పదం లక్ష్య భాషలో ఉన్న సందర్భాల్లో కూడా భావానువాదం చేయడం జరుగుతుంది. నిఘంటువుల్లోను ఇటువంటి అనువాదాలు లేకపోలేదు.

రామచంద్రారెడ్డిగారు అనువాద సమస్యల్లో ఉటంకించిన క్రింది ఉదాహరణలను చూడండి.

(1) Artery (అకా) = రక్తమును గుండెకాయ నుండి శరీరములోని వివిధ భాగములకు కొనిపోవునట్టి నాళము – ఇది ఒక పెద్ద అమరికలో భాగము.

దీన్ని "ధమని" అంటారని హై స్కూల్ విద్యార్థులకి కూడా తెలుసు. కాని, అకాడెమీవారు "ధమని" అని పదానువాదం చేయక భావానువాదానికి పూనుకొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) Core (అకా) = ఆపిల్, పియర్ మొదలైన పండ్ల విత్త నములు వుంచుటకు కొమ్ముతో చేసిన కోశము.

పండ్లలో నుండి విత్తనాలు తీసి వాటిని, నిలువ చేసుకోడానికి మనుషులు తయారు చేసుకొన్న కోశం అని ఈ నిఘంటువు మాటల కర్థం. Horny Capsule Containining seeds of apple, pear etc. ఇక్కడ Horny అంటే కఠినమైన అని అర్థం. కొమ్ముతో చేసిందని కాదు. Containing అంటే వుంచుటకు అని అనువదింపబడింది.

(3) Speech Chain of : వాక్ప్రవాహము అనేది అనువాద రూపం. ఇది భావానువాదం అవుతుంది. అలా కాకుండా Chain అంటే గొలుసు. ఎటువంటి ఆటంకులు, అడ్డంకులు లేనటువంటి భాషణం అనే అర్థంలో చెప్పాలి. ఎటువంటి ఆటంకం లేకుండ నిరంతరం కొనసాగుతూ వుండటం వలన ప్రవాహం అని ఊహించి వాక్ప్రవాహము అని పేర్కొనటం జరిగింది. కాబట్టి భావానువాదం అని చెప్పవచ్చు.

(4) Society : అనే ఆరోపం క్రింద Royal Society అనే పదానికి "సహజ జ్ఞానమును పెంపొంద జేయుటకు 1662లో స్థాపితమైన సంఘము" అని వుంది. Founded 1662 to Promote Scientific Discussion అని ఇవ్వబడింది. అయితే సహజ జ్ఞానమునేది ఎలా చేర్చబడింది.

(5) Eyebrow : అనే మాటకి అకాడెమీ వారి నిఘంటువులో యిచ్చిన అర్థం "కంటిపై నుండు వెంట్రుకల వరుస" ఇది OED లోని Hair growing on ridge over eye అనే దానికి పదానువాదం, కనుబొమ" అనే తెలుగు పదానికి ఆంగ్ల సమానార్థకం eyebrow. నిఘంటువులో కనుబొమ అని యిచ్చి వుంటే బాగుండేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(6) Member : అనే పదానికి ఈ నిఘంటువు (అకాడెమీవారి నిఘంటువు)లో యిచ్చిన అర్థాలు ఖండనము, భాగము. ఇవి ఆంగ్ల పదానికి సరైన సమానార్థకాలుగా కన్పించటంలేదు.

(7) Sample : ప్రతిచయనము, మచ్చు అనే తెలుగు సమానార్థకాల్లో మచ్చు అనే సమానార్థకం వ్యవహార ప్రసిద్ధి ప్రతిచయనం అనే రూపానికి ప్రాచుర్యం లేదు.

(8) Sub-ordinate : అనే ఆంగ్ల పదానికి గౌణము, అప్రధానము అనేవి తెలుగు సమానార్థకాలు. రెండూ ఒకే అర్థాన్ని కలిగున్నాయి. ఇవి రెండూ మూలాంగ్ల భాషా పదానికి సరైన సమానార్థకాలుగా కన్పించటంలేదు.

(9) Composition : ఈ ఆంగ్ల పదానికిచ్చిన తెలుగు సమానార్థకాలు సంఘటన, సమాస రచన అనేవి. ఇందులో సమాస రచన అనేది సరైన సమానార్థకము. సంఘటన అనేది ఆంగ్ల పదానికి సమానార్థకంగా కన్పించుటలేదు.

(10) Theme : అనే ఆంగ్ల పదానికి ప్రాతిపదిక, వికరణము అనేవి తెలుగు సమానార్థకాలుగా ఇవ్వబడ్డాయి. సమానార్థకాలు మూల భాషార్థానికి దగ్గరగా లేవు. ఊహ ఆధారంగా సమానార్థకాలు ఇవ్వబడ్డ సందర్భంలో ఏదో ఒకటి మాత్రమే సరైన సమానార్థకంగా కన్పించడం లేదు.

(11) Cohesion : అనే ఆంగ్లపదానికి సంసంజనము అనేది తెలుగు సమానార్థకం. ఆంగ్ల పదానికి సమానార్థకంగా ఇచ్చిన తెలుగు రూపానికి వ్యవహారం లేదు. వ్యవహారంలో లేని సమానార్థకాల్ని ఇచ్చేదాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంటే ప్రజల వ్యవహారంలో ప్రాచుర్యాన్ని పొందిన పదాన్నివ్వడం మంచిది. లేని పక్షంలో మూలభాషా రూపాన్ని యథాతథంగా స్వీకరించ వచ్చు కదా!

(12) Period : అనే అంగ్ల రూపానికి "పూర్ణ విరామము" అని అర్థం ఇవ్వబడింది. కాలం లేక సమయం అనే సమానార్థకాన్ని ఇచ్చి ఉంటే మూల భాషార్థానికి దగ్గరగా ఉండేది.

ఇక్కడ తమిళంలో అనువాదాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం అవసరం. తొల్కాప్పియం కాలంలో అనువాదాలు ఎలా భావింప బడ్డాయో తెలుసుకోవడం కూడా అవసరం. తొల్కాప్పియాన్ని ముదల్ నూల్, వళీనూల్ అని విభజించారు. ఈ వళీనూల్ మరల 4 విధాలుగా విభజింపబడింది. అందులో అనువాదం ఒక భాగంగా పేర్కొనబడింది పూర్వం అనువాదాలు ఎక్కువగా ఆదానాల రూపంలో ఉండేవి. ప్రాచీన తమిళం అన్యదేశ్యాల్ని ఎక్కువగానే స్వీకరించింది. ఉత్తర భాషా పదాల్ని తమిళంలోకి అనువదించేటపుడు మూలభాషకి అనువాద భాషకి తుల్యాక్షరాలున్న పదాల్ని అలాగే రాయవచ్చని తొల్కాప్పియంలో పేర్కొనబడింది.

ఉదా :

వారి, మేరు, కుంకుమం

రెండు భాషలకి తుల్యతలేని అక్షరాల్ని కలిగిన పదాల్ని తమిళంలో రాసేటప్పుడు ఉత్తరభాషలోని ప్రత్యేకాక్షరాల్ని తొలగించి రాయాలనేది కూడా ఒక విధానం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదా :

పంగయ, పంగజ - పంకం

ఆణై - ఆజ్ఞ

నట్టం - నష్టం.

తొల్కాప్పియ కాలంలో ఉత్తరభాషా (సంస్కృత) పదాల్ని గ్రహించటం జరిగింది. ఆ సందర్భంలో ఉత్తరభాషాక్షరాలున్నప్పటికీ వాటిని తొలగించి తమిళభాషకి అనుకూలంగా ఉండేట్టు ఆ పదజాలాన్ని అమర్చడం జరిగింది. ఆ విధంగా తమిళీకరించి రాసేటపుడు మూల భాషయైన ఉత్తర భాషాపదాల రూపం చెదరిపోయినప్పటికి అవి ఉత్తర భాషా పదాలుగానే తమిళంలో వ్యవహరింపబడుతున్నాయి.

ఉదా :

ఉపమా అనేదాన్ని ఉపమై.

అని తొల్కాప్పియర్ తమిళీకరించియున్నాడు. తమిళీకరించడం అంటే మూలభాషలోని విషయానికి లక్ష్యమైన తమిళంలో సమానార్థకాల్ని తయారుచేయడం, అంటే, రాయడం అని అర్థం.

అన్యదేశ్యాల్ని అనువాద రూపాలుగా కాక, ధ్వని సంబంధమైన మార్పులతో స్వీకరిస్తున్నారు తమిళులు. ఇట్టి పదజాలాన్ని పరిమితానువాద విధానానికి సంబంధించిన పదజాలమని చెప్పవచ్చు.

ఉదా :- ఉపమై (ఉపమా) అనే పదాన్ని పరిశీలిస్తే వర్ణనిర్మాణాత్మకంగాను, రేఖా నిర్మాణాత్మకంగాను, మూల భాష నుంచి లక్ష్యభాష లోకి పరివర్తింపబడిందని తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదాలకి సంబంధించినంత వరకు తమిళం మూల భాషలోని పదాలకు లక్ష్య భాషలో సరైన సమానార్థకాల్ని తయారు చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది పై పరిశీలన వలన ఆంగ్ల పదాలకి అటు తెలుగులోను, ఇటు తమిళంలోను అన్ని సందర్భాల్లో కాకపోయినా కొన్ని సందర్భాల్లోనైనా సరైన సమానార్థకాలు తయారుకావడం లేదని తెలుస్తుంది. ఆంగ్ల పదాలకి కొన్నింటికి తెలుగులో సరైన సమానార్థకాలు దొరకటం లేదు. ఆంగ్ల భాషలోనే కాదు, యే భాషలోనైనా ఇతర భాషల్లో లేని పదాలు ఉంటాయి తెలుగులోను, తమిళంలోను అలాంటివి వున్నాయి. Marriage, Wedding అనే రెండు ఆంగ్ల పదాలకు తెలుగు సమానార్థకం వివాహం. ఆంగ్ల భాషలో లాగా రెండు భిన్న పదాలు లేవు. అలాగే తెలుగు భాషలోని అన్న తమ్ముడు, అక్క, చెల్లెలు, అనే పదాలకి ఆంగ్లంలో వేరు వేరు పదాలు లేవు. వీటిని సూచించేందుకు Brother, Sister అనే పదాలకు ముందు Younger / Elder చేర్చి చెప్పడం జరుగుతోంది.

లక్ష్య భాషలో కొన్ని పదాలకు సమానార్థకాల్ని తయారు చేసేటప్పుడు మూల భాషా పదానికి తుల్యమైన సమానార్థక పదం ఉన్న సందర్భంలో కూడా మూల భాషా పదంలోని సగ భాగానికి సమానార్థకాన్ని తయారు చేసి సగ భాగాన్ని యథాతథంగా గ్రహించటం జరుగుతుంది.

ఉదా :-

Romanisation	—	రోమనీకరణం
Vowel Murmured	—	మర్మరితాచ్చు
Pay & Accounts	—	వేతన అకౌంట్లు
Personal file	—	వ్యక్తిగత ఫైలు
Pass Book	—	పాస్ పుస్తకం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషాశాస్త్ర పారిభాషిక పదజాలాన్ని పరిశీలించినట్లయితే తెలుగులో ప్రతిలేఖన రూపాలు ఆగత మిశ్రరూపాల కంటే తక్కువగా వున్నాయని చెప్పవచ్చు.

ఉదా :-

Apraxia — అప్రేక్సియ

Nebula — నెబ్యులా

Shwa — ష్వా

సాధారణంగా తమిళంలోని అన్ని పదాలకి అనువాద రూపాలు ఏర్పడి ఆ అనువాద రూపాలు వ్యవహార ప్రాచుర్యాన్ని వహిస్తాయి. అనేది పండితాభిప్రాయం. కాని, కొన్ని తమిళ పదకోశాల్లోని అనువాదాల్ని పరిశీలిస్తే పండితాభిప్రాయానికి భిన్నంగా ఆగత మిశ్ర రూపాలు, ప్రతిలేఖన రూపాలు ఎక్కువగా కన్పిస్తాయి. ఏ భాషలోనైనా నూటికి నూరు పాళ్ళు అనువాదాలే వుండడం సాధ్యం కాదు. ఏ భాషలోనైనా కొద్దో గొప్పో ఆగత మిశ్రరూపాలు, ప్రతి లేఖనాలు వుండక తప్పదు. కాని, భాషా శాస్త్రానికి సంబంధించి తమిళ పదకోశాన్ని పరిశీలిస్తే ఆగత మిశ్ర రూపాలు, ప్రతి లేఖన రూపాలు ఎక్కువగా కన్పిస్తున్నాయని తెలుస్తుంది.

ఆగత మిశ్ర రూపాలకి ఉదా ;

False alarm rate - పిళై అలార వికిదం

Cathode ray - కెత్తాడు కదిర్

Anglicization - ఆంగిల వాక్కం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిలేఖన రూపాలకి ఉదా :

Chimpanzee	-	చింపాంజి
Chronograph	-	కురోనోకిరాప్పు
Colon	-	కోలన్
Colony	-	కాలని

పై ఆంగ్ల పదాల తెలుగు తమిళ అనువాద రూపాల్ని పోల్చి చూస్తే తెలుగు అనువాద రూపాల్లో ఎక్కువ భాగం మూలానికి దగ్గరగా లేవని, తమిళ అనువాద రూపాలు మూలానికి దగ్గరగా వున్నాయని తెలుస్తుంది. తెలుగు కోశంలో ప్రతిపదానికి అనువాద రూపాన్ని తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తేలింది. తమిళంలో అలాకాక కొన్ని పదాలకి అనువాద రూపాల్ని తయారుచేయడానికి బదులుగా ప్రతిలేఖన రూపాల్ని, ఆగత మిశ్రరూపాల్ని తయారుచేయడానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది. తెలుగు అనువాద రూపాలు చాలావరకు సంస్కృత భాషా పదభూయిష్ఠాలు. తమిళ అనువాద రూపాలు తమిళభాషా పదభూయిష్ఠాలుగా ఉన్నాయి.

మొత్తం మీద తెలుగు తమిళభాషల్లో పదస్థాయికి సంబంధించిన అనువాద రూపాలు ఆయా సందర్భాల్ని బట్టి ప్రతిలేఖనాలుగా, ఆగత మిశ్రరూపాలుగా. అనువాదరూపాలుగా రూపొందించబడ్డాయని తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద సమస్యలు

Problems of Translation

మూల భాషలోని విషయానికి లక్ష్య భాషలో సమానార్థకాల్ని తయారు చేయడం అనువాదమని అనువాదాన్ని స్థూలంగా నిరూపించవచ్చు. వర్ణ, పదాంశ, వాక్య, అర్థ సంబంధిత సమానార్థకాల్ని సమకూర్చడం ఆదర్శానువాద (Ideal Translation) మవుతుంది. అనువాదమనేది సామాన్యుడు భావించినంత సులభమైన పని కాదు. అనువదించేటపుడు అనువాదకుడు కొన్ని సమస్యల్ని ఎదుర్కొ-వలసివస్తోంది. మూల భాషా రచయిత భావాన్ని, స్వరాన్ని (Tone) ఉద్దేశాన్ని, అనుభవాన్ని, అభిప్రాయాల్ని లక్ష్య భాషా రచయిత అనుసరించడంలో ఎదురయ్యే సమస్య అతి ముఖ్యమైంది.

పద్యం మూల భాషలో ఎంత పటిష్ఠంగా వుంటుందో లక్ష్య భాషలో కూడా అంతే పటిష్ఠంగా రావడం సాధ్యం కాదని ఫ్యూరిష్టర్ అభిప్రాయ పడుతున్నాడు. రాబర్ట్‌ఫ్రోస్ట్ అభిప్రాయం కూడా ఇదే. పద్య ప్రక్రియ అనువాదానికి దూరమయింది. ఒక వేళ పద్యానువాదం చేసినప్పటికి మూలానికి, అనువాద ప్రతికి సేతువుని కట్టడానికి వీలుకానంత దూరంలో ఉంటుందే కాని, మూలానికి దగ్గరగా ఉండదు. అని పండితుల అభిప్రాయం.

John Middleton Synge : A Translation is no Translation unless it will give you the music of a poem along with the words.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[కవిత్వంలోని పదాలతో పాటు శ్రావ్యతను కలిగించని అనువాదం అనువాదమనిపించుకోదని మిడిల్‌స్టన్ అభిప్రాయం.]

అనువాదకుడు రెండు భాషల్లోను అంటే మూల లక్ష్య భాషల్లో సమానమైన ప్రావీణ్యాన్ని కలిగి ఉన్నపుడు పై అభిప్రాయాలు అనువాద విషయంలో సత్యం కాక పోవచ్చు. అనువాదకుడు కేవలం భాషాశాస్త్ర సంబంధిత సమానార్థకాల్ని తయారు చేయడమే కాక, క్రొత్త పదాల్ని సృష్టించ గలిగిన ప్రావీణ్యాన్ని కూడా కలిగి వుండాలి.

11వ శతాబ్దంలో ప్రారంభమైన అనువాదం 20 వ శతాబ్దం వరకు కొనసాగుతూ రావడమే కాక, ఆకస్మికమైన పరిణామాన్ని పొందింది. పాఠ్య గ్రంథాల్ని, గ్రంథాల్ని అనువదించడమనేది గతకొన్ని శతాబ్దాలుగా జరుగుతూ వస్తోంది.

భాషాశాస్త్ర విధానంలో అనువాదం ఒక క్రమబద్ధమైన అభ్యాసాన్ని ఇటీవలికాలంలో సాధించింది. 1960 ప్రాంతంలో అనువాదాలకు సంబంధించిన సిద్ధాంత గ్రంథాలు వెలుగులోకి వచ్చాయి. అవి J. C. Catford (1965) Nida (1969). ఈ ఇద్దరు మేధావులు శాస్త్రీయ, భాషాశాస్త్ర సంబంధిత అనువాద విధానాల్ని గురించిన, అనువాద అర్హతల్ని గురించిన సలహాలను సిద్ధాంతాల రూపంలో తెలియజేశారు.

అనువాద సమస్యలు :

అనువాద ప్రక్రియ క్లిష్టమై సమస్యలతో కూడుకొన్నటువంటిది. ఈ ప్రక్రియను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటాలియన్ సామెత :

Traduttore traditore : "A Translator is a traitor" అనువాదకుడు రాజద్రోహి అని ఇటాలియన్ సామెత. ఏ అనువాదకుడైతే సమర్థవంతంగాను, ఉపయోగకారిగాను, తగిన వాడుగాను ఉండదో అటువంటి అనువాదకుడికి మాత్రమే ఈ ఇటాలియన్ సామెత వర్తిస్తుంది. అనువాదకుడు అనేక సమస్యల్ని ఎదుర్కోవలసి వస్తోందని ఇతఃపూర్వమే పేర్కొనబడింది. సమస్యలుగా పేర్కొనే వాటిలో మొదటి సమస్య భాషాశాస్త్ర స్థాయిలకన్నింటికి సమానార్థకాల్ని తయారు చేయడం. ఇది సాధ్యమైన పనిరాదు. మూలభాషా పదానికి సరైన సమానార్థకాల్ని లక్ష్యభాషలో తయారుచేయడం అంత సులభమైన పని కాదు. అయినా, భాషల మధ్య సంస్కృత సంబంధాలుండవచ్చు. కాబట్టి వీటిద్వారా కొంతవరకు ఈ పనిని సాధింపవచ్చు.

ఉదా : ఆంగ్లంలో

Good Morning, Good After Noon Good Evening. వీటికి సరైన సమానార్థకాలు హిందీలో లేవు. ఆ మాట కొస్తే తెలుగులోను లేవనే చెప్పాలి. "నమస్తే" అనే ఒకే ఒక్క పదం ఈ మూడు పదాలకి సమానార్థకంగా వాడబడటం మనం గమనించవచ్చు. అదే విధంగా Yesterday, tomorrow అనే రెండు ఆంగ్ల పదాలకు హిందీలో కల్ అనే పదం సమానార్థకంగా ఉంది. ఈ కల్ అనే హిందీ పదం నిన్న లేదా రేపు అనే కాలవాచక సూచకంగా ఉపయోగింపబడుతోంది. అదే విధంగా పర్సోమ్ (Parsom) అనే హిందీ పదానికి తెలుగులో మొన్న, ఎల్లుండి అదే కాలవాచక సూచక పదాలు, సమానార్థకాలుగా గ్రహింపబడుతున్నాయి. హిందీలోని చాచా, యహూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(Taya), మామా (Mama) పూఫా (foofa) పదాలకు ఆంగ్లంలో Uncle సమానార్థకంగా వ్యవహరింపబడుతుంది. మామీ, పూఫి అనే హిందీ పదాలకి ఆంగ్లంలో సమానార్థకం Aunt అనే పదం. అదే విధంగా ఆంగ్లంలోని Brother in Law అనే పదానికి సమానార్థకంగా హిందీలో (Jija) జీజా, లేదా (Sala) సాలా అనే పదాలు వాడబడు తున్నాయి. తెలుగులో బావ, బావమరిది వాడిబడుతున్నాయి. ఈ బంధు వాచక పదాలు అనువాదకులకు పెద్ద సమస్యగా పరిణమించాయి. ఇలాగే రంగుల పేర్లు కూడాను.

అనువాదంలో ఎదురయ్యే రెండో రకం సమస్య సామెతలు, జాతీయాలు, నానుడులకు సంబంధించింది. ఇవి ఆయా భాషా సంస్కృతిని బట్టి ఏర్పడుతాయి. వీటిని అనువదించేటపుడు అనువాదకుడు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. వీటిని అనువదించే సందర్భంలో పదాంశ నిర్మాణానికి సంబంధించిన సమానార్థకాలు అర్థనిర్మాణానికి సంబంధించిన సమానార్థకాలు చాల ముఖ్యమైనవి

ఉదా :

Mera sir chakkar kharaha Hai (Hindi)

My head is eating circles (English)

నా తల తిరుగుడు తింటూంది (తెలుగు)

Use dhekh kar mera dil bag - bag Ho gaya (Hindi)

My heart became garden - garden when I saw him (English)

అతన్ని చూచి నా హృదయం తోట-తోట అయిపోయింది (తెలుగు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై రెండు హిందీ వాక్యాలకు అనువాదం తెలుగు (1)తల తిరుగు తోంది, అని మొదటి వాక్యానికి (2) అతన్ని చూచినపుడు నా సంతో షానికి హద్దుల్లేవు అని రెండోవ వాక్యానికి అర్థం. పై ఉదాహరణల్లో అనువాదకుడు అర్థసంబంధమైన సమానార్థకాల్ని తయారుచేసినట్లు తెలుస్తుంది. భాషాశాస్త్ర సంబంధిత స్థాయిల్లో క్రమంగా పదపదాను వాదం చేయబడింది. కాని, పదక్రమానువాదాని కంటే భావ సంబంధిత అనువాదం చేయడం చాలా అవసరం. అనువాదకుడు అనువాదానికి పూనుకొనేటపుడు పై విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. కాబట్టే అను వాదాన్ని ఒక భాషలోని గుర్తుల సమితిని మరొక భాషలో ఆ గుర్తుల సమితి అర్థాన్ని పరివర్తింపజేయాలి అని Dotest నిర్వచించారు.

The transference of meaning from one set of patterened symbols into another set of patterened symbols .... Dotest

నియత శ్రేణ్యనువాదం (Rank bound) మంచి అనువాదం కాదు.

ఉదా :

It's raining cats and dogs.

దీన్ని Hindi లోకి అనువదించినట్లయితే

Kulte billi baras rahi hain (Hindi).

అది కురుస్తుంది పిల్లుల్ని కుక్కల్ని (Telugu).

ఈ అనువాద వాక్యాలు నియత శ్రేణ్యనువాదాన్ని అనుసరించిన పదపదానువాదం అవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాద విధానాల్లో శ్రేష్ఠమైన విధానం స్వతంత్రానువాదం. స్వతంత్రానువాదం అనియత శ్రేణ్యనువాదానికి చెందుతుంది.

వాక్యం అంటే ఒక సంపూర్ణ భావాన్ని వ్యక్తం చేసే ప్రమాణం అని కదా ముందరి ప్రకరణాల్లో చెప్పబడింది.

ఇంగ్లీషులో అనేక ఉపవాక్యాలు గల సంశ్లిష్ట వాక్యాన్ని అలాగే అనేక ఉపవాక్యాలు గల దీర్ఘవాక్యంగా తెలుగులోకి అనువదిస్తే అది కృత్రిమంగా ఉంటుంది. తెలుగు భాషా నిర్మాణానికి సహజమైన పద్ధతిగా స్ఫురించదు. సంశ్లిష్ట వాక్యాన్ని చిన్న చిన్న వాక్యాలుగా విడగొట్టడానికి వీలైతే విడగొట్టి అనువదించవచ్చు. కాని, కొన్ని సందర్భాల్లో ఆ సంశ్లిష్ట వాక్యం మొత్తం ఒకే భావాన్ని ఏక సూత్రంగా కలిగి ఉంటే అటువంటి సందర్భాల్లో అనువాదకుడు జాగరూకతతో ఆ భావాన్ని చెడగొట్టకుండా అనువదించాలి. సంశ్లిష్ట వాక్యాల్ని తన ఇష్టమొచ్చినట్లు అర్థం లేకుండా ముక్కలు చేస్తే ఆ భావం కూడా ముక్కలు ముక్కలై సారహీనం కావడమో, విరూపం చెందడమో, లేదా సర్వనాశనం కావడమో జరుగుతుంది. అంటే వాక్యాన్ని ముక్కలు ముక్కలుగా విభజించకుండా ఒకే వాక్యంగా రాస్తే తెలుగులో కృత్రిమంగాను, అన్వయ క్లిష్టంగానూ దుర్బోధకంగానూ తయారవుతుంది. ముక్కలుగా విడగొట్టితే అర్థనష్టం కలుగవచ్చు.

ఈ రెండు ప్రమాదాలకు గురికాకుండా ఆ వాక్యాన్ని అనువదించాలంటే అనువాదకుడికి చాలా కష్టంగా ఉంటుంది. కాబట్టి వాక్యాన్ని ఉపవాక్యాలుగా విభజించేటపుడు అనువాదకుడు జాగరూకతను వహించాల్సి వుంటుంది. మూల, లక్ష్యభాషలు రెండు బాగా తెలిసిన వాళ్ళు అనువాదానికి పూనుకున్నా వారికి కూడా సమస్యలు ఎదురవుతుంటాయి. అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాద సమస్యల ప్రవృత్తి అటువంటిది. అనువాద సమస్యల్ని రెండు వర్గాలుగా విభజించవచ్చు. వాక్య నిర్మాణానికి సంబంధించిన సమస్యలూ, పదాలకి సంబంధించిన సమస్యలూ, వ్యస్త పదాలు, సమస్త పదాలు, పద బంధాలు, జాతీయాలు, నుడికారాలు కూడా పదాల క్రిందకే వస్తాయి.

ఆంగ్లంలో ఒక వాక్యం ఉందనుకోండి. ఆ వాక్యమంతా మనకు అర్థమౌతుంది. ఆంగ్ల వాక్యంలోని ప్రతిమాటకూ తెలుగు సమానార్థకాలు ఉన్నా ఆంగ్ల వాక్యంలోని మాటలన్నింటిని కలిపి తెలుగు వాక్యం రాయడం కష్టమవుతుంది. అలాంటప్పుడు ఆంగ్ల వాక్యంలోని కొన్ని పదాల్ని వదిలేసి తెలుగు వాక్యం చెప్పాల్సి వస్తుంది. వాక్య నిర్మాణ సమస్యలంటే అలాంటివే. ఉదాహరణకు :- మూలభాష నుండి వాక్యాన్ని లక్ష్యభాషలోకి అనువదించేటపుడు మూలభాషా లక్షణాలను దృష్టిలో పెట్టుకోకుండా లక్ష్యభాష నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష్యభాషా లక్షణాలను అనుసరించి వాక్యాన్ని అనువర్తింపజేయాలి. ఆంగ్లంలో అనేక ఉపవాక్యాల సహాయంతో ఒక పెద్ద వాక్యాన్ని తయారుచేయవచ్చు. తెలుగులో కూడా ఈ విధంగా తయారు చేయవచ్చు. కాని, చాల కష్టమైన పని. సంస్కృతం, ఉర్దూ, హిందీ, బెంగాలీ మొదలైన ఉత్తరాది భాషల్లో ఆంగ్లం వలె ఉపవాక్యాల సహాయంతో ఒక పెద్ద వాక్యాన్ని తయారు చేయవచ్చు. ద్రావిడ భాషల్లో ఈ పద్దతి అనుసరింప వీలుకాదు.

తెలుగులో చిన్న ఉపవాక్యాలుగల వాక్యం సహజంగా ఉంటుంది.

ఉదా :

యెవడు చేసుకున్నంత వాడు అనుభవిస్తాడు
నీవు ఎపుడు రమ్మంటే అపుడు వస్తాను.

వంటి వాక్యాలు తెలుగుకి సహజమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూలభాషలోని వాక్యం క్లిష్టంగా, అనేక ఉపవాక్యాలతో కూడి ఉన్నప్పుడు, దాన్ని అర్థం చేసుకోవడంలో అనువాదకుడు పొరపాటు పడితే అనువాదంలో విధిగా తప్పు వస్తుంది. మూలభాషలోని వాక్యాన్ని బాగా అర్థం చేసుకొని కూడా, ఆ భావాన్ని స్పష్టంగా వ్యక్తం చేయగల లక్ష్యభాషా వాక్యాన్ని నిర్మించడంచేతగాక పోతే కూడా సరైన అనువాదం తయారు కాదు

ఆధునిక యుగంలో జరిగే అనువాదాలు ప్రధానంగా ఆంగ్లం నుండి తెలుగులో చేయబడేవి. ఆంగ్ల ఉచ్చారణ నియమాలు ఇతర భాషల పదాలకు వర్తింపవు. స్థల, వ్యక్తి నామాల ఉచ్చారణలు తెలిపే ప్రత్యేక నిఘంటువుల సాయం ఉంటే తప్ప మనం ఆంగ్లేయుల పేర్లను తెలుగులో నిర్దుష్టంగా రాయలేం. అలాంటి ఖరీదైన నిఘంటువుల్ని కొనడం అందరికి సాధ్యం కాదు. గనుక, పెద్ద గ్రంథాలయాల్లోను, అనువాద గ్రంథాల్ని ప్రచురించే ప్రచురణ సంస్థల్లోనైనా అలాంటి నిఘంటువులుంటే మన అనువాదాలు కొంత మెరుగు పడవచ్చు.

సంస్కృతంలో ఏక, ద్వి, బహు అని మూడు వచనాలుంటే తెలుగులో ఏక బహువచనాలని వచనాలు రెండే వున్నాయి. ద్వివచనం లేదు. సంస్కృత ద్వివచనం తెలుగు బహువచనంగా పరిగణింప బడుతుంది. అదే విధంగా ఆధునిక ప్రామాణిక ఆంగ్లభాషలో —

This These
That Those } అని నాలుగు వచనాలున్నాయి.

Scotish English లో ఆధునిక ఆంగ్ల భాషలోలాగా నాలుగు వచనాలు లేవు. మూడు వచనాలు మాత్రమే ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవి : This, That, You

ఆధునిక ఆంగ్ల భాషలో This, That, These, Those అని నాలుగు వచనాలు ఉన్నాయి.

Scotish English లోని మూడు వచనాలు ప్రామాణిక ఆంగ్ల భాషలోని నాలుగు వచనాలకు సమానకాలు. అందువల్ల ఆంగ్ల భాషలోని that, those లకు scotish లో మాత్రం you సమానార్థకంగా వాడబడుతుంది.

వీటిని బట్టి మూలభాషలోని ప్రమాణానికి లక్ష్యభాషలో సమానార్థకాలను తయారు చేయడంలో అనేక సమస్యలు ఎదురవుతాయని స్పష్టం. కాబట్టి ఆయా భాషల నిర్మాణాన్ని బట్టి అనువాదాన్ని చేయాలనే విషయం. అనువాదకుడు మొట్టమొదటగా గుర్తించవలసిన విషయం. అనువాదానికి పూనుకొన్నపుడు ఎటువంటి సమస్యలు ఏర్పడతాయి. వాటిని ఏ విధంగా పరిష్కరించాలన్న విషయం క్లుప్తంగా వివరించడం జరిగింది. ఇది సంపూర్ణ వివరణ కాదని పాఠకులు గుర్తింతురుగాక. అనువాద సమస్యల పైన ఒక ప్రత్యేక గ్రంథం వెలువడడం చాలా అవసరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

19. అనువాద ప్రాముఖ్యం

ఆది నుండి అనువాదాలుండటాన్ని బట్టి అనువాదాల ప్రాముఖ్యాన్ని గుర్తించవచ్చు. ప్రపంచంలోని భిన్న మతాల, జాతుల సంస్కృతుల్ని, శాస్త్రవిషయాల్ని తెలుసుకోటానికి అనువాదం తప్పనిసరి. పూర్వకాలంలో లాగా ప్రజలు ఇతర ప్రాంతాల, దేశాల విషయాల్ని తెలుసుకోలేక పోవటమనేది లేదు. ప్రపంచంలోని అన్ని విషయాలు అందరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. కాని, వచ్చిన చిక్కల్లా భాషా భేదమే. ఆయా ప్రజలు తమ సాహిత్యాన్ని, శాస్త్రాల్ని తమ భాషల్లోనే రాసుకోవటం వల్ల, ప్రపంచంలో అనేక భాషలుండటంవల్ల ఈ సమస్య ఏర్పడింది. దీనికి పరిష్కారంగా అనువాదాలకి ప్రాముఖ్యం ఏర్పడింది.

ఏ భాష పరిపుష్టిని కలిగి ఉండదు. ఏ సంస్కృతి, సాహిత్యం గొప్పది కాదు. కాబట్టి ఇతర భాషలపై ఆధారపడక తప్పదు. ఒక భాష నుండి మరో భాషలోకి విజ్ఞానం రావాలంటే అనువాదం తప్పని సరి. భాష పెరగటానికి, సంపూర్ణతని పొందటాని అనువాదాలు కచ్చితంగా ఉండాల్సిందే.

ఉదా :

సంస్కృతం నుండి ఇన్ని కావ్యాలు, శాస్త్రాలు తెలుగులోకి అనువదించకుండా ఉండి ఉంటే తెలుగు సాహిత్యం ఇంతగా అభివృద్ధి చెందేది కాదు. అదే విధంగా ఈ రోజు ఆంగ్లం నుండి శాస్త్రాలు గణితాది విషయాలు అనువదించకుండా ఉండి ఉంటే మనం ఎంతో వెనుకబడి ఉండే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాళ్ళం. ప్రపంచ భాషగా చెప్పబడే ఆంగ్లంలోకి ఎన్ని గ్రీకు, లాటిన్, సంస్కృతులకి సాహిత్యాలకి సంబంధించిన గ్రంథాలు అనువదించబడ్డాయో లెక్క తేలటంలేదు. సంస్కృతం నుండి తెలుగులోకి ఎన్ని గ్రంథాలు అనువదింపబడ్డాయో అదే సంఖ్యలో ఆంగ్లంలోకి వెళ్ళాయి. ఇదంతా అనువాదానికుండే ప్రాముఖ్యతని తెలుపుతుంది.

తెలుగులో ఆధునిక కాలంలో వచ్చిన సాహిత్య విప్లవాలకి కారణం అనువాదాలే! భావ కవితా రూపం నవల, నాటిక మొదలైనవి ఆంగ్ల ప్రభావంవల్లే వచ్చాయనటం నిర్వివాదం.

ప్రతి దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందే అవకాశం లేదు. కేవలం అభివృద్ధి చెందిన దేశాలే శాస్త్రాభివృద్ధిని పొంది ఉంటాయి. అటువంటప్పుడు బడుగు దేశాలు సాంకేతిక విషయాల్ని తెలుసుకోవాల్సిన అవసరముంది. కాబట్టి అనువాదం అవసరమైంది.

ఏ భాషలో ఎక్కువగా శాస్త్రాలు, సాహిత్యం అభివృద్ధి చెందుతాయో ఆ భాషని మిగిలిన ప్రజలు నేర్చుకొంటే ఈ అనువాదం బెడద తప్పిపోతుందని అనువాదాన్ని దూషించిన పండితోత్తములు లేదిపోలేదు. అలా చేస్తే సమస్య తీరిపోతుంది. కాని, అలా చేయటానికి ఏ భాషలో ఎపుడు శాస్త్రాలు, సాహిత్యం అభివృద్ధి చెందుతుందని నిక్కచ్చిగ చెప్పగలం? ఒకప్పుడు సంస్కృత సాహిత్యం గొప్పదని అందరూ ఆ భాషని నేర్చుకున్నారు. ఇపుడు ఆంగ్లం గొప్పదై పోయింది. మళ్ళీ ఇపుడు ఆంగ్లాన్ని నేర్చుకోవాల్సి వస్తోంది. రేపు మరో భాష గొప్పదైతే? మరో విషయమేమిటంటే ఇతర భాషల్లో ఉండే విషయాల్ని తెలుసుకోవాలంటే అందరూ ఆ భాషల్ని నేర్చుకోవాలి. అంటే ప్రపంచంలో అందరికీ అన్ని భాషలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావాలి. ప్రపంచంలో అందరూ చదువుకున్న వారుకారు కదా! అటు వంటప్పుడు అందరూ అన్ని భాషల్ని నేర్చుకోవడమనేది కల్లోని మాట. ఎవరో కొందరు అన్ని భాషల్ని నేర్చుకొని ఆ భాషల్లోని శాస్త్ర సాహిత్యాల్ని అనువదిస్తే మిగిలిన ప్రజలు దాన్ని తెలుసుకోటానికి వీలవు తుంది. కాబట్టి అనువాదానికి అంత ప్రాముఖ్యం ఏర్పడింది. ఇపుడు అనువాదం ఎంత ఉన్నత స్థాయిలో ఉందో చెప్పటానికి ఒక్కుదాహరణ: రష్యన్ భాషలోని సాహిత్య, శాస్త్ర విషయాల్ని ఆంగ్లంలోకి దాన్నుంచి ప్రపంచంలోని అన్ని భాషల్లోకి అనువదిస్తున్నారు. అదే విధంగా అన్ని భాషల్లోని విషయాల్ని రష్యన్‌లోకి అనువదించటం జరుగుతోంది. అను వాదం అనేది ఒక విప్లవంగా తయారైంది. అందువల్లనే ఆధునిక యుగం అనువాద యుగమా అనే సందేహం పండితుల్లో కలుగుతోంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20. భాషా శాస్త్రానికి అనువాద శాస్త్రానికి గల సంబంధం

శాస్త్రీయ దృక్పథంలో భాషని పరిశీలించేది భాషాశాస్త్రం. జంతు శాస్త్రజ్ఞుడు ఎలా జంతువుల్ని పరిశీలించి వాని స్వరూప స్వభావాల్ని తెలియ జేస్తాడో అలాగే భాషా శాస్త్రజ్ఞుడు భాషల్ని పరిశీలించి నాటి తత్త్వాన్ని తెలియ జేస్తాడు. భాషా తత్త్వాన్ని దాని అంతర్గత నిర్మాణాన్ని గ్రహించ టానికి భాషాశాస్త్రముపకరిస్తుంది. భాషా నిర్మాణం రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది అని భాషా లక్షణాల్ని బట్టి తెలుస్తుంది. అవి.

(1) వాగ్రూప ధ్వని సముదాయం (Expression or Speech)

(2) ఆ ధ్వని సముదాయం వ్యక్తం చేసే భావం లేక అర్థం. (Content or meaning)

భాషా శాస్త్రజ్ఞుడీ ధ్వని సముదాయాన్ని భావాన్ని వ్యక్తీకరించే పనా ర్థంగా భావిస్తాడు. వాగవయవాల సహాయంతో ఉత్పన్నమయ్యే ధ్వనులు ఒక్కొక్క భాషలో ఒక్కొక్క పద్ధతికి కట్టుబడి వుంటాయి. ఆ ధ్వనుల సముదాయంలోని పద్ధతి, నిర్మాణంలోని భేదం భాషా భేదాల్ని కలిగిస్తాయి. ఆయా భాషల్లోని ధ్వనుల నిర్మాణం ఆయా భాషల అంతర్గత నిర్మాణాన్ని కూడ నిర్దేశిస్తాయి.

భాషా శాస్త్ర పరిధిలో ముఖ్యంగా మూడు అంశాలున్నాయి. అవి

(1) వ్యక్త నిర్మాణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) భావ నిర్మాణం (3) పదజాలం

ఈ మూడింటిలో పదజాలం పుట్టడం నశించటం జరుగుతుంది. ఒక కాలంలో ఉన్న పదజాలానికి వేరు పదజాలం చేరుతుంది. కనుకే_

"Vocabalary is the least stable and even the last Characteristic of the three components of the language" - (H. A. Gleason) అని అన్నారు.

భాషలో నూతన పదజాలం, నూతన విషయాలకి సంబంధించిన భావాలు వచ్చి చేరినప్పటికీ అవి పై భాషా లక్షణాల్ని మార్చలేవు. వ్యక్త నిర్మాణంలో మార్పులు సామాన్యంగా వుండవు. ఒక భాషా వ్యవహర్త పర భాషల్ని నేర్చుకుంటే ఆ భాషల ధ్వనుల ప్రభావం కొద్దిగా ఉండవచ్చు. అలాగే నూతన వ్యాకరణ కార్యాలు కూడా స్వల్పంగా మాతృభాషలోకి రావటం జరగవచ్చు. ఈ మార్పులు పదజాలం వచ్చినంత వేగంగా రావు.

వేదాల్లో శిక్ష, ప్రాతిశాఖ్య అని రెండు విభాగాలున్నాయి. శిక్షలో వర్ణాలు, స్వరాలు, మాత్రలు అన్ని వివరింపబడ్డాయి. ఆధునిక యుగంలో ధ్వని విజ్ఞాన శాస్త్రమని దేనినైతే అంటున్నామో దానికి ఆధారం శిక్షయే. శిక్షలో ధ్వనులకు సంబంధించిన విశేషాలు చెప్పబడి ఉన్నాయి. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు ఏకాచ్చుతో కూడిన ఉచ్చారణా ప్రమాణ మక్షరం అని అన్నారు. అచ్చులన్నీ అక్షరాలుగా పరిగణింపబడతాయి. "Single chest pulse movement" -ఏక నాడీ స్పందనలో ఉచ్చరింపబడెడి ధ్వని సమూహం కూడా అక్షరమని భాషా శాస్త్రజ్ఞుల భావన.

అచ్చులు (Vowels) : అచ్చులకి వర్ణ, అక్షర స్థాయిలు రెండు న్నాయి. వర్ణాలు, ఒక భాషకి చెందిన వ్యక్తులందరికీ సర్వ సమానంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వున్న ధ్వని లక్షణాలు. ఆ భాషా సమాజంలోని వ్యక్తులందరూ ఆ భాషా ధ్వనుల్ని మరల మరల ఉత్పత్తి చేయగల సమర్థులు. ప్రతి భాషలోని వర్ణాల సంఖ్య పరిమితంగానే వుంటుంది.

ఉదా :-

ఆంగ్లంలో 26 వర్ణాలు. వర్ణం భాషలో కనిష్ఠాంశం. ఈ వర్ణాల పైనే భాష సంపూర్ణ వ్యక్తి నిర్మాణం ఆధారపడి వుంటుంది. వర్ణం ఒక భాషా సంబంధమైన అంశం మాత్రమే. వివిధ భాషల్లో వివిధ ధ్వనిరూపాలు వర్ణాలుగా పని చేయవచ్చు.

వ్యక్త నిర్మాణంలో ముఖ్యమైన రెండో అంశం పదాంశం. అర్థవంతమైన ప్రతి అంశం భాషలో పదాంశంగా గుర్తింపబడుతుంది.

ఉదా :-

ఆవులు అనే పదంలో /ఆవు/లు/ అనే రెండు పదాంశా లున్నాయి. ఇచట /లు/ అనేది బహువచనార్థాన్ని తెలుపు పదాంశం. పదాంశమే వ్యక్త నిర్మాణానికి భావ నిర్మాణానికి సంబంధాన్ని కలిపేది. పదాంశం వర్ణం ఇవి రెండూ వ్యక్త నిర్మాణంలో భాగాలైనప్పటికీ పదాంశం అర్థవంతమైంది. వర్ణానికి అర్థభేదాన్ని కలిగించే శక్తి వుంది. ఈ రెండు అంశాల్ని మౌలికాంశాలుగా గ్రహించి భాషా శాస్త్రజ్ఞుడు భాషకి ఒక నిర్దిష్టమైన వివరణను యివ్వటానికి ప్రయత్నిస్తాడు. ఇదీ భాషా శాస్త్రానికి సంబంధించిన సంక్షిప్త వివరణ.

అనువాద నిర్వచనం **(Definition of Translation) :-**

మూల భాషలోని పదాలకి లక్ష్య భాషలో సమానార్థకాల్ని తయారు చేయటాన్ని అనువాదమని అంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

The replacement of Textual material in one language (S. L.) by equivalant textual material in another language (T. L.) — Catford

"A Cinguistic Theory of Translation" అనే గ్రంథంలో అనువాదాన్ని నిర్వహించాడు.

అనువాదం ఒకే కుటుంబానికి చెందిన భాషల మధ్య జరగవచ్చు. వేరు వేరు కుటుంబాలకి చెందిన భాషల మధ్య కూడా జరగవచ్చు. అనువాదం ఎల్లప్పుడు మూల భాష నుండి లక్ష్య భాషలోకి జరుగుతుంది. అనువాదం లిఖిత రూపల కావొచ్చు. వాగ్రూపం కావొచ్చు. రెండు రూపాలకూ ప్రాధుర్యం లభిస్తుంది.

Textual material అనేది ఒక గ్రంథం గాని గ్రంథంలోని కొంత భాగంగా గాని ఒక వాక్యంగా గాని ఒక పదంగా గాని కావచ్చు లేదా గ్రంథాలయం మొత్తం కావచ్చు.

Equivalence అంటే మూల భాషలోని పదాలకి లక్ష్య భాషలో సమానార్థకాల్ని తయారు చేయడమని అర్థం.

భాషా శాస్త్రానికి అనువాద శాస్త్రానికి సన్నిహిత సంబంధముందనేది పండితుల అభిప్రాయం. వీటి రెంటికి సంబంధముంది గనుకనే Catford "Translation is a branch of compartive linguistics" అని అన్నాడు తన గ్రంథంలో. ఉత్తమ అనువాదకుడు. ఉత్తమ భాషా శాస్త్రవేత్త అయి వుండాలనేది పండితుల భావన. అనువాదకునికి మూల, లక్ష్య భాషల తత్త్వం స్పష్టంగా తెలిసి వుంటే అనువాదం ఉత్తమంగా వుంటుందనేది పండితుల అభిప్రాయం. అనువాదం చేయాలంటే మూల భాషలోని Text ను ప్రమాణాలు (Units) గా విడగొట్టుకోవడం చాలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవసరం భాషా ప్రమాణాల్ని తెలియజేసేది భాషా శాస్త్రం. అందువల్లనే అనువాద సిద్ధాంతాల్ని వివరించడానికి ముందుగా క్లుప్తంగా భాషా శాస్త్రాన్ని వివరించాడు Cat ford. వీటిని బట్టి అనువాద శాస్త్రానికి భాషా శాస్త్రానికి సన్నిహిత సంబంధ ముందనటం స్పష్టం. ఉత్తమ సాహిత్య వేత్త, ఉత్తమ భాషా శాస్త్రవేత్త అయిన వాడు ఉత్తమ సాహిత్యానువాదాల్ని వెలువరింప చేయగలడని అనడంలో సందేహం లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21. అనువాద ప్రయోజనాలు

అనువాదం ప్రాముఖ్యాన్ని సంపాదించుకోవటం వలన కలిగే పరిణామాలని చూస్తే అనువాదం భిన్న దేశాల భాషల సంస్కృతుల ప్రజల్ని ఒకే త్రాటి మీద నడిపేందుకు పనికి వస్తుందని చెప్పవచ్చు. అనువాదం వలన ప్రపంచంలో అందర్ని గురించి అందరికి తెలుస్తుంది. దాని వలన ఏ ప్రజల మనోభావాలు ఎటువంటివో తెలిసికొని ఆ విధంగానో దానికి భిన్నంగానో నడుచుకొనే అవకాశం కలుగుతుంది. ఉదాహరణకి పాశ్చాత్య దేశాల్లోని ప్రజల మనస్తత్వాలు దోపిడీలకి, నేరాలకి, అరాచకానికి క్రమశిక్షణా రాహిత్యానికి, అనేక మానసిక బలహీనతలకి ఆలవాలమై ఉంటాయంటారు. ఈ విషయం మనకెలా తెలిసింది? ఆంగ్ల గ్రంథాల్ని అనువదించటం మూలంగా తెలిసింది. మనం ఆయా దేశాలకు వెళ్ళకుండానే వాళ్ళని చూడకుండానే ఆ ప్రజల మనోభావాల్ని తెలుసుకోవచ్చు. అదే విధంగా మన దేశంలోని సంస్కృతి, ఆచార వ్యవహారాలు ఇతర దేశాల వారికెలా తెలిశాయి? మన పుస్తకాల్ని అనువదించటం మూలంగానే. కాబట్టి అనువాదం ప్రపంచంలోని ప్రజల మనస్తత్వాల్ని అందరికీ తెలిపేందుకు ఉపయోగపడుతుంది.

మానవ ఆలోచన ఎపుడు ఏ విధంగా వుంటుందో చెప్పలేం. ప్రపంచంలో ఎక్కడో ఏ వ్యక్తికో కలిగే ఒక గొప్ప ఆలోచన చెప్పనంతవరకే అతని సొంతం. బయట పడిన తరువాత అది అందరిదీ! అటువంటి ఆలోచనలు ప్రపంచానికి తెలిపేందుకు అనువాద మవసరం.

ఉదా :- డార్విన్ థియరీ (Darwin Theory)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డార్విన్‌కి కలిగిన ఈ కొత్త ఆలోచన లేక పరిశీలన ఆ భాషలోనే వుండిపోయి వుంటే మనకు తెలిసి వుండేది కాదు. అట్లే పైథాగరస్ సిద్ధాంతం. ఎందరెందరో ఎన్నో మార్గాల ద్వారా ప్రజలందరికీ సమాన స్థాయిని కల్పించటానికి విఫల ప్రయత్నం చేశారు. మార్క్స్ చెప్పిన సూత్రాల ప్రకారం ప్రపంచంలో అందరూ సమానంగా ఉండొచ్చనే విషయం అందరికీ ఎలా తెలిసింది? ఆయన రాసిన భాషలోనే ఉండి పోయి వుంటే ప్రపంచంలో ఈ రోజు ఆ సిద్ధాంతాల ద్వారా ఇన్ని దేశాలు పురోభివృద్ధి చెంది వుండేవా? ఇంకా ప్రాచ ప్రతీచ తత్త్వవేత్త లనేకులు ఆర్థిక, రాజకీయ విషయాల్ని గురించి అనేక విధాలుగా చర్చించారు. దాన్నాధారంగా చేసుకొని నేడు ఈ విషయాల్లో పురోభివృద్ధి సాధించటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాలు అందరికీ ఎలా తెలిశాయంటే అనువాదం వల్లనే. అమెరికా రష్యా దేశీయులు చంద్రమండలానికి మనుష్యుల్ని ఎలా పంపగలుగుతున్నారు? ఏ సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించారు? అనే విషయాలు వాళ్ళ పుస్తకాల్ని అనువదించుకొని, అనువాద గ్రంథాల ద్వారా మనం తెలుసుకోవటం వలన భారతదేశం కూడా చంద్ర మండలానికి మనుషుల్ని పంపగలుగుతుంది.

మన దేశంలోని భిన్న ప్రజలకి సంబంధించిన అందరి విషయాలు అందరికీ తెలియజేయటానికి అనువాదం ఉపకరిస్తుంది. ఉత్తర భారత దేశంలోని సంగీతం దక్షిణానికి, దక్షిణ భారతదేశంలోని సంగీతం ఉత్తరానికి ఎలా వ్యాపించింది? తెలుగులోకి త్యాగరాజు కీర్తనలు హిందీ భాషలోకి కేవలం అనువాదం వల్లనే వెళ్ళ గలిగాయి. లేనిచో ఈ శాస్త్రీయ సంగీతం వాళ్ళకి తెలిసి వుండేది కాదు. బెంగాలీ సాహిత్యం ఉత్తమ సాహిత్యంగా పరిగణింపబడి అది అన్ని భాషల్లోకి అనువదింపబడింది. ఇపుడు మనకి బెంగాలీ ప్రజల ఆలోచనా విధానం తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విధంగా ప్రపంచంలోని ప్రజల మనస్తత్వాలు ఆలోచనలు అందరికి తెలియటానికి అనువాదం ఎంతో వుపయోగపడుతుంది. దానివలన మానవ జీవిత, ఆలోచనా విధానాల్లో మార్పు కలిగే అవకాశముంది.

దేశ సమైక్యతలో అనువాద ప్రాముఖ్యం :-

దేశ సమగ్రాభివృద్దికి దేశంలో ప్రజలందరూ సమైక్యతతో వుండాల్సిన అవసరముంది. కాని, భిన్న భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్న దేశంలో ప్రతి ఒక్కరూ తమ భాషే, సంస్కృతే గొప్పదనుకున్నపుడు సమైక్యతకే తావుండదు, కాబట్టి ఇతర భాషల పైన, మతాల పైన, సంస్కృతుల పైన సమ భావం కలగటానికి, ఏహ్యాభావం పోవటానికి ఆయా భాషల్లో ఉంటే సాహిత్య సంస్కృతుల్ని గురించి అందరికీ తెలియజేయాల్సిన అవసరముంటుంది. కాబట్టి అనువాదమనేది తప్పని సరి.

ఇతర భాషల గొప్పతనాన్ని తెలిసికొన్నప్పుడు విజ్ఞులు ఆ భాషని నిరసించరు. తమ భాషకన్నా తక్కువదని భావించరు. భిన్న భాషలుండే దేశంలో దేశభాషగా ఒక భాషని ఎన్నుకొన్నప్పుడు, ఆ భాష. మిగతా ప్రజలందరికి తెలిసుండాలి. అది సులువుగా సాధ్యమయ్యే విషయం కాదు. కాబట్టి, ఆ భాషలో వెలువడ్డ ప్రభుత్వ విషయాలు ప్రజలకి తెలియజేయటానికి అనువాదమవసరం,

దేశాభివృద్ధికి ప్రభుత్వాధినేతలు చేసిన ప్రసంగాలు, కార్యాలు అందరికీ తెలియటానికి అనువాదమవసరం. భిన్నభాషా రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల్తో కలిగుండే సంబంధాన్ని గురించి అందరికి తెలియజేయాలంటే అనువాదం తప్పని సరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్యోద్యమంలో అనువాదం ఎంతగా పనిచేసిందో భారత ప్రజలు సమైక్యంగా స్వాతంత్ర్యం కోసం పోరాడటాన్ని బట్టి తెలుస్తుంది. గాంధీ దేశప్రజల సమైక్యతకి విదేశీయుల్ని తరిమికొట్టటానికి, హరిజనగిరిజనోద్ధరణకి చేసిన సూచనలు మిగిలిన భాషా ప్రజలకి ఎలా తెలిశాయి? ఎలా సమైక్యంగా దేశం కోసం పోరాడారు? దేశభక్తి గీతాలు, వ్యాసాలు ఎందరో ఎన్నో భాషల్లో రాశారు. అవన్నీ ఇతర భాషా ప్రజలందరికీ అనువాదాల ద్వారానే తెలిశాయి.

భారత ప్రజలందరికీ సంబంధించిన రాజ్యాంగం ఆంగ్లంలో రాయటానికి కారణం అక్కడి సభ్యులకు ఆ భాష ఒకటే వ్యవహారానికి పనికి వచ్చింది కాబట్టి. ఆంగ్లంలో ఉంటే రాజ్యాంగం ఎంత మందికి తెలుస్తుంది? అది అందరికీ తెలియాలంటే అందరూ రాజ్యాంగ శీత్యా సదుచుకోవాలంటే రాజ్యాంగం తప్పనిసరి అన్ని భాషల్లోకి అనువదించాల్సిందే! లేకుంటే తమకి సరైన ప్రాతినిధ్యం రాజ్యాంగంలో ఉందో లేదో అన్న సందేహంతో ప్రజలు దేశసమైక్యతకి ముప్పు తెచ్చే అవకాశముంది.

ఈ విధంగా భిన్న భాషలు వ్యవహరింపబడే దేశంలో ప్రతి భాషలోను ప్రతి విషయాన్ని తెలియజేయాల్సిన అవసరముంది. అప్పుడే ప్రజలందరూ సంఘీభావంతో ఉండే అవకాశముంది. కాబట్టి, దేశ సమైక్యతలో అనువాదం ప్రముఖ పాత్రని వహిస్తుంది.

భావ సమైక్యతని సాధించిననాడు దేశ సమైక్యతని సాధించటానికి వీలవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావ సమైక్యతకి ప్రసార సాధనాలు, సాహిత్యాలు రెండు దోహద కారులవుతున్నాయి. భారతదేశంలో రాజ్యాంగంచే గుర్తింపబడినటు వంటి భాషలు 15. భారతదేశంలో వ్యవహార భాషలు వందల సంఖ్యలో ఉన్నాయి. అన్ని భాషలకి లిఖిత సాహిత్యం లేదు. ఆయా సాహిత్య వంతాలైన భాషలు భావ సమైక్యతకి తోడ్పడుతున్నాయి. ఒక జాతి ఆచార వ్యవహారాలు, వేషభాషలు తెలుసుకోటానికి సాధనాలు భాషలే. భారతదేశ విభజన అనేది భాష ప్రాతిపదిక పై ఆధారపడి చేయబడింది. ఈ విభజన అనేది భారతీయుల్లో అనైక్యతకి దారి తీసిందేమో అనే సందేహం కలుగుతుంది. కాని, భారతదేశంలో ఇన్ని భాషలు ఉన్నప్పటికి భిన్నత్వంలో ఏకత్వం సాధించింది, ఈ సాధనకి సాహిత్యం ఎంతగనో ఉపకరించిందన్ని చెప్పవచ్చు. తమిళ సాహిత్యం గొప్పది, తెలుగు సాహిత్యం గొప్పదని చెప్పకొంటున్నాం. మా భాష గొప్పది మా భాష గొప్పదనే అభిప్రాయం భారతీయుల్లో ఏర్పడింది. అందరి అభిప్రాయాలు సమంజసమేనని చెప్పక తప్పదు. ఆయా భాషల శ్రేష్ఠతని తెలుసుకోవాలంటే అన్ని భాషల గ్రంథాలు చదవాలి. ఒక వ్యక్తికి అన్ని భాషలు నేర్చుకోవట మన్నది సాధ్యమయ్యే పనికాదు. అందువల్ల అనువాదాల ఆవశ్యకత ఎంతైనా వుంది. ఆయా భాషల విశిష్టతని, ఆయా భాషల సాహిత్యాన్ని అధ్యయనం చేసినట్లయితే ఒకరి భావాలనొకరు అర్థం చేసుకోటానికి సాధ్యమవుతుంది.

ఉత్తర భారత దేశంలో కూడా భాషా ద్వేషాలు, భాషాభిమానాలు ప్రారంభమయ్యాయి. ఈ విధంగా అంటే ఆయా రాష్ట్రాలకి సంబంధించిన భాషని గురించి, సాహిత్యాన్ని గురించి ద్వేషాలు బయలుదేరే సమయంలో ఆయా భాషల్లోని సాహిత్య చరిత్రలనన్నింటిని అనువాదం చేయటానికి కేంద్ర సాహిత్య అకాడమీ పూనుకొంది. సాహిత్యానికి సంబంధించిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథాన్ని తమిళం నుండి తెలుగులోకి, అల్లే కన్నడం నుండి తెలుగు లోకి అనువాదాలు చేశారు. భాషా సంబంధిత సమాన లక్షణాల్ని తెలుసు కొనే ప్రయత్నంలో అంతర్జాతీయ తెలుగు సంస్థ (హైదరాబాదు) వాళ్ళు "Common vocabulary in Indian Languages" అనే భాషల్లో ఉన్న సమాన పదజాలాన్ని తయారుచేయటంలో నిమగ్నమై ఉన్నారు భాషా సంబంధమైన ఈ పరిశీలనవల్ల ఏది పదం, ఏది ప్రత్యయం ఆ పదానికి మూల రూపమేమిటనే విషయాలు తెలుసుకోటానికి వీలవుతుంది. ఇలా చేయబడ్డ నాడు ప్రతి భాషలో ఇతర భాషల నుండి కొంత పదజాలం వచ్చి చేరినట్లు ఇతర భాషల్లోని రూపాలు వారిభాషల్లోని పదజాలానికి మూల రూపాలు అని తెలుసుకొంటే ఆయా భాషల భేద సాదృశ్యాలు, హెచ్చు తగ్గులు సులభంగా అవగాహన అవుతాయి అట్లు తెలిసినవాడు ఒక భాషా వ్యవహర్త మరో భాషా వ్యవహర్తపట్ల ద్వేషాన్ని ప్రదర్శించ టానికి వీలుండదు. అటు భాషాపరంగా, ఇటు సాహిత్యపరంగా కూడా అనువాదాలు అవసరం. ఈ అనువాదాలు దేశసమైక్యతకి దోహదకారులని చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముద్రణ దోషాలు

పుట	ముద్రిత రూపం	సవరణ రూపం
2	నైయాయికులు	నైయ్యాయికులు
2	విధ్వర్థగాదనువాద	విధ్వర్థవాదనువాద
2	వాజపేయయాగం చేతం అర్చించాలి	వాజపేయ యాగం చేయాలి
3	ప్రాణినీయ	పాణినీ
4	సౌమ్యేదమగ్రి ఆసీత్	సౌమ్యేదమగ్రమాసీత్
6	మయకోవస్కీ	మమకోవస్కీ
7	సచివాలయంలోని అధికార భాష	సచివాలయంలోని తెలుగు అధికార భాష
12	అనువాదం చేయ యుక్లిట్స్ ఎలియట్స్	అనువాదం చేయబడ్డ యుక్లిట్స్ ఎలియట్స్
18	సంకేత శాస్త్రంలకు	సంకేత శాస్త్రాలకు
19	జ్యోతకాలైన	ద్యోతకాలైన
20	పూర్వకాలుగా	మూలకాలుగా
24	ఉపకావ్యాన్ని	ఉపవాక్యాన్ని
30	వ్యోతకమయ్యే	ద్యోతకమయ్యే
31	Modifies	Modifier
32	old	old/
33	సదసమితిలకు	పదసమితులకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

36	phonics ubstance	phonic substance
38	జ్యోతకం	ద్యోతకం
42	తెలుసుగోవటం	తెలుసుకోవటం
42	రెండు ఓ తలకి మధ్యలో	రెండు గీతలకి మధ్యలో
46	ఉనికిని	ఊనికని
49	—	‘ʌ’
50	// : I/	// λ I/
54	వ్యస్థంగా	వ్యస్తంగా
55	ఉపవాక్య సూలకాల్లో	ఉపవాక్యాల్లో
56	అతివర్తిత	అనువర్తిత
70	$\bar{a}+a$	$\bar{a}\ t\ a$
	$P\bar{a}+a$	$P\bar{a}\ t\ a$
79	LL	TL
79	లక్ష్యభాష నికి	లక్ష్యభాషా
84	tet	text
99	ఆ వాక్యాలు భాషలో	ఆ వాక్యాలు లక్ష్యభాషలో
99	స్వరదానువాదమవుతుంది	స్వరభేదానువాదమవుతుంది
109	“టిన్నెవెల్లి”	త్రివేంద్రం
118	"యుక్తయుక్తం వచో గ్రాహ్యం బాలాదపి శుకాదపి"	యుక్తియుక్తం వచోగ్రాహ్యం బాలాదపి శుకాదపి"
118	భావ	బావస
119	సమానార్థకాల్ని	సమానార్థకాల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

119	అల	అని
119	మూని	మూల
122	....	అనువాదం వృత్తిగా గైకొనే అనువాదకులకుండవలసిన ముఖ్య లక్షణాలు :
127	సుశినిత	సునిశిత
132	సదం	పద్యం
135	అనుసరించాడు	అనువదించాడు
138	ఆధునిక కావ్యంలో	ఆధునిక కాలంలో
139	సడిచింది	నడిపించారు
144	పద్యవాక్యాలుగా	పద్యకావ్యాలుగా
150	పద్ధతుతోపాటు	పద్ధతుల్తోపాటు
155	తిరువిశైయాడప్పురాణం	తిరువిళైయాడర్పురాణం
159	వతీనూల్	వళీనూల్
159	వరినూల్	విరినూల్
159	మొతీపెయర్పు	మొళీపెయర్పు
160	ఆపై	ఆనై
162	పదాల్ని	పదాలకి
168	....	(లేక ఒక పేరానికిగాని లేక ఒక వాక్యానికి గాని అనువర్తించవచ్చు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

178	ఉదా : ఉపమై	ఉవమై
178	లక్ష్యమైన	లక్ష్యభాషయైన
182	ఆదర్యనువాద	ఆదర్శ్యానువాదం
184	సంస్కృత సంబంధాలు	సాంస్కృతిక సంబంధాలు
120	you	yon

* ఇటువంటి గ్రంథాల్లో ముద్రణ దోషాలు రాకపోవడం అసహజం. ముఖ్యమైన దోషాల్ని ఈ పట్టికలో సవరించడం జరిగింది.

गुरुकुल कांगड़ी
पुस्तकालय
7760

Forwarded free of cost
with the compliments of
the Department of Education
Govt of India New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY

Access on 141443

Class on

Cat on

Tag etc.

Checked

Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar